ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

గురువారం
16.10.2025
సంపుటి : 22
సంచిక : 25
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఉరితీతా..ప్రాణాంతక ఇంజక్షనా?

- మరణశిక్ష అమలులో పాతవిధానమే
- సుప్రీంకు కేంద్రం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, (నినాదం):** మరణశిక్షఅమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభు త్వం కోర్టుకు తెలిపింది. దేశంలో మరణ శిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధా నాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖ లైంది. ఈ పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం ➤ 2వ పేజిలో..



## నేడు శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జునిడిని దర్శించుకుంటా

**రూ.13,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు • ఎక్స్ వేదికగా మోడీ తెలుగులో ట్వీట్**

**న్యూఢిల్లీ, (నినాదం) :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాలో గురువారం పర్యటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కర్నూలు జిల్లా పర్యటనపై ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ పెట్టారు. అచ్చమైన తెలుగులో ఈ ట్వీట్ పెట్టారు ప్రధాని మోదీ. ఆంధ్రప్రదేశ్‌లో 'రేపు అంటే అక్టోబర్ 16వ తేదీన పర్యటిస్తాను. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేస్తాను. ఆ తర్వాత కర్నూలులో రూ.13, 400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతో పాటు మరిన్ని రంగాలకు సంబంధించినవి ఉన్నాయని ప్రధాని మోదీ తన ట్వీట్ ద్వారా వెల్లడించారు.



## ప్రధాని పర్యటనలో అప్రమత్తంగా ఉండాలి

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

పోలీస్ అధికారులకు డిజిపి హరీష్ గుప్తా ఆదేశాలు

మిగతా 2వ పేజిలో..

## వందేభారత్ 4.0 వర్షన్ అభివృద్ధి

**కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్**



భారతదేశపు సెమిహై స్పీడ్ రైళ్ల జాబితాలో తర్వాత వర్షన్ రానుంది. వందేభారత్ 4.0 ను అభివృద్ధి చేయనున్నట్లు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. ఎగుమతి గిరాకీలకు అనుగుణంగా దాని రూపకల్పన ఉంటుందని వెల్లడించారు.

## మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం



- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్టానికి ప్రయోజనాలు
- ఉమ్మడి కర్నూలు జిల్లా కూటమి నేతలతో బాబు టెలి కాన్ఫరెన్స్
- ప్రతి ఒక్కరూ బాధ్యతగా పర్యటను విజయం చేయాలని పిలుపు

**అమరావతి, (నినాదం):** ప్రధాని మోడీ ఒక రోజు పర్యటనను విజయవంతం చేయాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. ఏపీలో గురువారం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో సీఎం మాట్లాడారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరుతోందని అన్నారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో నిన్న గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు సీఎం. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనా మీకి పునాది పడిందని గుర్తుచేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందన్నారు. గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారన్నారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని.. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని సీఎం పేర్కొన్నారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని వ్యాఖ్యలు చేశారు. పాలనా పరంగా అనేక తప్పులు చేశారని... వాటిని సరి చేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను ➤ 2వ పేజిలో..

## మావోయిస్టులకు వరుస దెబ్బలు

- సిఎం ఫడ్నవీస్ ముందు లొంగిపోయిన మల్లోజుల
- అదే బాటలో తక్కళ్లపల్లి వాసుదేవరావు
- నేడు ఛత్తీస్ గడ్ సిఎంముందు లొంగిపోతారని ప్రచారం
- సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది లొంగుబాటు



మిగతా 2వ పేజిలో..

**నాగపూర్/హైదరాబాద్:**ఏరివేత తప్పదు.. లొంగిపోతే బతికిపోతారని కేంద్ర హోంమంత్రి హెచ్చిరికల నేపథ్యంలో మావోయిస్టులు భారీగా లొంపోతున్నారు. లొంగిపోయిన వారు బతికిపోతే..లొంగని వారు తూటలకు బలవుతున్నారు. వచ్చే మార్చిలోగా మావోలను అంతం చేస్తామని, ఆపరేషన్ కగార్ చేపట్టి వందలాది మందిని మట్టుపెట్టారు. ఈ క్రమంలో కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఇదిలావుంటే మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మల్లోజుల బాటలో కీలక నేతలు నడిచేందుకు సిద్ధమయ్యారు. మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు రెడీ అయ్యారు. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్య మంత్రి విష్ణుదేవ్ సాయ్ ముందు ఆశన్న లొంగిపోనున్నారని సమాచారం. ఆయనతో పాటు మరో 70 మంది మావోయిస్టులు కూడా సీఎం ముందు

## పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు

**డిప్యూటి సిఎం పవన్‌తో ఉద్యోగ సంఘాల భేటీ**



ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి నాలుగు గ్రేడులుగా పంచాయతీలను వర్గీకరించడం శుభ పరిణామమని ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ తెలిపింది.

## మతి తప్పి మాట్లాడటం మానుకోవాలి

వైఎస్ షర్మిలకు బిజెపి నేత యామిని శర్మ హితవు

మిగతా 2వ పేజిలో..

## గూగుల్ అంటే ఎందుకంత కడుపుమంట

గూగుల్‌లో కొడితే జగన్ బండారం బయటకొస్తుంది

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి



మిగతా 2వ పేజిలో..

## గూగుల్ రాకతో మారనున్న విశాఖ

- దీని పెటటుబడులతో లక్ష మందికి పైగా ఉపాధి
- ఎఐకి సంబంధించి అనేక కంపెనీలు రాక
- చరిత్ర సృష్టించడం చంద్రబాబుకే సాధ్యం
- మీడియాతో ఐటీశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి

**అమరావతి, (నినాదం):** గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చిందని.. ఇప్పుడు గూగుల్ పెట్టుబడులతో విశాఖ రూపురేఖలు మారబోతున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గూగుల్ పెట్టుబడితో లక్ష మందికి పైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు.. ఏఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద రాష్ట్రానికి పరిశ్రమలు తరలివస్తున్నాయి. ➤ 2వ పేజిలో..



## శ్రీశైలం క్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

## జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

**త్వరలో అక్రిడిటేషన్ పాలసీ - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్, (నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీ డియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమా చార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్‌వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లా డుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడే విధంగా శాస్త్రీయ పద్ధతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీలైనం త త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయ డానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు.



## బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

- కాంగ్రెస్ ప్రయత్నంతో రిజర్వేషన్లు రావు
- రేవంత్ ప్రయత్నాల్లో చిత్తశుద్ధి లేదు
- పార్లమెంటులో బిల్లు పెడితేనే సాధ్యం
- బిజెపి, కాంగ్రెస్ పార్టీలతోనే ఇది సాకారం
- కృష్ణయ్యకు స్పష్టం చేసిన కెటిఆర్



బీసీ ఐకాస ధర్నాకు భారత రాష్ట్ర సమితి నైతిక మద్దతు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. బీసీ-ఐకాస ఆధ్వర్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆర్.కృష్ణయ్య, కమిటీ ప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు బీసీల కోసం కేసీఆర్ ఎన్నో చేశారు. బీసీలకు లాభం జరగాలంటే పార్లమెంటులో బిల్లు చేయాలి. ➤ 2వ పేజిలో..

## నకిలీ మద్యం నివారణకు కఠిన చర్యలు

- మద్యం దుకాణాలు, బార్లలో నాణ్యమైన మద్యం
- ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం సీసాపై కోడ్ స్కాన్
- మద్యం నాణ్యతపై ప్రతి దుకాణం వద్ద బోర్డులు ఏర్పాటు
- బార్ లేదా దుకాణాల్లో నిత్యం రిజిస్టర్‌లో లిక్కర్ నమోదు
- ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు

**అమరావతి, (నినాదం):** రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది. మద్యం దుకాణాలు, బార్లలో నాణ్యమైన మద్యం అమ్మేలా కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు ఇచ్చారు. ఇకపై ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం సీసాపై కోడ్ స్కాన్ చేయాల్సి ఉంటుంది. విక్రయించే మద్యం నాణ్యమైనదని ధ్రువీకరించినట్టు ప్రతి దుకాణం, బార్ల వద్ద ప్రత్యేక బోర్డులు పెట్టాలి. మద్యం సీసాపై సీల్, క్యాప్, హోలోగ్రామ్, ప్రామాణికత తనిఖీ చేయాలి. ప్రతి దుకాణం, బార్‌లో డైలీ లిక్కర్ రిజిస్టర్ అమలు చేయాలి. ఎక్సైజ్ సిబ్బంది రోజూ మద్యం దుకాణాల్లో ➤ 2వ పేజిలో..



నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
16.10.2025
ninadam.in

## వందేభారత్ 4.0 వర్షన్ అభివృద్ధి

**న్యూఢిల్లీ, (నినాదం):** రైళ్ల ఆధునిక సాంకేతికత విషయంలో దేశాన్ని గ్లోబల్ సప్లయిర్‌గా మార్చేదిశగా ఇది కీలక అడుగు కానుందని వెల్లడించారు. సీఐఐ ఇంటర్నేషనల్ రైల్ కాన్ఫరెన్స్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధిపై బలంగా దృష్టి సారించిందని వెల్లడించారు. 11 ఏళ్లలో 35,000 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌ల నిర్మాణం జరిగిందని చెప్పారు. జపాన్ బుల్లెట్ రైల్ నెట్‌వర్క్ మాదిరిగానే హైస్పీడ్ ప్యాసింజర్ రైల్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. గరిష్ఠంగా గంటకు 350 కి.మీ వేగంతో రైలు ప్రయాణించేలా వాటి డిజైన్ ఉంటుందని తెలిపారు.

## మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

విజయవంతం చేశామన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గొనే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల్లాళ్లుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని.. సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయన్నారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతోందని అన్నారు ముఖ్యమంత్రి. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని ప్రకటించారు. తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా అంతా పనిచేయాలని సూచించారు. రేపు కూడా ప్రధాని రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. కర్నూలులో జీఎస్టీపై ప్రధాని సభకు సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. గ్రామ స్థాయి నుంచి మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. కూటమి నేతలంతా కలిసి ఓ మోడల్ స్టేట్‌గా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. ప్రధాని మోదీ రాకతో శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్ధశ రాబోతోందని చెప్పుకొచ్చారు. తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇక గూగుల్ సంస్థను ఏపీకి తేవటంలో సీఎం, మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు, నేతలు కొనియాడారు.

## మతి తప్పి మాట్లాడటం మానుకోవాలి

**విజయవాడ, (నినాదం):** మతి తప్పి మాట్లాడటం మానుకోవాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకి బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. జిఎస్‌టి 2.0 అనేది గబ్బర్ సింగ్ ట్యాక్స్ కాదని.. గ్రేట్ సిస్టమ్ ఆఫ్ ట్రాన్స్ ఫర్మేషన్ అని అభివర్ణించారు. బుధవారం విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో యామిని శర్మ మీడియాతో మాట్లాడారు. జీఎస్టీ 2.0.. భారత్ ఆర్థిక స్వావలంబనకు పునాది అని ఉద్ఘాటించారు. జీఎస్టీపై షర్మిల మాట్లాడింది అర్థం లేని రాజకీయ పిచ్చి ప్రచారం మాత్రమేనని ధ్వజమెత్తారు. జీఎస్టీ 2.0 సామాన్యులపై పన్ను భారాన్ని తగ్గించి.. చిన్న వ్యాపారాలకు సులభతరం చేస్తూ, రాష్ట్రాలకు మరింత ఆర్థిక స్వాతంత్యం÷–ర ఇస్తోందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌కి ఇవి ఎందుకు కనిపించవని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలకి అభివృద్ధి కన్నా అబద్దాల మీద రాజకీయాలు చేయడం అలవాటని యామిని శర్మ విమర్శించారు. ప్రత్యేక హోదా పేరు చెప్పి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్‌నేనని ఆరోపించారు. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిన కాంగ్రెస్‌కి ప్రత్యేక హోదా గురించి మాట్లాడే హక్కు లేదని ఫైర్ అయ్యారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి హోదాని ఆచరణలో చూపిస్తోందని స్పష్టం చేశారు. కర్నూలులో జరుగబోయే జీఎస్టీ 2.0 ఉత్సవం కేవలం సభ కాదని.. ఇది రాష్ట్ర ఆర్థిక శక్తి పునరుద్ధరణ వేడుక అని అభివర్ణించారు. ఈ సభలో ప్రజలతో కలిసి ఆర్థిక సంస్కరణల సంబురాలు చేయాలని యామిని శర్మ పేర్కొన్నారు.

## శ్రీశైలం క్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

**శ్రీశైలం:** శ్రీశైలం లాంటి దివ్యక్షేత్రాన్ని మరింత తీర్చిదిద్దాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. శ్రీశైలంలో ఒకే ప్రాంగణం లో స్వామివారి జ్యోతిర్లింగం, అమ్మవారి శక్తిపీఠం ఉండటం దేశంలోనే ఎక్కడా లేని విశేషమని అభివర్ణించారు. శ్రీశైలం క్షేత్రంలో స్వామివారిని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ దివ్యక్షేత్రానికి వచ్చి స్వామివారి, అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటారని చెప్పుకొచ్చారు. శ్రీశైల క్షేత్రం చుట్టుపక్కల ఉన్న అనేక ఆలయాలను కూడా ఈ ఆలయం పరిధిలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శ్రీశైలం మాస్టర్ ప్లాన్ ఇప్పటికే చాలావరకు పూర్తయ్యిందని... తుది మెరుగులు దిద్దాల్సి ఉందని తెలిపారు. చిన్న చిన్న మార్పులు చేసి విడుదల చేస్తామని వివరించారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. క్కువ మంది భక్తులని ఇక్కడకు ఆకర్షించేలా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. జ్యోతిర్లింగాల్లోనూ, అష్టాదశ శక్తి పీఠాల్లోనూ ప్రముఖమైనదిగా శ్రీశైలం ఆలయాన్ని తీర్చిదిద్దుతామని చెప్పుకొచ్చారు. ప్రణాళికాబద్ధంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముందుకు వెళ్తున్నారని ఉద్ఘాటించారు. పని చేస్తే ఫలితాలు ఎలా ఉంటాయో రేపు(గురువారం) కర్నూలు సభలో ప్రధానమంత్రి నరేద్ర మోదీ, సీఎం చంద్రబాబు చెబుతారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

# నకిలీ మద్యం నివారణకు కఠిన చర్యలు

ర్యాండమ్‌గా తనిఖీ చేసి, వివరాలను దుకాణంలోని రిజిస్టర్‌లో నమోదు చేయాలి. డిపో నుంచి మద్యం అందాక కనీసం 5 శాతం సీసాలు స్కాన్ చేయాలి. తనిఖీల్లో నకిలీ మద్యం గుర్తిస్తే ఎక్సైజ్ సిబ్బందికి ఫిర్యాదు చేయాలి. నకిలీ మద్యం దొరికితే లైసెన్స్ రద్దు చేసి చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. నకిలీ మద్యంపై ఫిర్యాదులకు పర్యవేక్షణ వ్యవస్థ తేవాలని ఆదేశాలు. ఇచా÷–చరు. ఫిర్యాదులను 24 గంటల్లో విచారించి నివేదించాలి. ఈ మేరకు రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది. మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన, నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. నకిలీ మద్యం నివారణకు పలు నిబంధనలను ఎక్సైజ్ శాఖ అమల్లోకి తీసుకొచ్చింది. ఇకపై ప్రతి మద్యం బాటిల్‌ను క్యూర్ ఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేశాకే దుకాణం, బార్ యజమానులు అమ్మాలని నిబంధన విధించింది. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను తప్పని సరిగా స్కాన్ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతి దుకాణం, బార్‌ల వద్ద ప్రత్యేకంగా బోర్డులు ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేసింది. 'ఇక్కడ విక్రయించే మద్యం క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నిజమైనది, నాణ్యమైనదని ధృవీకరించాం' అని బోర్డులు పెట్టాలని నిబంధనల్లో తెలిపింది. వినియోగదారులకు విక్రయించే ముందు, అమ్ముతున్న ప్రతి మద్యం బాటిల్ ప్రామాణికతను ధృవీకరించాలని నిబంధన విధించింది ప్రభుత్వం. మద్యం బాటిల్‌పై సీల్, క్యాప్, హోలోగ్రామ్ స్థితి, ప్రామాణికతను తనిఖీ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతి దుకాణం, బార్‌లో 'డైలీ లిక్కర్ జెన్యునైనెస్ వెరిఫికేషన్ రిజిస్టర్' అమలు చేయాలని ఆదేశించింది. రిజిస్టర్‌లో అమ్మిన మద్యం బ్రాండ్లు, బ్యాచ్ నంబర్,రిజిస్టర్లో నమోదు చేయాలని ఆర్డర్స్ పాస్ చేసింది. క్యూఆర్ కోడ్ తనిఖీ చేసిన సమయం, స్టాంప్, స్టేటస్ ఫలితాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించింది. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డేటా ద్వారా రియల్ టైమ్ డేటాలో ప్రదర్శించాలని నిబంధన పెట్టారు. ఎక్సైజ్ సిబ్బంది ప్రతి రోజూ మద్యం దుకాణం, బార్లలో ర్యాండం విధానంలో తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తనిఖీల వివరాలను దుకాణంలోని రిజిస్టర్లో నమోదు చేసి ఎక్సైజ్ అధికారి రోజూ సంతకం చేయాలని పేర్కొంది.ఐ

డిపో నుంచి మద్యం స్టాక్ అందిన తర్వాత, ప్రతి షాప్, బార్‌లో ప్రతి సరకులోని కనీసం 5 శాతం బాటిళ్లను స్కాన్ చేయాలనే నిబంధనను విధించింది. బ్యాచ్ వెరిఫికేషన్ సర్టిఫికెట్‌పై లైసెన్స్‌దారు సంతకం చేయాలని నిబంధనల్లో పేర్కొంది. సర్టిఫికెట్‌ను డైలీ లిక్కర్ జెన్యూన్‌నెస్ వెరిఫికేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని.. తనిఖీల్లో నకిలీ మద్యం కనుక్కుంటే వెంటనే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అధికారి లేదా లైసెన్సు దారుడు నకిలీ మద్యంపై ఫిర్యాదు చేయకపోతే నకిలీ మద్యానికి సహకరించడం, నిర్లక్ష్యంగా ఉన్నట్లు గుర్తించాలని తెలిపింది. నకిలీ మద్యం పట్టుబడితే లైసెన్సు రద్దు చేయడం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. నకిలీ మద్యంపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు 24 గంటలు పనిచేసే పర్యవేక్షణ వ్యవస్థ తేవాలని.. కంట్రోల్ రూం, వాట్సప్ హెల్ప్ లైన్లు ఏర్పాటు చేసి సమర్థంగా నిర్వహించాలని.. ఫిర్యాదులను 24 గంటల్లోనే విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని అబ్కారీ శాఖ ఎండీ, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు.

# బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

**హైదరాబాద్, (నినాదం):** అసెంబ్లీలో చేసి నెపాన్ని ఇతరులపై నెట్టడం సమంజసం కాదు. బీసీల విషయంలో కాంగ్రెస్‌ది చిత్తశుద్ధి లేని శివ పూజ. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే సరిపోతాయా? రాజకీయ రిజర్వేషన్లతోపాటు అన్ని రకాలుగా మేలు జరగాలి. ధర్నాకు మద్దతు ఇస్తామంటున్న భాజపానే బిల్లు పెడితే అయిపోతుంది కదా అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం మాదిరే, సమస్యను ఢిల్లీ దాకా తీసుకు వెళ్లి తెలంగాణ సాధించుకున్నట్లుగానే బీసీ రిజర్వేషన్లను సాధించుకుందాం. 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదు అని కేటీఆర్ హితవు పలికారు. పూటకో మాటతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2004లో ఆర్ కృష్ణయ్యను తీసుకొని ప్రధానమంత్రి దగ్గరకి వెళ్లి కేసీఆర్ మూడు విషయాలు చెప్పారు. ఒకటి దేశంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలి, రెండు జనాభాకి అనుగుణంగా రాష్ట్రాలకు రిజర్వేషన్లు పెంచుకునే వెసులుబాటు కల్పించాలి, మూడు చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కావాలని కేసీఆర్ అడిగారు. భారత దేశ స్థాయిలో ఈ మూడు అంశాల మీద మాట్లాడిన మొట్టమొదటి నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లపైన మా పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా మా పార్టీ చెప్పింది. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించింది. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసు కోలేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసన సభలో చెప్పినప్పుడు మేము ఆ పార్టీ తరపున మద్దతు ఇచ్చాము. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పైన ఐదు రకాలుగా మాట్లాడుతోంది. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరపున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెప్పారు. ఇన్ని రకాలుగా మాటలు మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని మేము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము. బీసీ డిక్లరేషన్లు ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల బ్జడెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్‌ఎ÷–లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటాము. కాంగ్రెస్ తెచ్చిన 42 శాతం రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల కోసం తీసుకువచ్చారు కానీ, విద్య, ఉపాధికి సంబంధించిన రిజర్వేషన్ల వాటా మిగిలిన అన్ని రంగాల్లో రావాల్సిన అవసరం ఉన్నది. కాంట్రాక్టులనుంచి మొదలుకొని అన్నింటికి సంబంధించిన వాటిలో 42 శాతం వాటా రావాలి అని బీసీ సమాజం డిమాండ్ చేయాలి అని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉన్నది. బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటి పైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్య, ఉపాధి వంటి 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో గనక ఇస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు లాభం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశంలో చిత్తశుద్ధి లేని శివపూజలాంటివి. రేవంత్ రెడ్డికి బీసీల అంశంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదు. రాహుల్ గాంధీ, మోడీ ఇద్దరూ కలిసి ఒక్క మాట అంటే ఒక్క నిమిషంలో బీసీ రిజర్వేషన్ల అంశం తేలిపోతుంది. ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుందన్నారు. పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా బీసీ రిజర్వేషన్ల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆర్.కృష్ణయ్య తెలిపారు. ప్రజా ఉద్యమాలు బలంగా జరిగితేనే ప్రభుత్వాలు, పార్టీలు స్పందిస్తాయన్నారు. 'ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం దశాబ్దాలు నడిచింది. అన్నాదమ్ముల మధ్య వాటాలు ఎప్పటికైనా పంచాల్సిందే. బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ఎప్పటికైనా తప్పదు. ప్రజల మధ్య విభేదాలు పెరగకముందే సామరస్యంగా పరిష్కరించాలి. బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని పార్టీలు సహకరించాలి' అని పిలుపునిచ్చారు.

# మావోయిస్టులకు వరుస దెబ్బలు

జనజీవన స్రవంతిలో కలవనున్నారు. బుధవారం ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో 27 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రకటించారు. వీరిపై రూ.50లక్షల రివార్డు ఉంది. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో ఈ మేరకు మల్లోజులను పోలీసులు మీడియా ముందుకు తీసుకొచ్చారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఈ రెండు షాకులతో మావోస్టులు అల్లాడుతుంటే.. తాజాగా ఆశన్న లొంగిపోతున్నారనే వార్త.. వారికి మరో దెబ్బ తగినట్లే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత, దాదాపు రెండో స్థానంలో చలామణి అవుతున్న మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి బుధవారం ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట అధికారికంగా లొంగిపోయారు. సీఎం సమక్షంలో వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల, ఆయన బృందాన్ని సీఎం ఫడణవీస్ జన జీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. తీవ్ర ఒడిదొడుకులతో సాయుధ ఉద్యమం బలహీనపడుతోందన్న ప్రచారం నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి ఇది ఇబ్బందికర పరిణామంగా గమనించాలి. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల బహిరంగ లేఖలు రాస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్‌బ్యూరో నుంచి వైదొలిగారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడారు. మల్లోజులపై వందకు పైగా కేసులు ఉన్నాయి. మల్లోజుల సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు వేణుగోపాల్‌రావు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు.

చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో ప్రవేశించారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. మల్లోజులపై రూ.6 కోట్ల రివార్డు ఉన్నట్లు గడ్చిరోలి పోలీసులు ప్రకటించారు. ఇదిలావుంటే ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాల నిరంతర ఆపరేషన్‌తో మావోయిస్టులు పెద్దఎత్తున లొంగిపోతున్నారు. సుక్మా జిల్లాలో బుధవారం ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో పది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై మొత్తం రూ.50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు. మావోయిస్టు కంచుకోట బస్తర్‌లో సైతం గడ్చిరోలి తరహా భారీ ఎత్తున మావోయిస్టులు లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్‌ఛార్జి రాజ్ మాన్ సహా పలువురు లొంగిపోనున్నట్లు సమాచారం. బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఈ మేరకు మావోయిస్టులతో చర్చలు జరుపుతున్నారు.



## ఘనంగా పరిశోధక విద్యార్థి గట్టెడి విశ్వంత్ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పరిశోధక విద్యార్థి గట్టెడి విశ్వంత్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వంత్ మాట్లాడుతూ సాహితీ మిత్రులంతా కలిసి ఈ జన్మదిన వేడుకలు జరపటం సంతోషంగా ఉందన్నారు. ఈ వేడుకలో గాలి రోహిత్ కుమార్ అలాగే ఇతర సాహితీ మిత్రులు పాల్గొన్నారు.









### ప్రధాని పర్యటనలో
# అప్రమత్తంగా ఉండాలి

**కర్నూలు, (నినాదం):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ కర్నూలు జిల్లా పర్యటనలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. పోలీసు అధికారులు ప్రణాళిక ప్రకారం సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ పర్యటనపై కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇవాళ(బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో అడిషనల్ డీజీ ఎన్.మధుసూదన్ రెడ్డి, ఐజీ శ్రీకాంత్, డీఐజీలు కోయ ప్రవీణ్, గోపీనాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ప్రధాని మోదీ పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల ఏర్పాట్లపై డీజీపీ పలు సూచనలు చేశారు. ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. ప్రధాని పర్యటనలో ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. సామాన్య ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. వీవీఐపీలు వెళ్లేంతవరకు ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.

## గూగుల్ రాకతో మారనున్న విశాఖ

చరిత్ర సృష్టించాలన్నా.. తిరగరాయాలన్నా చంద్రబాబుతోనే సాధ్యం. ఆనాడు కియా ఏర్పాటుతో చరిత్ర సృష్టించాం. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెడుతోంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అతిపెద్ద విజయం. నవంబర్‌లో మరిన్ని శుభవార్తలు ఉంటాయి. వైకాపా పేటీఎం బ్యాచ్ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. డేటా సెంటర్ అంటే ఏంటో గతంలో పనిచేసిన మంత్రికి తెలుసా? నవంబర్ నుంచి విద్యుత్ ఛార్జీలు యూనిట్‌కు 13 పైసలు తగ్గేలా చర్యలు తీసుకుంటాం అని నారా లోకేశ్ తెలిపారు. సెప్టెంబర్ 2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావేశమయ్యాను. వారికి డేటా సెంటర్ స్థలాన్ని చూపించాం. ఇది జరిగిన నెల రోజుల్లో యూఎస్ వెళ్లి గూగుల్ క్లౌడ్ నాయకత్వాన్ని కలిశా. నవంబర్‌లో గూగుల్ ప్రతినిధులు సీఎంను కలిశారు. ఇదే అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారు. అనేక చర్చల తర్వాత ఇంత పెద్ద పెట్టుబడి సాధ్యమైంది. భారీ పెట్టుబడులపై అన్ని చోట్లా చర్చలు జరుగుతున్నాయన్నారు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ మా లక్ష్యం. అనంతపురం, కర్నూలుకు పంప్డ్ స్టోరేజ్, సిమెంట్ ఫ్యాక్టరీలు వస్తున్నాయి. చిత్తూరు, కడపలో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ఎకో సిస్టమ్‌ను తీర్చిదిద్దుతున్నాం. శ్రీసిటీ గ్రేటర్ ఎకోసిస్టమ్‌లో అనేక పెట్టుబడులు తీసుకొస్తున్నాం. డైకెన్, బ్లూస్టార్, ఎల్జీ పెట్టుబడులు పెరుగుతున్నాయి. ప్రకాశం జిల్లాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ తీసుకొస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. ఉత్తరాంధ్రలో టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. అన్ని ప్రాంతాలను సమగ్ర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం అని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. ఎంవోయూలపై సంతకాలు కాదు.. ఆచరణలో చేసి చూపిస్తున్నాం. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీకి కట్టుబడి ఉన్నాం. ఐటీ రంగంలోనే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఛాలెంజ్‌గా తీసుకున్నాం. ఏ ఒక్క కంపెనీ కూడా మన రాష్ట్రం నుంచి వెళ్లే పరిస్థితి రాదు. గత ఐదేళ్లలో ఏపీలో విధ్వంసం జరిగింది.

## గూగుల్ అంటే ఎందుకంత కడుపుమంట

**నెల్లూరు, (నినాదం):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గూగుల్ పై జగన్ మోహన్ రెడ్డి, ఆయన బ్యాచ్‌కు అంత కడుపు మంట ఎందుకని ఫైర్ అయ్యారు. విశాఖకు గూగుల్ రావడాన్ని వైసీపీ తప్ప అందరూ స్వాగతిస్తున్నారని చెప్పుకొచ్చారు. బుధవారం నెల్లూరులో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గూగుల్‌లో 6093 అని కొడితే జగన్ రెడ్డి జైలు జీవితం మొత్తం బయటకొస్తోందని సోమిరెడ్డి సెటైర్లు గుప్పించారు. గూగుల్ టేకవుట్ టెక్నాలజీ ద్వారా వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారిని సీబీఐ గుర్తించిందని తెలిపారు. జగన్ రెడ్డి అండ్ కో గుట్టు రట్టు చేసిందని గూగుల్‌పై కోపం పెంచుకొని ఉంటారని విమర్శించారు. రాజా ఆఫ్ కరప్షన్ అని కొట్టినా జగన్ చరిత్రనే గూగూల్ చూపిస్తోందని ఎద్దేవా చేశారు. తండ్రిని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోపిడీ చేసిన అవినీతి చరిత్ర బయటకు వస్తోందని.. అందుకునే గూగుల్ అంటేనే కడుపు మంటతో జగన్ అండ్ కో రగిలిపోతున్నారని దెప్పిపొడిచారు. రూ.1.33 లక్షల కోట్లతో గూగుల్ ఏపీకి రావడం చాలా గొప్ప విషయమని ఉద్ఘాటించారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. మంత్రి నారా లోకేష్ కృషితోనే కొత్త రాష్ట్రమైన ఏపీ ఈ ఘనతను సాధించిందని అభివర్ణించారు. గూగుల్ ఏపీలోకి అడుగు పెట్టడాన్ని వైసీపీ, జగన్ రెడ్డితో పాటు సాక్షి కూడా జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఏపీకి ప్రతిష్టాత్మకమైన సంస్థ వస్తుంటే సాక్షి మీడియాలో ఒక్క వార్త కూ?డా లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇంత కడుపుమంటతో రగిలిపోయే వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారని చెప్పుకోవాల్సి వచ్చినందుకు ఏపీ ప్రజలు చాలా బాధపడుతున్నారని విమర్శించారు. అలాంటి వ్యక్తి మళ్లీ ఏపీకి సీఎం అవుతానని కలలు కనడం మరింత దుర్మార్గమని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆక్షేపించారు.

### ఉరితీతా..?
## ప్రాణాంతక ఇంజక్షనా?

విచారణ జరిపింది. అయితే కేంద్రం ఇచ్చిన సమాధానంతో ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా? లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలిందని పిటిషనర్ అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వం తరపున వాదిస్తున్న న్యాయవాదికి సూచించారు. అయితే, పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని.. దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు కేంద్రం తరఫు కౌన్సిల్ కోర్టుకు వివరించింది. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయి. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదు. అదే ఇక్కడ సమస్యగా మారిందని వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 11వ తేదీకి వాయిదా వేసింది.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SEIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT : KUSHAIGUDA**
**O.S.No. 696 OF 2025**

Between :
**1) Sri Susarla V.S.Appala Narsimham,** S/o S.Krishna Murthy, aged about 77 years, Occ: Retd Emplyoee, R/o H.No.12-181/101, Mangapuram Colony,Meerpet, HB Colony, Mouala Ali, Kapra, Medchal Malkajgiri District 500 040.
**2)Smt.Susarla Nagamani,** W/o Sri V.S.Appala Narsimham, Aged about 69 years, occ: House wife, R/o H.No.12-181/101, Mangapuram Colony,Meerpet, HB Colony, Mouala Ali, Kapra, Medchal Malkajgiri District 500 040 ...Plaintiffs
A N D
**1) The Thasildar,** Uppal Mandal (Erstwile Ranga Reddy District)
**2) All Concerned** ...Defendants

**SUMMONS TO CONCERNED PERSONS**
Whereas the plaintiffs have filed above suit for declaration of legal heirs of Late S.Vamsi Mohan in respect of suit schedule properties mentioned hereunder. If any person or persons have any objections on the above case, please appear before the Hon'ble Court on **28-10-2025 at 10.30 a.m.** either in person or pleader, otherwise the suit will be determined as exparte in your absence.

**SUIT SCHEDULE PROPERTY A**
Plot bearing No.147, admeasuring 200 Sq. Yards, or 167.23 Sq.Meter, in Survey No.51, situated at Piglipur Revenue village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, under Batasingaram Gramapanchayat bounded by: **North** : Plot No.14, **East**:Plot No. 140,**South**:30 ft.wide Road,**West**:Plot No.146.

**SUIT SCHEDULE PROPERTY B**
Flat No.F-1, in First Floor of "PRABHA RESIDENCY" admeasuring 1077 Sq,feet of Plinth Area including common area and car parking together with undivided share of land admeasuring 40 Sq.Yds. or 33.44 Sq.Mtrs.,out of total land admisearing 516 Sq.Yds., or 430 Sq.Mtrs., in premises, bearing No.5-12-81, constructed on Plot Nos.207 & 208, in part of Syrvet Bis,25 & 26, situated at Block No.12, Mangapuram Colony, Meerpet village Uppal Mandal, Kapra municipality, Ranga Reddy District presently Medchal Malkajgiri district. **North**:Plot No.209, **East**:Neighbour's property, **South** : 24' wide Road, **West**: 24'wide Road.

**// BY THE ORDER OF THE COURT //**
**M/s.N.RAJALINGAM, C.NAGARAJ, A.ANJANEYULU GOUD,**
ADVOCATES, Chamber of Lawyers Collective, F#9, Shree Bhavani Nilayam, Hanumanpet, Malkajgiri 500 047.
**MOB.NO.9492064232**

# రోడ్ల నిర్వహణ, పర్యవేక్షణపై నిర్లక్ష్యం వీడండి

**యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు పూర్తి చేయండి**
**అధికారుల నిర్లక్ష్యంపై కూనంనేని ఆగ్రహం**
**ముర్రేడు వాగుబ్రిడ్జి రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**



**భద్రాద్రి కొత్తగూడెం (ప్రతినిధి, అక్టోబర్15(నినాదం) :** పట్టణ, గ్రామీణ రహదారులు, అంతర్గత రోడ్ల నిర్వహణ, పర్యవేక్షణపై అధికారులు నిర్లక్ష్యం వీడాలని, ప్రజలు, ప్రయాణీకులు, వాహన దారులకు ఇబ్బందులకు గురి చేసే నిర్లక్ష్యాన్ని సహించ బోనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు అధికారులను హెచ్చరించారు. పట్టణంలోని ముర్రేడు బ్రిడ్జి రోడ్డులో జరుగుతున్న మరమ్మత్తు పనులను బుధవారం మున్సిపల్, ఆర్ అండ్ బి, పోలీసు శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గత పాలకుల హయాంలో రోడ్ల నిర్మాణంలో జరిగిన అవినీతి, అక్రమాలవల్లే ప్రజలకు ఈ దుస్థితి ఏర్పడుతోందని, నిర్మాణాల్లో నాణ్యత లోపించి అనతికాలంలోనే రోడ్లు ధ్వంసమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం జరుగుతున్న రోడ్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులు నాణ్యతతో నిర్మించాలని, ఎలాంటి నాణ్యత లోపించినా అధికారులదే బాధ్యత అని వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతల విషయంలో రాజకీయాలు తగవని, సమస్య ఉంటే బాధ్యతగా పౌరులుగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం వరకు, సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి సింగరేణి ప్రధాన ఆస్పత్రి, అవేదివాగా సింగరేణి మెయిన్ స్టోర్స్ వరకు మూడు రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పునర్నిర్మాణ పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ మూడు రోడ్ల నిర్మాణానికిగాను సింగరేణి ద్వారా రూ. 2.80కోట్లు మంజూరయ్యాయని, పనులు కొద్దిరోజుల్లోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కూనంనేని తెలిపారు. రెండో దఫాగా బస్టాండు సెంటరు నుంచి త్రివిత టింపుల్ వరకు రోడ్డు పునరుద్ధరణ, రోడ్డు వెడల్పు, బస్టాండు గేట్ సెంటర్లో హైమాస్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఆర్ అండ్ బి అధికారులు, నాయకులు లగడపాటి రమేష్, దేవరగట్ల రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**MANAPPURAM HOME FINANCE LTD.**
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
CIN: U65923KL2010PTC039179

**డిమాండ్ నోటీసు**

[illegible] పొందినారు. SARFAESI చట్టము క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFIN సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీసులలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ అట్టి నోటీసులు వివిధ కారణముల వలన వారిలోని కొందరికి అందజేయబడలేదు. వారి కొరకు మరియు అదనముగా దిగువ తెలిపిన సదరు రుణగ్రహీతల సమాచారం కొరకు ఈ బహిరంగ నోటీసు జారీ చేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/రుణ ఖాతా నెం./బ్రాంచ్ | ఆసక్తి వ్యక్తీకరించిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ | ఎన్‌పి తేది | నోటీసు పంపిన తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | లకావత్ లక్ష్మి, లకావత్ సురేష్, లకావత్ గంగా/ NHL0111002887 /తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ-503201, నిజామాబాద్ జిల్లా, వర్ని మం॥, అనంతపూర్ గ్రా॥ వద్ద భూమి విస్తీర్ణము 104.52 చ॥గ॥లు గల ఇంటి నెం. 6-118/2 (ఏరియా భాగము) (అసెస్‌మెంట్ నెం. 475)గా గల ఆస్తి షెడ్యూల్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కిష్టా ఇల్లు, పడమర: బి. రవి ఇల్లు, దక్షిణం: ఇంటి నెం. 6-118/2 ఏరియాలోని మిగిలిన భాగము, ఉత్తరం: గ్రామపంచాయతీ రోడ్డు. | 06-09-2025 | 08-09-2025 & రూ. 516293/- |
| 2 | పెండెల రమ్య, పెండెల శ్రావణ్ కుమార్/ MHL00720032679 /వరంగల్ | పిన్ 506352, తెలంగాణ రాష్ట్రం, ములుగు మం॥ & జిల్లా, ఇంచెర గ్రా॥ & గ్రామపంచాయతీ వద్ద 191.71 చ॥గ॥లు లేదా 160.40 చ॥మీ॥ల విస్తీర్ణములో 297.96 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల ఖాళీ స్థలంలోని ఆర్‌సిసి రూఫ్డ్ గృహము ఇంటి నెం. 1-133 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పెండెల శ్రావణ్ కుమార్ ఖాళీ స్థలం, పడమర: ఆర్ & బి రోడ్డు, దక్షిణం: పెండెల సర్వయ్య ఇల్లు, ఉత్తరం: పెండెల సామయ్య ఇల్లు. | 09-09-2025 | 11-09-2025 & రూ. 734555/- |
| 3 | మొహమ్మద్ ఖాజా, మొహమ్మద్ షామా, మేచర్ల శ్రీనివాసరావ్/ NLAP0111009042 /తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | పిన్: 507203, తెలంగాణ, ఖమ్మం, మధిర, మసీద్ దగ్గర, మధిర మం॥, మధిర గ్రా॥, వార్డు నెం. 12, 64 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో నిర్మాణాలుగా ఉన్న బిల్టప్ ఏరియా 732.16 చ॥అ॥ల (ఆర్‌సిసి) (గ్రౌండ్ ఫ్లోర్ & మొదటి అంతస్తు) గల పాత ఇంటి నెం. 12-189, కొత్త ఇంటి నెం. 12-189/ 1/ఏ/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మొహమ్మద్ యాకుబ్ స్థలం, పడమర: మొహమ్మద్ యూసుఫ్ ఇల్లు, దక్షిణం: 4 అడుగుల దారి, ఉత్తరం: జిపి రోడ్డు. | 10-09-2025 | 11-09-2025 & రూ. 334504/- |
| 4 | కుమ్మరి పద్మ, కుమ్మరి స్వామి/ MHL01090008687 /కరీంనగర్ | పిన్: 505451, తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ మం॥ మరియు జిల్లా, కొత్తపల్లి (హవేలి) గ్రా॥, కొత్తపల్లి గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 65లో మొత్తం భూమి 242.00 చ॥గ॥లు లేదా 203.28 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఖాళీ స్థలంతో ఆర్‌సిసి నివాస భవనము ఇంటి నెం. 3-58/3/2/ఏ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అమ్మకందారు మిగిలిన భూమి, పడమర: 9 అడుగుల రోడ్డు, దక్షిణం: 18 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: అమ్మకందారు మిగిలిన భూమి. | 10-09-2025 | 12-09-2025 & రూ. 463534/- |

కావున ఈ నోటీసు ద్వారా తెలియచేయునది ఏమనగా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతకు వ్యతిరేకముగా పైన చూపించిన విధముగా రావలసిన పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరడమైనది. పూర్తి బకాయి మొత్తము మరియు తదుపరి వడ్డీతో సంబంధింత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైతే, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేయుట కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు, చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొన్న విధముగా ఇతర పద్ధతులలో నోటీసు సర్వీస్ కొరకు చర్యలు తీసుకొనబడును. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా బహిరంగ వేలం కొరకు నోటీసు ప్రచురణ తేదీలోగా ఏ సమయములోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు & MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనవచ్చునని మీకు ఈ నోటీసు ద్వారా తెలియచేయడమైనది. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

ప్రదేశం: తెలంగాణ, తేది: 16.10.2025, సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

**बैंक ऑफ़ इंडिया Bank of India BOI**
**కరీంనగర్ బ్రాంచ్,**
2-3-169/1, వజ్రమ్మ టవర్స్, కమాన్ రోడ్, కరీంనగర్.
ఫోన్: 0878-2241444,
ఇ-మెయిల్: karimnagar.telangana@bankofindia.co.in

**స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 08.05.2025** ప్రకారము రుణగ్రహీతలు శ్రీ కటుకోజ్వాల సత్యనారాయణ తండ్రి కటుకోజ్వాల వీరబ్రహ్మం, ఇంటి నెం. 1-6-162, హనుమాన్ స్ట్రీట్, కరీంనగర్ మరియు మెస్సర్స్ పసిఫిక్ ఎనర్జీ సిస్టమ్స్ (యజమాని: కటుకోజ్వాల సత్యనారాయణ), ఇంటి నెం. 1-6-162, హనుమాన్ స్ట్రీట్, కరీంనగర్ వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 16,78,372.69 ప్లస్ నెలవారి వాయిదాలతో వివిధ ఖాతాలకు వడ్డీతో పాటు** 22.04.2025 నుండి నెలవారి వాయిదాలతో క్రెడిట్ పరిమితులపై ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.

సదరు రుణగ్రహీత రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడుతూ చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **14 అక్టోబర్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 16,78,372.69 ప్లస్ నెలవారి వాయిదాలతో వివిధ ఖాతాలకు వడ్డీతో** 22.04.2025 నుండి నెలవారి వాయిదాలతో క్రెడిట్ పరిమితులపై ఖర్చులు, వ్యయములు, చార్జీలు మొ॥గు॥ వాటి క్రింద వర్తించును.

[illegible]

**స్థిరాస్తి వివరణ:**

[illegible]

తేది: 14.10.2025, ప్రదేశం: కరీంనగర్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

**यूनियन बैंक Union Bank of India**

[illegible]

Ref. No.: AOKCK: SN: 0685: 2025 తేది: 03.10.2025

[illegible]

ప్రదేశం: ముంబయి, తేది: 03.10.2025 సం/- కిషోర్ చంద్ర కుమార్, చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరఫున

# దళారులకు అమ్మి మోసపోయి గోస పడొద్దు

**రాష్ట్ర వ్యాప్తంగా మొక్కజొన్నకొనుగోలు కేంద్రాలకు మంత్రి తుమ్మల హామీ**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు వెల్లడి**





**కోరుట్ల, అక్టోబర్15(నినాదం) :** రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలత వ్యక్తం చేశారని రైతులు దళారులకు ధాన్యాన్ని తక్కువ ధరలకు విక్రయించి మోసపోయి గోస పడొద్దని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు వెల్లడించారు. కోరుట్ల నియోజక వర్గ పలు అభివృద్ధి పనుల కోసం బుధవారం సచివాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలు పరిష్కారించాలని విన్నవించినట్లు నర్సింగరావు తెలిపారు. ఇందులో భాగంగా మొక్కజొన్న కొనుగోలు కోసం కేంద్రాలు ప్రారం భించాలని కోరగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలసి నియోజక వర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా స్పందించి నిధుల మంజూరు చేస్తానన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ కోరుట్ల నియోజక వర్గ అభివృద్ధి పనులు నిమిత్తం మంత్రులను కలిసి పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరగా స్పందించిన మంత్రులు నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర%శీ%లో మొక్కజొన్న కొనుగోలు కోసం కేంద్రాలు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారని రైతులు దళారులకు ధ్యానంఅమ్మి మోసపోయి గోస పడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలలోనే పండించిన మొక్కజొన్న ధ్యానం విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సూచించారు.

**NEOGROWTH** Lending simplified. Growth amplified.
**నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: [illegible] 400059. T: 91 22 4921 9999 www.neogrowth.in CIN: U51504MH1993PTC251544

[illegible]

రూల్స్ 8(6) & 9 క్రింద నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటర్" అని పిలువబడును)కు తనఖా పెట్టిన స్థిరాస్తుల వేలం అమ్మకాన్ని నిర్వహించడానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)లోని నిబంధనల ప్రకారం మరియు సెక్షన్ 13 (4)లోని నిబంధనల ప్రకారం మరియు దాని క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకునుచూ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి క్రింద తెలిపిన తనఖా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన బకాయి మొత్తం మరియు వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు మరియు ఇతర ఒప్పంద బకాయిలను రాబట్టుకొనుటకు నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు షెడ్యూల్డ్ ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే" "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించాలని నిర్ణయించినారు.

| క్ర.సం. | రుణ ఖాతా/ యాప్ ఐడి మరియు రుణగ్రహీత / సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు & చిరునామా | బకాయి మొత్తం రూ.లలో | డిమాండ్ నోటీస్ తేది / స్వాధీనత తేది | రిజర్వు ధర / బయానా |
|---|---|---|---|---|
| 1. | Loan Account/App ID - 1176531<br>1. 7హిల్స్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, (యాజమాన్య సంస్థ దాని యజమానులు/అధీకృత సంతకందారు), 6-3-665/6, నిమ్స్ హాస్పిటల్ ఎదురుగా, పంజాగుట్ట, హైదరాబాద్-500082 తెలంగాణ,<br>2. రేఖ, నివాసం: ఫ్లాట్ నెం.202, శ్రీ సాయి నివాస్, ప్రశాంత్ నగర్, కాప్రా, హైటెన్షన్, హైటెన్షన్ రోడ్, హైదరాబాద్- 500062 తెలంగాణ, ఇరువురి నివాసం: ఇం.నెం. 4-35-487, జి1, అరుంధతి నిలయం, బాలకృష్ణ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072 | 09.09.2024 నాటికి బకాయి రూ. 31,98,054.53/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల తొంభై ఎనిమిది వేల యాభై నాలుగు & పైసలు యాభై మూడు మాత్రమే) | 24.09.2024 / 23.12.2024 | Rs. 30,56,175/- (రూపాయలు ముప్పై లక్షల యాభై ఆరు వేల నూట డెబ్బై ఐదు మాత్రమే) / Rs. 3,05,617.50/- (రూపాయలు మూడు లక్షల ఐదు వేల ఆరు వందల పదిహేడు మరియు పైసలు యాభై మాత్రమే) |

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి):** తెలంగాణ, హైదరాబాద్- 500072, తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్‌ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ క్రింద మరియు కూకట్‌పల్లి మండలం, కూకట్‌పల్లి గ్రామం, బాలకృష్ణ నగర్ వద్ద ఉన్న సర్వే నెం. 499లోని 20.00 చ.గ.లు లేదా 16.72 చ.మీ.ల (300.0 చ.గ.లలోనిది) విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు ఫ్లాట్ నెం.35లోని ఇంటి నెం. 4-35-487 పై నిర్మాణము, 900.0 చ.అ.ల (కామన్ ఏరియాలతో కలుపుకొని) కట్టుబడి ప్రదేశముతో పాటు "అరుంధతి నిలయం" యొక్క గ్రౌండ్ ఫ్లోర్ (డోర్ నెం. 4-35-487/ఎస్/జి1, పిటిఐఎన్ నెం. 1240101214) లోని ఫ్లాట్ నెం. జి-1 యావదాస్తి. సరిహద్దులు: మొత్తం భూమికి సరిహద్దులు: తూర్పు: 25'-0" వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఫ్లాట్ నెం.44లోని ఇల్లు, ఉత్తరం: 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.36లోని ఇల్లు మరియు ఫ్లాట్ నెం. జి-1కి సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. జి-2, పశ్చిమం: ఫ్లాట్ నెం.44లోని ఇల్లు, ఉత్తరం: పార్కింగ్ మరియు స్టెయిర్‌కేస్, దక్షిణం: ఫ్లాట్ నెం.36లోని ఇల్లు.

(ఎ) **బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ: 30.10.2025 సాయంత్రం 5:00 గంటలకు,** ఇ-వేలంలో వెబ్‌సైట్ చిరునామా https://www.bankeauctions.com, నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్, 602, లేక్ షూ టవర్, 6వ అంతస్తు, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ- 500062. (బి) **బిడ్‌లు/వేలం ప్రారంభ సమయం & స్థలం: 31.10.2025న ఉ. 10:00 గంటలకు,** ఇ-వేలంలో వెబ్‌సైట్ చిరునామా https://www.bankeauctions.com, నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్, 602, లేక్ షూ టవర్, 6వ అంతస్తు, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ- 500062.

[illegible] +91-9819325685) [illegible] చిరునామా వద్ద సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల నోటీసు
రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల్లు/తనఖాదారులు వేలానికి ముందు ఇప్పటి వరకు అయిన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా తెలియజేయబడుతున్నారు, లేనిచో పైన తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి వేలం నిర్వహించబడును మరియు మిగిలిన బకాయిలు ఏవైనా ఉంటే వడ్డీ/ఖర్చుతో తిరిగి వసూలు చేసుకోబడును.

తేదీ: 14.10.2025 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 15 (నినాదం) :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. అండర్ 14, అండర్ 17 బాల, బాలికలకు నిర్వహించే ఖోఖో,కబాడీ, వాలీబాల్, చెస్ అథ్లెటిక్స్ క్రీడలను బుధవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఒలంపిక్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 15 మండలాల నుంచి క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలవాలని ఎమ్మెల్యే సూచించారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి చెందిన విద్యార్థులు మరోసారి ప్రయత్నం చేసి విజయం సాధించేందుకు పట్టుదలతో ముందుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇదే గ్రౌండ్లో తన ఆటపాటలు ఆడారని, అలాంటి ఈ క్రీడా ప్రాంగణాన్ని నేడు ఎంతో అత్యాధునిక క్రీడా ప్రాంగణంగా తీర్చిదిద్దేందుకు తాను రూ. 50 కోట్ల నిధులను మంజూరు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా ఇదే ఆవరణలో రూ. 15 కోట్లతో జిమ్ము, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసినట్టు ఆయన పేర్కొన్నారు. శ్రీనివాసపురం శివారు 55వ సర్వే నెంబర్లో క్రీడా పాఠశాల నిర్మించుకునేందుకు ఎమ్మెల్యేగా నేను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రిగా వాకిటి శ్రీహరి అభ్యర్థనల మేరకు క్రీడా పాఠశాల మంజూరు అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తిలో క్రికెట్ మైదాన నిర్మాణానికి సైతం అనుమతులు ఉన్నాయని, త్వరలోనే వాటి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపైన ప్రత్యేక దృష్టి సారిస్తే దేశ విదేశాల్లోనూ మన వనపర్తి ప్రతిభను చాటి చెప్పిన వారవుతారని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వసతి గృహాల్లో కాస్మోటిక్ ఛార్జీలను పెంచిందని, అదేవిధంగా నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు ఆధునిక సమాజ పోకడలకు వెళ్లకుండా మొబైల్ ఫోన్ మత్తులో పడకుండా వారి వారి గోల్స్ ను రీచ్ అయ్యే విధంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, విద్యాశాఖ అధికారులు, ఆయా మండలాల క్రీడా ఉపాధ్యాయులు, విద్యార్థులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 15 (నినాదం) :** జిల్లాలోని పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అంకుశపూర్ గ్రామంలో పశు వైద్య ఉపకేంద్రంలో పశు వైద్య - ప్రస్తుత సంపర్థక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమానికి అధికారులతో కలిసి హాజరై పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పశువుల యజమానులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, ఏ ఒక్క పశువు మిగలకుండా టీకాలు వేయించాలని తెలిపారు. పాడి రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం అధిక వర్షాలు కురిసినందున పశువులు వ్యాధులకు గురయ్యాయని, గాలికుంటు వ్యాధి అంటు వ్యాధి లాంటిదని, ప్రతి ఒక్కరూ తమ పశువులకు టీకాలు వేసుకోవాలని తెలిపారు. పశువుల యజమానులు తమ పశు వైద్యాధికారుల చరవాణి నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం యజమానులకు పశువులకు బలాన్ని అందించే మల్టీ మిక్స్ పౌడర్ ప్యాకెట్లను అందజేశారు. జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య - పశుసంవర్ధక శాఖ అధికారి డా. సురేష్ కుమార్, వైద్యులు, పశువుల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.



# పేదల ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం..

**ఇల్లు లేని పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు**
**ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన**
**రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (ములుగు) (నినాదం):** ఇది పేదల ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వమని, ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుదవారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఎస్. సి. కాలనీ అంగన్వాడీ సెంటర్ సమీపంలో రూ. 1.50 కోట్లతో ముస్లీం కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ప్రతి పేదవాడికి ఇండ్లు ఇచ్చే బాధ్యత నాదని మంత్రి సీతక్క అన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ముస్లిం మైనార్టీల కోసం గతంలో ఖబ్రస్తాన్ లకు ప్రహరీ గోడల ను నిధులు ఇచ్చామని మంత్రి అన్నారు. ఇందిరమ్మ మొదటి విడతలో ఏటూరునాగారం మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు 140 ఇండ్లు మంజూరి చేసామని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరి చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ జమ మసీదు కమిటీ ప్రధాన కార్యదర్శి ఆరిఫ్, కోశాధికారి సుజావత్ సర్కార్, సులేమాన్, గియా, అక్బర్, అబ్దుల్ రావుఫ్, వాజిద్ , చాంద్, ఖలీల్, గౌస్, షరీఫ్ ఖాన్, సలీం, గని , ఖాజా, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కమిటి సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రెజ్లర్‌ను అభినందించిన రాచకొండ సీపీ



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్15 (నినాదం):** హరియా ణాలోని మధుబన్ కర్నాల్లో సెప్టెంబర్ 20 నుంచి 24 వరకు జరిగిన 74వ ఆల్ ఇండియా పోలీస్ రెజ్లింగ్ క్లస్టర్ 2025-26 పోటీల్లో బ్రాంజ్ పతకం గెలిచిన తెలంగాణ పోలీస్ రెజ్లింగ్ క్లస్టర్ జట్టు సభ్యుడు రాచకొండ ఐటీ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో కానిస్టేబుల్ గా పని చేస్తున్న జశ్వంత్ ను బుధవారం రాచకొండ సిపి సుధీర్ బాబు నేరేడ్మెట్ తన కార్యాలయంలో అభినందించారు.

# వ్యవసాయాంత్రికరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**వ్యవసాయ అధికారి శ్రీజ**



**మల్హర్, అక్టోబర్ 15 (నినాదం) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలో పట్టా పాస్ బుక్ కలిగి ఉన్న మహిళా రైతులు వ్యవసాయయాంత్రికరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని శ్రీజ బుధవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా యాభై శాతం రాయితీ తో మొత్తం 131 రకాల పనిముట్లు కేటాయించినట్లు తెలిపారు. అసక్తి కల్గిన మహిళ రైతులు ఈనెల 22 లోపు తమ ఆధార్ కార్డు,పాస్ పోర్టు సైజ్ ఫోటో ధ్రువీకరణ పత్రాలు జత చేసి మండల వ్యవసాయ అధికారి కార్యాలయం కొయ్యూరు, తాడిచర్ల రైతు వేదికలో అందజేయాలని తెలిపారు.

# పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**సీడీపీవో రాధిక**



**మల్హర్, అక్టోబర్ 15 (నినాదం) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం అసిద్ధిస్తుందని సిడిపిఓ రాధిక సూచించారు. బుధవారం మహదేవపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం మల్హర్ రావు మండలంలోని కెజీబీవి బాలికల పాఠశాలలో మండల్ లెవెల్ పోషన్ మహా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ మాసం చిరుధాన్యాల పై అవగాహన సమావేశం నిర్వహించారు. దీనిని పురస్కరించుకొని సీడీపీఓ రాధిక మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ పౌష్టిక ఆహారం తోనే ఆరోగ్యవంతమైన జీవితం లభింస్తుందన్నారు. గర్భిణీలకు సిమంతం, పిల్లలకు అన్న ప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, కెజీబీవి ఎస్ఓ గంగా భవాని, గంగారాం సెక్టార్ డిఓ వీణా, ఎన్జీవో సమ్మయ్య, పోషన్ అభియాన్ స్వప్న, ఏఎన్ఎం లు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు, తల్లులు, కెజీబీవి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు

వారంరోజుల్లో రైల్వే పనులకు నిధులు రాకుంటే నిరాహార దీక్ష చేస్తా: ఎంపీ ధర్మపురి అరవింద్



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 15 (నినాదం) : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని, ఆ పార్టీ బలహీన పడిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ రైల్వే పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులుఇవ్వడం లేద న్నారు.పూర్తయిన పనులకు బిల్లులు ఇవ్వడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇచ్చిన 72 గంట ల్లోనే కేంద్రం నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. కేంద్రం ఇచ్చిన రైల్వే నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించిందన్నారు. అవ గాహన లేకుండా నిధులు ఇవ్వడం లేదంటూ మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతున్నారని విమర్శించారు. వారంరోజుల్లో రైల్వే పనులకు నిధులు రాకుంటే నిరా హార దీక్ష చేస్తానని ఎంపీ ప్రకటించారు. బీసీ రిజర్వే షన్ల హామీ ఎవరిని అడిగి హామీ ఇచ్చారని ప్రశ్నించారు. రిజర్వేషన్లు సాధించే విధంగా సరిగాలేద న్నారు. బీజేపీపై బురద జల్లడం మానుకో వాలని సూచిం చారు. వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవా లని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో కరప్షన్ పెరిగిందని ఆరోపిం చారు. హైదరా బాద్ క్లబ్‌లలో, పబ్‌లలో విచ్చల విడిగా డ్రగ్స్ వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయంలో దొంగ ఓట్ల, దొంగ పాస్ పోర్టులుజారీ చేశారని ఆరోపించారు.సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారా యణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి, నాయకులు పోతనకర్ లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు: కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

పత్తి రైతులు కపాస్ కిసాన్
యాప్ ద్వారా స్లాట్ బుకింగ్
వానాకాలం పంటల కనీస మద్దతు ధరపై
గోడప్రతులు, కర పత్రాలను ఆవిష్కరించిన కలెక్టర్







ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 15(నినాదం): జిల్లాలో రైతులు పండించిన చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తామనికలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్, కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి బుధవారం వానా కాలం పంటల కనీస మద్దతు ధరపై గోడప్రతులు, కరపత్రా లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి సంబం ధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన పంటలకు సంబంధించిన మద్దతు ధరలను ప్రకటించిందని అన్నారు. ప్రతి క్వింటాల్ గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2389 రూపాయలతో పాటు 500 బోనస్, సాధారణ రకం ధాన్యానికి 2369, పత్తి (పొడవు గింజ) 8110, పత్తి (మధ్యస్థ గింజ) 7710 రూపాయలు, మొక్క జొన్నకు 2400 రూపాయలు, కందులకు 8 వేలు, పెసలకు 8768, వేరుశనగ కాయలకు 7263, మినుములు 7800 రూపాయలకు, పొద్దు తిరుగుడుకు 7721, సోయాబీన్ కు 5328, నువ్వులకు 9846, సజ్జలు 2775, రాగులకు 4886 రూపాయలు మద్దతు ధర నిర్ణయించారని అన్నారు. రైతులు స్థానిక మార్కెట్ యార్డులో తమ పంటను కనీస మద్దతు ధరకు విక్రయించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామని, సన్న రకం ధాన్యం కు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ కూడా అందిస్తుం దని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. సీసీఐ కేంద్రాల ద్వారా పత్తిని విక్రయించి మద్దతు ధరను రైతులు పొందాల న్నారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ డౌన్ లోడ్ చేసు కొని పత్తి విక్రయానికి నేరుగా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. పత్తి కొనుగోలు సంబంధిత సేవలకై 1800 599 5779 టోల్‌ఫ్రీ నెంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో సన్యాసయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లాపౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లాపౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య,జిల్లా రవాణా అధికారి వెంకటరమణ, జిల్లా సహకార అధికారి గంగాధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చేతుల శుభ్రతతోనే ఆరోగ్యం



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 15 (నినాదం): చేతుల పరిశుభ్రత వలన వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు అనేక రోగాలకు గురికాకుండా వైరస్ బ్యాక్టీరియా ఫంగల్ ఇన్ఫెక్షన్ తోపాటు సులువుగా భారీ నుండి రక్షణ కలుగుతుందని రక్తహీనతకు గురికాకుండా ఉండవచ్చునని ఆరోగ్య విద్యా బోధకులు ఘన్ పూర్ వెంకటేశ్వర్లు అన్నారు. అక్టోబర్ 15 గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిపీఎస్ కోట గల్లి శంకర్ భవన్ ప్రాథమిక పాఠశాలలో చేతుల శుభ్రం చేసుకునే విధానంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రపరచుకోకపోవడం వలన ప్రపంచ వ్యాప్తంగా లక్షల మంది రోగాల భారిన పడి మరణిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు చేతులు శుభ్రపరచుకునే అలవాటు చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. విద్యార్థి దశనుండే చేతులు శుభ్రత పాటించినట్లయితే వ్యక్తిగత ఆరోగ్యం పెరుగుతుందని జీవితంలో ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారని అన్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పర్యావరణాన్ని కాపాడుకుంటూ మీ అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సౌందర్య, ముకుంద్, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ చేసిన టాస్క్‌ఫోర్స్



ఖమ్మం, (నినాదం): ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని టాస్క్ ఫోర్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ డా.శశిశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.ఎం. నరేందర్ డా. శశిశ్రీ ప్రతివారికు తెలిపారు... [illegible] ఆపరేషన్ థియేటర్ డ్రగ్ స్టోర్స్‌ను తనిఖీ చేశారు. సబ్ డ్రగ్ స్టోర్స్, సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్‌లో వివిధ మందుల సరఫరా విధానాన్ని, ఉపయోగాన్ని, ఈ ఔషధి ఆన్‌లైన్ పోర్టల్‌ను పరిశీలించారు. [illegible] ఆసుపత్రి పరికరాలను వార్షిక మెయింటెనెన్స్ చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, సెక్రటరీ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి నుండి గ్రామస్థాయి వరకు గల వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య ఆరోగ్యసేవలు మెరుగుపరచడంలో భాగంగా తాను ఈ ప్రభుత్వ ఆసుపత్రిని సంద్శించానని, ఆసుపత్రిలో మరిన్ని మెరుగైన సేవలందిం చేందుకు కావలసిన సౌకర్యాలు, మందుల సరఫరా గురించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానని తెలిపారు. టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు డా. శశిశ్రీ వెంట హెచ్. ఈ. ఓ. వి.రవి కుమార్, ఎం. దుర్గ, ఎన్. హెచ్.ఎం.డి.పి.ఓ, బయో మెడికల్ ఇంజనీర్ ,ఇస్లావత్ రెడ్డి, ఫార్మసీ సూపర్వైజర్ వై.పద్మావతి మొదలైన వారున్నారు.

# విజేత జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిఐఈవోకు వినతి



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 15 (నినాదం) : బోధన్ పట్టణంలోని విజేత జూనియర్ కళాశాల పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవికుమార్‌కి తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక, తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధ వారం వినతి పత్రం అం దజేశారు. ఈసందర్భంగా టీవీయువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ డాక్టర్ రామావత్ లాల్‌సింగ్, టీజీవిపి జిల్లా అధ్య క్షుడు బొబ్బిలి కళ్యాణ్ రామ్‌లు మాట్లాడుతూ గత రెండు రోజుల కిందట బోధన్ లోని విజేత జూనియర్ కళాశాల హాస్టల్లో చదివే విద్యార్థి తప్పిపోయాడన్నారు. కళాశాల యాజమాన్యం విద్యార్థుల పట్ల కల్పించాల్సిన సౌకర్యాలను సరిగా కల్పించకపోవడం వలనే విద్యార్థులు హాస్టల్ నుంచి వెళ్ళిపోతున్నారని ఆరోపించారు. ప్రైవేట్ కళాశాలలో ఫీజు లపై ఉన్న శ్రద్ధ హాస్టల్లో ఉన్న విద్యార్థుల భద్రత పైన పెట్టక పోవడం వల్లే విద్యార్థులు హాస్టల్ నుంచి బయటకు వెళుతున్నారని, హాస్టల్ వద్ద ఉన్న సెక్యూరిటీ కానీ, యాజమా న్యం చూడకపోవడంతో ఈఘటన జరిగిందన్నారు. గతం లో కూడా ఈ కళాశాల నుంచి ఓ విద్యార్థి తప్పిపోయి ఇప్ప టిదాకా దొరకలేదని, మళ్లీ రెండు రోజుల కిందట ఓ విద్యా ర్థి తప్పి పోవడంతో విద్యార్థి పేరిట ఒక లెటర్ రాసి వెళ్లిపో యాడని బయ టకు ఆ లెటర్‌ను రిలీజ్ చేసి విద్యార్థుల తల్లిదండ్రు లను, విద్యార్థి సంఘాలను మభ్య పెట్టే మోసపూ రిత చర్యలకు పాల్పడుతున్నరన్నారు. కానీ యాజమాన్యం తప్పిదం వల్లే ఈ కళాశాల నుంచి విద్యార్థులు బయ టికి పోతున్నారని విద్యార్థి తల్లి దండ్రులు, విద్యార్థి సం ఘాలు ఆరోపిస్తున్నారు. ఈ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కనీసం లోపల ఎవరు వస్తున్నారు, బయటికి ఎవరు వెళ్తున్నారు అనేది కుడా తెలియ కుండానే వ్యవహరిస్తున్నారన్నా రు. విజేత కళాశాలపై చర్యలు తీసుకోవాలని డి.ఐ.ఇ.ఓని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అఖిల్, వెంకటేష్ పాల్గొన్నారు.

# బాధితులకు ఎమ్మెల్యే జారె పరామర్శ



దమ్మపేట, అక్టోబర్ 15(నినాదం): మండలంలో వివిధ గ్రామాలకు సం బం దించిన పలువురు అనారోగ్యంతో బాధప డుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న బాధితులను అశ్వారావుపేట నియోజక వర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ బుధవారం పరామర్శించారు. పట్వారిగూడెం గ్రామానికి చెందిన వెదర్ల కిరణ్ కుమార్, అదేవి దంగా రామనగరం నాచారం చెందిన నక్క మనీషాల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని సూచించారు. ట్రీట్మెంట్ వైద్య ఖర్చుల కోసం భయపడవద్దన్నారు. ఎల్వోసీ ద్వారా పూర్తి చికిత్స ఉచితంగా అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

అడిషనల్ డిసిపి ప్రసాదరావు

128 బాణాసంచా దుఖానాలను లాటరీ పద్ధతిలో కేటాయింపు



ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 15(నినాదం): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలనిఅడిషనల్ డీసీపీ లా,అర్డర్ ప్రసాద్‌రావు అన్నారు.బాణసంచా దుకాణాల కేటాయింపునకు బుధవారం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లాటరీ పద్ధతిలో డ్రా తీసి ఒకొక్కరికి దుకాణాలు కేటాయించారు. అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ నిబంధనల మేరకు నగరంలోని రెండు మైదానాల్లో 128 దీపావళి బాణసంచా దుకాణాల ఏర్పాటుకు జిల్లా అధికారులు అనుమతిచ్చారని, వీటిని ఎవరు అతిక్రమించవద్దని అన్నారు. డిగ్రీ కళాశాలలో 86, పెవిలియన్ మైదానంలో 42 ఏర్పాటు చేయాలని నిర్ణయించి డ్రా తీసినట్లు తెలిపారు. మొత్తం 148 మంది దరఖాస్తుదారుల్లో 128 దీపావళి బాణసంచా దుకాణాలు కేటాయించినట్లు తెలిపారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా నగర పరిధిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బాణసంచా దుకాణదారులు బకెట్‌లలో ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.అనుమతి లేకుండా ఎవరైన బాణసంచా దుకాణాలు నడుపుతుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.బాణసంచా దుకాణాల ముసుగులో ఎవరూ కూడా డబ్బులు వసూళ్ళు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. అదేవిధంగా దుకాణదారులు ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు . కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

# నేటి యువతకు అబ్దుల్ కలాం ఆదర్శం : పాగర్తి సుధాకర్



పాలేరు, అక్టోబర్ 15(నినాదం): నేలకొండపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ఆయన జీవితం విజయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన 2002 నుండి 2007 వరకు దేశ 11వ రాష్ట్రపతిగా పనిచేశారని అన్నారు 1931 అక్టోబర్ 15న తమిళ నాడులోని రామేశ్వరంలో పుట్టారని, విద్య చెన్నైలోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టా పొందారని ఆయన జీవిత చరిత్ర చెప్తున్నదని గుర్తుచేశారు.ఆయన వృత్తి జీవితం ఇస్రో డీఆర్డీఓ,లలో శాస్త్రవేత్తగా పనిచేశారని, "మిస్సైల్ మ్యాన్"గా ప్రసిద్ధి చెందారని అన్నారు,భారత రాష్ట్రపతి పదవికి ముందు, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ,భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశాడు. కలామ్ ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి,ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషిచేశాడు. 1998లో భారతదేశ పోఖ్రాన్-II అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించాడు. 2002 రాష్ట్రపతి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అతన్ని అభ్యర్థిగా వామపక్షాలు బలపరిచిన లక్ష్మీసెహగల్‌పై గెలిచాడు. కలామ్ తన పుస్తకం ఇండియా 2020లో 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు సూచించాడని అన్నారు దేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నాడు. 2012లో ది హిస్టరీ ఛానల్,రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్‌లో అతను రెండవ స్థానంలో ఎంపికైయ్యారని అన్నారు.కార్యక్రమంలోబీజేపీమండల ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ,బీజేపీ మండల నాయ కులు సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి, గుండెపోంగు క్రాంతి, పిట్టల సూరిబాబు,ఎలిగేటి నర్సింహారావు,గెల్లా నాగసాయి, దేశబోయిన వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్‌కు జేఏసీ పిలుపు

హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా



మణుగూరు అక్టోబర్ 15 (నినాదం): తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బీసీ రిజర్వేషన్లపై ఇచ్చిన స్టేను నిరసిస్తూ ఈనెల 18 రాష్ట్ర బంద్‌కు బీసీ సంఘాల జేఏసీ పిలుపునిచ్చింది. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో బీసీజేఏసీ నాయకులు తెలంగాణ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు 18 రాష్ట్ర వ్యాప్త బందులో పాల్గొంటున్నామని, పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా బీసీసంఘాల నేతలు అంతా బందులో సంపూర్ణంగా పాల్గొనాలని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. మణుగూరులో బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు సమావేశమై ఈ నెల 18 నా జరగబోవు రాష్ట్ర బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈబందులో నియోజకవర్గ వ్యాప్తంగా అన్నివిద్యాసంస్థలు ఆర్టీసీబస్సులు వ్యాపార సంస్థలు అలాగే సింగరేణి కాలరీస్ సంస్థ కార్మికులు ప్రైవేటు విద్యాసంస్థలుసంపూర్ణగాజేఏసీ పిలుపుమేరకు సమ్మెలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. బంధు కార్యక్రమంలో అన్నికులాల సంఘాలవారు ఎస్సీ ఎస్టీ మైనార్టీ కుల సంఘాలవారు స్వచ్ఛందంగా బందులో పాల్గొని విజయవంతం చేయాలని జేఏసీనాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో బీసీ సంఘం నాయకులు ఉమ్మడి ఖమ్మంజిల్లాల అధ్యక్షులు బుర్ర సోమేశ్వర్‌గౌడ్, జి వెంకటేశ్వర్లు, వీరబాబు,ఎం చారి,వెంకట రామారావు, వీరంకి వెంకటరావు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# నెలలు గడుస్తున్నా మండల అభివృద్ధి శూన్యం

రేగా హయాంలోనే గుండాల మండల అభివృద్ధి
మైనార్టీ సమాజం బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలి
జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్



గుండాల, అక్టోబర్ 11 (నినాదం): బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతా రావు చేసిన అభివృద్ధి తప్ప ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ మండలానికి కొత్తగా చేసింది ఏమీ లేదని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన గుండాల మండలానికి అభివృద్ధిలో మాత్రం ఏమాత్రం ముందుకు తీసుకెళ్లలేదని అన్నారు. బీసీ సమాజంని మోసం చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ నేనని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ తొమ్మిదో షెడ్యూల్లో పొందుపరచ కుండా సాధ్యం కాదని తెలిసిన జీవో నెంబర్ 9 ని తీసుకువచ్చి బీసీలను మోసం చేసిందని అన్నారు. కోర్టులలో 42 శాతం రిజర్వేషన్ నిలవదు అని తెలిసినా కూడా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిందని ఆయన నోటిఫికేషన్ రద్దయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ముస్లిం సమాజం అండగా నిలిస్తే వారిని కూడా మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల తోపాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలంతా మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీనాయకులు తిరుకోల్లూరి రాము, గద్దం వీరన్న,నిట్ట రాములు, సయ్యద్ అజ్జు, తాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీలో సత్తా చాటిన గుండాల విద్యార్థులు





గుండాల, అక్టోబర్ 15 (నినాదం): తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠ శాల జూనియర్ కళాశాల బాలురు గుండాల విద్యార్థులు 14న 69వ వాలి బాల్ ఉమ్మడి ఖమ్మం- కొత్తగూడెం జిల్లాపోటీల్లో ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనపరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావటం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్లావత్ సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ బిఎఎల్ నారాయణ నాయక్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఎంపికైన విద్యార్థులు ఇర్ప సన్నీ 9వ తరగతి, అరేం నాగ చైతన్య 10వ తరగతి, ఏడుల్లా భాను ఇంటర్ ఫస్ట్ ఇయర్ ని కళాశాల ప్రిన్సిపాల్ బి.ఎ.ఎల్.నారాయణ నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్లావత్ సురేష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విప్ప సత్యనారాయణ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జ్యోష్నదేవి పాఠశాల పి.ఈ.టి రవీందర్, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.


# రాజ్‌భవన్ ముట్టడిని జయప్రదం చేయండి

సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి గోపాల్ రావు



మధిర, అక్టోబర్ 15(నినాదం): ఖమ్మం జిల్లా మధిర సిపిఎం పార్టీ ఆఫీసులో పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అధ్యక్షతన పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కార్యదర్శి గోపాల్ రావు మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీ చేసిన బిల్లును గవర్నర్ సంతకం చేయకుండా నిలువరిం చడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 17వ తేదీన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాజభవన్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా బీసీలు, బీసీ సంఘాలు, సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపులో భాగస్వాములై రాజభవన్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు బీసీ రిజర్వేషన్లకు మోకాళ్ళ లడ్డుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా, ఈనెల 18వ తేదీన బీసీ సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర బందుకు పిలుపునివ్వడం ఎవరిపైన ఒత్తిడి తేవడం కోసం, ఎవరికి వ్యతిరేకంగా బందు నిర్వహిస్తున్నారో బహిరంగపరచకుండా బందుకు పిలుపుని వ్వడం బీసీలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. ఈ బంధుపై మీరు స్పష్టతనిస్తే సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు పలుకుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు శీలం నరసింహారావు, దివ్వెల వీరయ్య, మందా సైదులు, పడకంటి మురళి, పెంటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్రీకరణ కోసం దరఖాస్తు సేకరణ



మధిర, అక్టోబర్ 15, (నినాదం): మధిర మండల అగ్రికల్చర్ ఆఫీసర్ కె.సాయి దీక్షిత్ మధిర మండలంలోని రైతులందరికి ఈ విధంగా తెలియపరుస్తున్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మధిర మండలంకుగాను మాన్యువల్ స్ప్రే యర్లు, పవర్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, పవర్ వీడర్ సబ్సిడీ మీద కేటాయించడం జరిగింది. దీనికిగాను అక్టోబర్ 24వరకు అప్లికేషన్ స్వీకరించడం జరుగుతుందని ఈ అప్లికేషన్లను మధిర మండల వ్యవసాయ అధికారి కార్యాల యంలో స్వీకరించడం జరుగుతుందని తెలియజే యడం జరిగింది. ఈ వ్యవసాయ యంత్రాలు చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం, పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ మీద ఇవ్వబడునని తెలియపరి చారు. యంత్రాలు కావలసినవారు తమ వెంట ఆధార్‌కార్డు, పట్టాదారు పాసు బుక్కు, రైతు రెండు ఫోటోలను తీసుకురావలసినదిగా కోరారు.

# 25కి పైగానే దరఖాస్తులు..

డిసిసి అధ్యక్ష పదవికి పోటాపోటి అప్లికేషన్లు
సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా ప్రత్యేక సమావేశం.. పాల్గొన్న ఏఐసిసి, టిపిసిసి పరిశీలకులు
పొదెం వీరయ్యకు మరోసారి అవకాశం కల్పించాలని పలు సంఘాల వినతి..







భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 15(నినాదం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష పదవికి 25పైగానే దరఖాస్తులు అందాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలోభాగంగా కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి సంఘటన్ సృజన్ అభియాన్-తెలంగాణ కార్యక్రమం మంగళ వారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించారు. టీపీసీసీ ఆదేశాల మేరకు ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అండ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోదెం వీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యం ప్రజలనుండి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుకున్నది.సమావేశంలో ఖమ్మం పార్లమెంట్‌సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం, టీపీసీసీ అబ్జర్వర్లు ఈడ్పు గంటి సుబ్బారావు, సాగరిక, సంజీవ్ ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం అబ్జర్వర్లు మాట్లాడుతూ.. ప్రజలలో నుండి ప్రజా నాయకులను ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో స్థానిక నాయకులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నామని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చునని, ప్రతి నాయకుడితో వ్యక్తిగతంగా చర్చించి, వారి అభిప్రాయాలను టీపీసీసీ, ఏఐసీసీకి పంపుతామని తెలియజేశారు. ఈ విధానంతో పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా స్థాయి నాయకులతో వ్యక్తిగతంగా అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. సేకరించిన అభిప్రాయాలను టీపీసీసీకి సమర్పించనున్నారు. కాగా ఈ సమావేశంలో దాదాపు 25కి పైగానే దరఖాస్తులు అందినట్లు సమాచారం. దరఖాస్తు చేసిన వారిలో ఎడవల్లి కృష్ణ, పసుపులేటి వీరబాబు, ధర్మారావు, నూకల రంగారావు, రాయల శాంతయ్య తదితరులు ఉన్నారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని భారీ ప్రదర్శన

మణుగూరులో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన



మణుగూరు అక్టోబర్ 15 (నినాదం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో బుధవారం సిపిఐ పార్టీ ఆధ్వ ర్యంలో బీసీ రిజర్వేషన్ 42శాతం అమలు చేయాలని పట్ట ణంలో ప్రధాన రహ దారులపై భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ ఆయనకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనం తరం సిపిఐ నేతలు ప్రసంగిస్తూ. బీసీ రిజర్వేషన్ 42శాతం అమలు చేయాలని రాష్ట్రంలో రిజర్వేషన్ చట్ట బద్ధత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్‌చట్టబద్ధత నివేదిక పై జాప్యం విడనారాలని వారి డిమాండ్ చేశారు. బీసీలపట్ల చిత్తశుద్ధిని నిరూపించు కోవాలంటే వెంటనే బిల్లుకు ఆమోదం తెలపాలని వారు డిమాం డ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో మేరకు మణు గూరులో సిపిఐ పార్టీ కార్యాలయం నుండి ప్రదర్శనగా అంబే ద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బీసీ రిజర్వే షన్‌పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని బీసీని ఆసంఘాలను అడ్డం పెట్టుకొని రాజకీ యాలు చేయడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. బిసి సంఘా లను అనగదొక్కాలని అగ్రవర్ణాలకు చెందినవారు కుట్రలు చేస్తే రేపు జరగబోవు స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీల సంఘాల సత్తా ఏంటో చూపుతామని వారు హెచ్చరించారు. స్వాతంత్ర్యం సిద్ధిం చినాటి నుండి వెనుకబడి తరగతుల వారిని అణగదొక్కుతూనే ఉన్నారని వారి నీబానిసలుగా గుర్తిస్తూ బానిస బతుకులుగా మార్చేశారని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి బీసీ రిజర్వే షన్‌పై చిత్తశుద్ధితో పనిచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్లారెడ్డి సుధాకర్ పలువురు నేతలు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం నివారణకు కఠినచర్యలు

**మద్యం దుకాణాలు, బార్లలో నాణ్యమైన మద్యం**

**ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం సీసాపై కోడ్ స్కాన్**

**మద్యం నాణ్యతపై ప్రతి దుకాణం వద్ద బోర్డులు ఏర్పాటు**

**బార్ లేదా దుకాణాల్లో నిత్యం రిజిస్టర్‌లో లిక్కర్ నమోదు**

**ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు**



**అమరావతి, అక్టోబర్15(నినాదం):** రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది. మద్యం దుకాణాలు, బార్లలో నాణ్యమైన మద్యం అమ్మేలా కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు ఇచ్చారు. ఇకపై ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం సీసాపై కోడ్ స్కాన్ చేసేలా ఉంటుంది. విక్రయించే మద్యం నాణ్యమైనదని ధ్రువీకరించినట్టు ప్రతి దుకాణం, బార్ల వద్ద ప్రత్యేక బోర్డులు పెట్టాలి. మద్యం సీసాపై సీల్, క్యాప్, హోలోగ్రామ్, ప్రామాణికత తనిఖీ చేయాలి. ప్రతి దుకాణం, బార్‌లో డైలీ లిక్కర్ రిజిస్టర్ అమలు చేయాలి. ఎక్సైజ్ సిబ్బంది రోజూ మద్యం దుకాణాల్లో ర్యాండమ్‌గా తనిఖీ చేసి, వివరాలను దుకాణంలోని రిజిస్టర్‌లో నమోదు చేయాలి. డిపో నుంచి మద్యం అందాక కనీసం 5 శాతం సీసాలు స్కాన్ చేయాలి. తనిఖీల్లో నకిలీ మద్యం గుర్తిస్తే ఎక్సైజ్ సిబ్బందికి ఫిర్యాదు చేయాలి. నకిలీ మద్యం దొరికితే లైసెన్స్ రద్దు చేసి చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. నకిలీ మద్యంపై ఫిర్యాదులకు పర్యవేక్షణ వ్యవస్థ తేవాలని ఆదేశాలు ఇచ్చారు. ఫిర్యాదులను 24 గంటల్లో విచారించి నివేదించాలి. ఈ మేరకు రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది.

మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన, నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. నకిలీ మద్యం నివారణకు పలు నిబంధనలను ఎక్సైజ్ శాఖ అమల్లోకి తీసుకొచ్చింది. ఇకపై ప్రతి మద్యం బాటిల్‌ను క్యూఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేశాకే దుకాణం, బార్ యజమానులు అమ్మాలని నిబంధన విధించింది. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను తప్పని సరిగా స్కాన్ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతి దుకాణం, బార్ల వద్ద ప్రత్యేకంగా బోర్డులు ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేసింది. 'ఇక్కడ విక్రయించే మద్యం క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నిజమైనది, నాణ్యమైనదని ధృవీకరించాం' అని బోర్డులు పెట్టాలని నిబంధనల్లో తెలిపింది. వినియోగదారులకు విక్రయించే ముందు, అమ్ముతున్న ప్రతి మద్యం బాటిల్ ప్రామాణికతను ధృవీకరించాలని నిబంధన విధించింది ప్రభుత్వం. మద్యం బాటిల్‌పై సీల్, క్యాప్, హోలోగ్రామ్ స్థితి, ప్రామాణికతను తనిఖీ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతి దుకాణం, బార్‌లో 'డైలీ లిక్కర్ జెన్యునైనెస్ వెరిఫికేషన్ రిజిస్టర్' అమలు చేయాలని ఆదేశించింది. రిజిస్టర్‌లో అమ్మిన మద్యం బ్రాండ్లు, బ్యాచ్ నంబర్,రిజిస్టర్లో నమోదు చేయాలని ఆర్డర్స్ పాస్ చేసింది. క్యూఆర్ కోడ్ తనిఖీ చేసిన సమయం, స్టాంప్, స్టేటస్ ఫలితాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించింది. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డేటా ద్వారా రియల్ టైమ్ డేటాలో ప్రదర్శించాలని నిబంధన పెట్టారు. ఎక్సైజ్ సిబ్బంది ప్రతి రోజూ మద్యం దుకాణం, బార్లలో ర్యాండం విధానంలో తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తనిఖీల వివరాలను దుకాణంలోని రిజిస్టర్లో నమోదు చేసి ఎక్సైజ్ అధికారి రోజూ సంతకం చేయాలని పేర్కొంది. డిపో నుంచి మద్యం స్టాక్ అందిన తర్వాత, ప్రతి షాప్, బార్‌లో ప్రతి సరకులోని కనీసం 5 శాతం బాటిళ్లను స్కాన్ చేయాలనే నిబంధనను విధించింది. బ్యాచ్ వెరిఫికేషన్ సర్టిఫికెట్‌పై లైసెన్స్‌దారు సంతకం చేయాలని నిబంధనల్లో పేర్కొంది. సర్టిఫికెట్‌ను డైలీ లిక్కర్ జెన్యూన్‌నెస్ వెరిఫికేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని.. తనిఖీల్లో నకిలీ మద్యం కనుక్కుంటే వెంటనే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అధికారి లేదా లైసెన్సు దారుడు నకిలీ మద్యంపై ఫిర్యాదు చేయకపోతే నకిలీ మద్యానికి సహకరించడం, నిర్లక్ష్యంగా ఉన్నట్లు గుర్తించాలని తెలిపింది. నకిలీ మద్యం పట్టుబడితే లైసెన్సు రద్దు చేయడం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. నకిలీ మద్యంపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు 24 గంటలు పనిచేసే పర్యవేక్షణ వ్యవస్థ తేవాలని పేర్కొంది. కంట్రోల్ రూం, వాట్సప్ హెల్ప్ లైన్లు ఏర్పాటు చేసి సమర్థంగా నిర్వహించాలని.. ఫిర్యాదులను 24 గంటల్లోగా విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని అబ్కారీ శాఖ ఎండీ, ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు.

## అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో విషాదం

**ఇద్దరు చిన్నారులను చంపి.. తండ్రి ఆత్మహత్య**

**కొత్తపేట, అక్టోబర్15(నినాదం):** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఇద్దరు చిన్నారులను చంపి తండ్రి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆలమూరు మండలం చిలకలపాడులో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారంతో ఎస్సై నరేశ్ తన సిబ్బందితో అక్కడికి చేరుకుని చేరుకుని పరిశీలించారు. ఇంట్లో పావులూరి కామరాజు (35), అభిరామ్ (10), గౌతమ్ (7) విగతజీవులుగా పడి ఉండటాన్ని గుర్తించారు. కామరాజు గతంలో వాలంటీర్‌గా పనిచేశారు. 2020లో ఆయన భార్య ఆత్మహత్య చేసుకుంది. అప్పటి నుంచి ఇద్దరు పిల్లలతో కలిసి కామరాజు ఉంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## నేటి ప్రధాని పర్యటన షెడ్యూల్ విడుదల

**ప్రత్యేక విమానంలో నేరుగా కర్నూలుకు చేరిక**



**అమరావతి, అక్టోబర్15(నినాదం):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం నాడు కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఇప్పటికే షెడ్యూల్ ఖరారైంది. అధికారిక సమాచారం ప్రకారం.. ప్రధాని మోదీ గురువారం ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సున్నిపెంట వెళ్తారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. అక్కడ ఉదయం 11.15 గంటలకు శ్రీ భమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుంటారు. స్వామివార్ల దర్శనం అనంతరం మధ్యాహ్నం 12.10 గంటలకు శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని ప్రధాని సందర్శిస్తారు. ఈ కార్యక్రమం ముగిసిన తరువాత ప్రధాని మోదీ మళ్లీ సున్నిపెంటకు చేరుకుంటారు. అటునుంచి హెలికాప్టర్‌లో నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ ఎలిప్యాడ్ వద్దకు వెళ్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తరువాత మధ్యాహ్నం 3 గంటలకు అక్కడ నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఈ సభ అనంతరం 4.50 నిమిషాలకు కర్నూలు ఎయిర్‌పోర్టుకు వెళ్లి.. అక్కడి నుంచి ఢిల్లీకి తిరుగుపయనం అవుతారు.

## ప్రధాని పర్యటనలో..
# అప్రమత్తంగా ఉండాలి

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**పోలీస్ అధికారులకు డిజిపి హరీష్ గుప్తా ఆదేశాలు**



**కర్నూలు, అక్టోబర్15(నినాదం):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ కర్నూలు జిల్లా పర్యటనలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. పోలీసు అధికారులు ప్రణాళిక ప్రకారం సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ పర్యటనపై కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇవాళ(బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అడిషనల్ డీజీ ఎన్.మధుసూదన్ రెడ్డి, ఐజీ శ్రీకాంత్, డీఐజీలు కోయ ప్రవీణ్, గోపీనాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ప్రధాని మోదీ పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల ఏర్పాట్లపై డీజీపీ పలు సూచనలు చేశారు. ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. ప్రధాని పర్యటనలో ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. సామాన్య ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. వీవీఐపీలు వెళ్లేంతవరకు ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.

## బుల్డోజర్‌ను అభివృద్ధికి వినియోగిస్తాం

**మంగళగిరిలో హిటాచి షోరూమ్ ప్రారంభించిన లోకేశ్**




**అమరావతి, అక్టోబర్15(నినాదం):** మంగళగిరిలో టాటా గ్రూప్‌కు చెందిన హిటాచి షోరూంను మంత్రి నారా లోకేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం బుల్డోజర్లను విధ్వంసానికి వినియోగిస్తే... ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి వాడుతోందన్నారు. బుల్డోజర్లతో విధ్వంసమే కాదు మంచి పనులు కూడా చేయవచ్చుని చూపించే ప్రభుత్వం ఇది అని వెల్లడించారు. ప్రభుత్వంలో మంగళగిరి నియోజకవర్గం పని అంటే కాదనే వారు లేరన్నారు మంత్రి. ప్రజలు తనకిచ్చిన మెజారిటీతోనే ఎక్కడా లేని అభివృద్ధి పనులు మంగళగిరిలో జరుగుతున్నాయని తెలిపారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యువెల్లరీ పార్క్ అభివృద్ధిపై దృష్టి సారించామని చెప్పారు. టాటా హిటాచీతో పాటు ఇతర అనుబంధ సంస్థలను లక్ష్మీ గ్రూప్ మంగళగిరిలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కోరారు. రాష్ట్రానికి ఎప్పుడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పెట్టుబడులు వస్తున్నాయని తెలుగుదేశం సీనియర్ నేత కంభంపాటి రామ్మోహన్ రావు అన్నారు. యువతను ఆదుకునే దిశగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. ఎన్టీఆర్ ఇచ్చిన ప్రోత్సాహంతోనే లక్ష్మీ గ్రూప్ విస్తరించి 6 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని వెల్లడించారు. టాటాతో పాటు హుండాయ్ షో రూమ్‌లను లక్ష్మీ గ్రూప్ నిర్వహిస్తోందని కంభంపాటి రామ్మోహన్ పేర్కొన్నారు.

# గూగుల్ రాకతో మారనున్న విశాఖ

**దీని పెట్టుబడులతో లక్ష మందికి పైగా ఉపాధి**

**ఏఐకి సంబంధించి అనేక కంపెనీలు రాక**

**చరిత్ర సృష్టించడం చంద్రబాబుకే సాధ్యం**

**మీడియాతో ఐటి శాఖ మంత్రి లోకేశ్ వెల్లడి**



**అమరావతి, అక్టోబర్15(నినాదం):** గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చిందని.. ఇప్పుడు గూగుల్ పెట్టుబడులతో విశాఖ రూపురేఖలు మారబోతున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు.గూగుల్ పెట్టుబడితో లక్ష మందికి పైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు.. ఏఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద రాష్ట్రానికి పరిశ్రమలు తరలివస్తున్నాయి. చరిత్ర సృష్టించాలన్నా.. తిరగరాయాలన్నా చంద్రబాబుతోనే సాధ్యం. ఆనాడు కియా ఏర్పాటుతో చరిత్ర సృష్టించాం. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెడుతోంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అతిపెద్ద విజయం. నవంబర్‌లో మరిన్ని శుభవార్తలు ఉంటాయి. వైకాపా పేటీఎం బ్యాచ్ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. డేటా సెంటర్ అంటే ఏంటో గతంలో పనిచేసిన మంత్రికి తెలుసా? నవంబర్ నుంచి విద్యుత్ ఛార్జీలు యూనిట్‌కు 13 పైసలు తగ్గేలా చర్యలు తీసుకుంటాం అని నారా లోకేశ్ తెలిపారు. సెప్టెంబర్ 2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావేశమయ్యాను. వారికి డేటా సెంటర్ స్థలాన్ని చూపించాం. ఇది జరిగిన నెల రోజుల్లో యూఎస్ వెళ్లి గూగుల్ క్లౌడ్ నాయకత్వాన్ని కలిశా. నవంబర్‌లో గూగుల్ ప్రతినిధులు సీఎంను కలిశారు. ఇదే అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారు. అనేక చర్చల తర్వాత ఇంత పెద్ద పెట్టుబడి సాధ్యమైంది. భారీ పెట్టుబడులపై అన్ని చోట్లా చర్చలు జరుగుతున్నాయన్నారు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ మా లక్ష్యం. అనంతపురం, కర్నూలుకు పంప్డ్ స్టోరేజ్, సిమెంట్ ఫ్యాక్టరీలు వస్తున్నాయి. చిత్తూరు, కడపలో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ఎకో సిస్టమ్‌ను తీర్చిదిద్దుతున్నాం. శ్రీసిటీ గ్రేటర్ ఎకోసిస్టమ్‌లో అనేక పెట్టుబడులు తీసుకొస్తున్నాం. డైకెన్, బ్లూస్టార్, ఎల్జీ పెట్టుబడులు పెరుగుతున్నాయి. ప్రకాశం జిల్లాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ తీసుకొస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. ఉత్తరాంధ్రలో టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. అన్ని ప్రాంతాలను సమగ్ర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం అని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. ఎంవోయూలపై సంతకాలు కాదు.. ఆచరణలో చేసి చూపిస్తున్నాం. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీకి కట్టుబడి ఉన్నాం. ఐటీ రంగంలోనే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఛాలెంజ్‌గా తీసుకున్నాం. ఏ ఒక్క కంపెనీ కూడా మన రాష్ట్రం నుంచి వెళ్లే పరిస్థితి రాదు. గత ఐదేళ్లలో ఏపీలో విధ్వంసం జరిగింది. అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్లు ఉన్నాయి.. ఏపీలో మాత్రం డబుల్ ఇంజిన్ బు÷–లలెట్ ట్రైన్ ఉంది. దిల్లీలో ప్రధాని మోదీ, ఏపీలో సీఎం చంద్రబాబు కలిసి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు.

# గూగుల్ అంటే ఎందుకంత కడుపుమంట

**గూగుల్‌లో కొడితే జగన్ బండారం బయటకొస్తుంది**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి**



**నెల్లూరు, అక్టోబర్15(నినాదం):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గూగుల్ పై జగన్ మోహన్ రెడ్డి, ఆయన బ్యాచ్‌కు అంత కడుపు మంట ఎందుకని ఫైర్ అయ్యారు. విశాఖకు గూగుల్ రావడాన్ని వైసీపీ తప్ప అందరూ స్వాగతిస్తున్నారని చెప్పుకొచ్చారు. బుధవారం నెల్లూరులో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గూగుల్‌లో 6093 అని కొడితే జగన్ రెడ్డి జైలు జీవితం మొత్తం బయటకొస్తోందని సోమిరెడ్డి సెటైర్లు గుప్పించారు. గూగుల్ టేకవుట్ టెక్నాలజీ ద్వారా వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారిని సీబీఐ గుర్తించిందని తెలిపారు. జగన్ రెడ్డి అండ్ కో గుట్టు రట్టు చేసిందని గూగుల్‌పై కోపం పెంచుకొని ఉంటారని విమర్శించారు. రాజా ఆఫ్ కరప్షన్ అని కొట్టినా జగన్ చరిత్రనే గూగూల్ చూపిస్తోందని ఎద్దేవా చేశారు. తండ్రిని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోపిడీ చేసిన అవినీతి చరిత్ర బయటకు వస్తోందని.. అందుకునే గూగుల్ అంటేనే కడుపు మంటతో జగన్ అండ్ కో రగిలిపోతున్నారని దెప్పిపొడిచారు. రూ.1.33 లక్షల కోట్లతో గూగుల్ ఏపీకి రావడం చాలా గొప్ప విషయమని ఉద్ఘాటించారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. మంత్రి నారా లోకేష్ కృషితోనే కొత్త రాష్ట్రమైన ఏపీ ఈ ఘనతను సాధించిందని అభివర్ణించారు. గూగుల్ ఏపీలోకి అడుగు పెట్టడాన్ని వైసీపీ, జగన్ రెడ్డితో పాటు సాక్షి కూడా జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఏపీకి ప్రతిష్టాత్మకమైన సంస్థ వస్తుంటే సాక్షి మీడియాలో ఒక్క వార్త కూ?డా లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇంత కడుపుమంటతో రగిలిపోయే వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారని చెప్పుకోవాల్సి వచ్చినందుకు ఏపీ ప్రజలు చాలా బాధపడుతున్నారని విమర్శించారు. అలాంటి వ్యక్తి మళ్లీ ఏపీకి సీఎం అవుతానని కలలు కనడం మరింత దుర్మార్గమని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆక్షేపించారు.

## ప్రధాని పర్యటన..
# కొత్త అవకాశాలకు ద్వారం

**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం**

**సహచర మంత్రులతో సమీక్షించిన అచ్చన్నాయుడు**



**కర్నూలు, అక్టోబర్15(నినాదం):** ప్రధాని పర్యటన రాష్ట్ర అభివృద్ధికి కొత్త అవకాశాల ద్వారమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల్లో ఉత్సాహం నింపి సభను చారిత్రాత్మకంగా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం అవుతుందని మంత్రిపేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సహచర మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి , కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష జరిపారు. వేదిక, భద్రత, పార్కింగ్, నీటి సదుపాయాలపై చర్చించారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించారు. ప్రతి శాఖ అధికారులు, కూటమి నేతలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సభ విజయవంతం కోసం క్షేత్రస్థాయిలో సమర్థ ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. ప్రధాని మోదీ నేడు ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు రానున్నారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో సుండిపెంట వెళ్లనున్నారు ప్రధాని. రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. ఉదయం 11.15 గంటలకు శ్రీశైలం ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను మోదీ దర్శించుకుంటారు. మధ్యాహ్నం 12.10 శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం సుండిపెంటకు చేరుకొని అక్కడ నుంచి హెలికాప్టర్ లో నేరుగా నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ హెలీప్యాడ్ కు వస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రధాన మంత్రి బహిరంగ సభ జరగనుంది. సాయంత్రం 4:05 గంటలకు కార్యక్రమం ముగించుకుని కర్నూలు ఎయిర్ పోర్ట్‌కు చేరుకుని అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

## మతి తప్పి మాట్లాడటం మానుకోవాలి

**వైఎస్ షర్మిలకు బిజెపి నేత యామిని శర్మ హితవు**

**విజయవాడ, అక్టోబర్15(నినాదం):** మతి తప్పి మాట్లాడటం మానుకోవాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకి బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. జిఎస్‌టి 2.0 అనేది గబ్బర్ సింగ్ ట్యాక్స్ కాదని.. గ్రేట్ సిస్టమ్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ అని అభివర్ణించారు. బుధవారం విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో యామిని శర్మ మీడియాతో మాట్లాడారు. జీఎస్టీ 2.0.. భారత్ ఆర్థిక స్వావలంబనకు పునాది అని ఉద్ఘాటించారు. జీఎస్టీపై షర్మిల మాట్లాడింది అర్థం లేని రాజకీయ పిచ్చి ప్రచారం మాత్రమేనని ధ్వజమెత్తారు. జీఎస్టీ 2.0 సామాన్యులపై పన్ను భారాన్ని తగ్గించి.. చిన్న వ్యాపారాలకు సులభతరం చేస్తూ, రాష్ట్రాలకు మరింత ఆర్థిక స్వాతంత్యం÷–ర ఇస్తోందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌కి ఇవి ఎందుకు కనిపించవని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలకి అభివృద్ధి కన్నా అబద్ధాల మీద రాజకీయాలు చేయడం అలవాటని యామిని శర్మ విమర్శించారు. ప్రత్యేక హోదా పేరు చెప్పి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్‌నేనని ఆరోపించారు. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిన కాంగ్రెస్‌కి ప్రత్యేక హోదా గురించి మాట్లాడే హక్కు లేదని ఫైర్ అయ్యారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి హోదాని ఆచరణలో చూపిస్తోందని స్పష్టం చేశారు. కర్నూలులో జరుగబోయే జీఎస్టీ 2.0 ఉత్సవం కేవలం సభ కాదని.. ఇది రాష్ట్ర ఆర్థిక శక్తి పునరుద్ధరణ వేడుక అని అభివర్ణించారు. ఈ సభలో ప్రజలతో కలిసి ఆర్థిక సంస్కరణల సంబురాలు చేయాలని యామిని శర్మ పేర్కొన్నారు.

## గూగుల్ సెంటర్ రాకపై హర్షం


**బైక్ ర్యాలీ నిర్వహించిన టిడిపి నేతలు**

**విశాఖపట్టణం, అక్టోబర్15(నినాదం):** విశాఖ జిల్లాలోని ఆనందపురం మండలం తరులవాడ గ్రామంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ తెదేపా నాయకులు బుధవారం బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ మేరకు ఆనందపురం కూడలి నుంచి తర్లివాడ గ్రామం వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ పాల్గొని ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడుతూ.. గూగుల్ డేటా సెంటర్ ద్వారా సుమారు రూ. 55 వేల కోట్ల పెట్టుబడులు తర్లవాడలో పెట్టనున్నారని పేర్కొన్నారు. దీంతో భీమిలి నియోజకవర్గం దిశ దశ మారనున్నట్లు పేర్కొన్నారు. తరులవాడలో డేటా సెంటర్ ఏర్పాటు కోసం 200 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇందుకోసం స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ర్యాలీలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని రాక కోసం..
# రవాణా ఏర్పాట్లు

**బస్సుల సమీకరణపై**

**మంత్రుల సమీక్ష**



**కర్నూలు, అక్టోబర్15(నినాదం):** ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లపై ఏపీ మంత్రులు సమీక్షించారు. కర్నూలులోని ఓ ప్రైవేటు హోటల్‌లో రవాణాశాఖ అధికారులతో మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమావేశమయ్యారు. బస్సుల ఫిట్‌నెస్, సభా ప్రాంగణంలో పార్కింగ్ ఏర్పాట్లు, సభకు భారీగా తరలివచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా పికప్, డ్రాపింగ్ వంటి అంశాలపై దృష్టిసారించాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా సకాలంలో సభావేదికకు బస్సులు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, కర్నూలు రీజినల్ ఆర్టీసీ ఛైర్మన్ నాగరాజు, రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# కుట్రలు అన్నీ కృష్ణా జిల్లా నుంచే..

**కూటమి ప్రభుత్వంలో అద్భుతమైన అభివృద్ధి**

**కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి కొల్లు రవీంద్ర భేటీ**



**విజయవాడ, అక్టోబర్15(నినాదం):** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వైకాపా నేతలు రాష్ట్రంలో అస్థిరత తీసుకురావాలని చూస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు అన్నీ కృష్ణా జిల్లా నుంచే జరగడం దురదృష్టకరమన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి కొల్లు రవీంద్ర సమావేశమయ్యారు. నకిలీ మద్యం కేసు, జిల్లాలో తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అన్ని మద్యం దుకాణాల వద్ద లిక్కర్ చెకింగ్ డివైజ్ పెడుతున్నామని, సామాన్యుడు కూడా తనిఖీ చేసుకోవచ్చన్నారు. సహజ మరణాలను కూడా లిక్కర్ మరణాలుగా చూపించి.. ప్రజలను భయాందోళనలకు గురిచేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ జే బ్రాండ్స్ పెట్టి నకిలీ మద్యంతో దోపిడీ చేశారని ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుంటే.. వైకాపా దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ మద్యం కేసులో నిందితుడు అద్దేపల్లి జనార్దనరావు జైల్లో ఉండగా.. జోగి రమేశ్ పేరు చెబుతాడని ఎలా తెలుసని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రశ్నించారు. జోగి రమేశ్ తన సొంత సామాజికవర్గం వారి దగ్గర డబ్బులు తీసుకుని షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పించాడని ఆరోపించారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, సీనియర్ నేత నెట్టెం రఘురాం తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## అఫ్గాన్‌కు స్నేహహస్తంలో దౌత్యనీతి

ప్రపంచం చాలా విస్తృతం అయిన ప్రాంతం. ఎవరితో అయినా మంచిగా ఉండడమే అవసరం. దౌత్యనీతి కూడా అంతే. ఫలానా వారి కూటమిలో ఉన్నాం కనుక ఇతరులతో సంబంధ బాధ్యవ్యాలు వద్దనుకునే రోజులు కావివి. ఎవరితో అయినా అంటే పొరుగుదేశాలతో సత్సంబంధాలు నెరపాల్సిందే. అఫ్గనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఆ దేశ విదేశాంగ మంత్రి అమీర్‌ఖాన్ ముత్తఖీ ఇటీవల భారత్ రావడం, ఆ దేశం కూడా సత్సంబంధాలు కోరుకోవడానికి సూచికగా చూడాలి. మనం ఇరుగు పొరుగుతో మంచిగా ఉండాలని చూడడంలో తప్పులేదు. పాక్‌తో కూడా స్నేహహస్తం చాచినా అందిపుచ్చుకోలేని దౌర్భాగ్యం పాక్ పాలకులది. వారు భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న క్రమంలో ఇటీవల ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ది చెప్పాం. అయినా దాని గుణం మారడం లేదు. ముఖ్యంగా తాలిబన్లకు పాక్‌తో గొడవలు ఉన్నాయి. మనతో ఎలాంటి గొడవ లేవు. ఈ క్రమంలో మనతో బంధం పటిష్టం చేసుకోవాలని, మన సాయం పొందాలని అఫ్గనిస్తాన్ కోరుకుంటోంది. దీనిని అంగీకరించడం ద్వారా పాక్‌కు చెక్ పెట్టే అవకాశం వచ్చింది. అఫ్గాన్‌తో స్నేహం వల్ల ప్రయోజనాలే తప్పనష్టం లేదని విదేశాంగ నిపుణులు కూడా చెబుతున్నారు. ఇదో రకంగా వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. అలాగే చైనా, అమెరికాలకు చెక్ పెట్టే అవకాశం కూడా ఉంది. నిజానికి ఏ దేశ దౌత్య నీతి అయినా దాని సొంత ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది. అన్ని దేశాలూ స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటాయి. రష్యాతో చమురు బేరంపై అమెరికా కక్షకట్టినా మనం పెద్దగా పట్టించుకోలేదు. సుంకాలు విధించినా మనం బెదరలేదు. ఇప్పుడు అమెరికాకు మెల్లగా తెలిసి వస్తోంది. భారత్ పవర్ ఏమిటో ట్రంప్ రుచి చూస్తున్నారు. ఈ క్రమంలో తాలిబాన్లతో చిగురిస్తున్న భారత మైత్రి కూడా అంతే. మనతో స్నేహం కోసం వచ్చిన వారిని కాదనలేం. అలాగే తాలిబన్ ప్రభుత్వాన్ని ఇప్పటికీ గుర్తించలేదు. ఓ రకంగా చెప్పాలంటే ఇదొక ఆసక్తికరమైన పరిణామంగానే చూడాలి. దీనిని కొందరు రాజకీయం చేస్తూ...తాలిబన్లతో జతకట్టడమేంటని విమర్శలు చేస్తున్నారు. ఇది వారి సంకుచిత ఆలోచనలను సూచిస్తుంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇలా వ్యవహరించడమేంటని దేశంలోని కొందరికి సహజంగా ఆశ్చర్యం కలిగించవచ్చు. కానీ విదేశాంగ విధానంలో ఇదో గొప్ప ముందడుగుగా చూడాలి. అఫ్గనిస్తాన్‌లోని తాలిబాన్లకు పాలనుభవం తక్కువ. మతఛాందసమే వారి ఎజెండా. అయితే దేశంలో ఇది సాగినా ప్రపంచంలో సాగదు. అందుకే వారు కూడా చెలిమి కోసం పరితపిస్తున్నారు. ఈ కారణంగానే వారు పాక్‌తో వైరం కారణంగా భారత్‌కు చేరువవుతున్నారు. అఫ్గానిస్తాన్ తాలిబాన్ల ప్రభుత్వాన్ని రష్యా మినహా భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఏవీ ఇప్పటి వరకు గుర్తించలేదు. అఫ్గానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి అమీర్‌ఖాన్ ముత్తఖీని మోదీ సర్కారు స్వాగతించడం మారుతోన్న దౌత్య సమీకరణాలకు సంకేతంగా చూడాలి. తాలిబాన్లు అనేవారిని సోవియట్ రష్యాకు వ్యతిరేకంగా పాక్,అ అమెరికా, ఇరాన్, ఇరాక్ లాంటి దేశాలు పెంచి పోషించాయి. అఫ్గానిస్తాన్‌లో సోవియట్ సేనలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలన్నీ కలిసికట్టుగా పాక్ సహకారంతో తాలిబాన్లను రూపొందించారు. వీరంతా తిరుగుబాటు చేసి ఆనాటి దేశ అధ్యక్షుడు నజీబుల్లాను పదవీచ్యుతిడిని చేసి ఉరితీసి చంపారు. తాలిబాన్లకు వ్యతిరేకంగా పోరాడిన అహ్మద్ షా మసూద్‌కు భారత్ అన్ని విధాలుగా సహాయమందించింది. తాలిబాన్ల మొదటి ప్రభుత్వం 1996-2001లో అఫ్గానిస్తాన్‌లో పాకిస్తాన్‌కు ఆడింది ఆటగా సాగింది. ఆ తర్వాత అమెరికా, నాటో దేశాల చేతుల్లో కీలు బొమ్మలు అయిన పాలకులు 2021 వరకు అఫ్గానిస్తాన్‌ను పరిపాలించినా తాలిబాన్లను నిర్మూలించలేకపోయారు. అమెరికా నిష్క్రమణ అనంతరం 2021లో అఫ్గానిస్తాన్‌లో మళ్లీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తాలిబాన్లు ఈ సారి పాక్ పాలకుల కనుసన్నలలో కాకుండా స్వతంత్రంగా బాహ్య ప్రపంచం వైపు చూడడం మొదలుపెట్టారు. పాకిస్తాన్‌తో విభేదిస్తూ తమ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్య మివ్వడం ప్రారంభించారు. దీనికితోడు వారి సరిహద్దు సమస్య తీవ్రంగా ఉంది. ఫక్తూన్ ప్రాంతం తమదని వారు బ్రిటిష్ కాలం నుంచే పోరాడుతున్నారు. ఓ రకంగా బ్రిటిష్ గీసిన సరిహద్దును అఫ్గాన్లు ఎప్పుడూ సమర్థించడం లేదు. అంగీకరించడం లేదు. దాయాది దేశానికి ఊపిరాడనివ్వకుండా చేస్తోన్న తాలిబాన్లతో భారత్ వ్యూహాత్మక స్నేహం మన దేశ ప్రయోజనాలు లక్ష్యంగా ఉన్ననడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్‌కు చెప్పుకోదగ్గ ఈ దౌత్య విజయం డోనాల్డ్ ట్రంప్ చేసిన గాయాల తర్వాత ఒక ఉపశమనంగా చూడాలి. గతంలో పాకిస్తాన్ చెప్పినట్లుగా తాలిబాన్ల అధినాయకుడు ముల్లా ఉమర్ నడుచుగా ఇప్పుడు అతని కుమారుడు, ప్రస్తుత రక్షణమంత్రి ముల్లా యాఖూబ్ మాత్రం భిన్నంగా నడుచుకుంటున్నాడు. అఫ్గానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశం కావడం పాకిస్తాన్‌ను కలవరపరిచిందనే చెప్పాలి. ఓవైపు అంతర్గత దాడులు, వేర్పాటు వాదులు విజృంభణ వంటి సమస్యలు ఎదుర్కొంటున్న పాక్ ఈ పరిణామాన్ని ఊహించలేదు. అమెరికాతో జతకట్టిన సంబరంలో భారత్‌కు పక్కలో బల్లెంగా మారాలని కలలు కంటున్న తరుణంలో ఇది ఓ కొత్త తలనొప్పి అని చెప్పక తప్పదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడిని పాకిస్తాన్ పేరు ప్రస్తావిస్తూ అఫ్గానిస్తాన్ మాత్రం నిర్ద్వంద్వంగా ఖండించింది. ఇది మాములు విషయం కాదు. భారత దౌత్యనీతికి విజయం. మొత్తంగా మనకు వ్యతిరేకంగా అమెరికా పాక్‌ను దువ్వడం, అఫ్గాన్ మనకు చేరువ కావడం అన్నది ప్రపంచంలో మారుతున్న సమీకరణాల కు సంకేతంగా చూడాలి. ఇందులో దేశ ప్రయోజనాలే తప్ప మరోటి ఎంతమాత్రం లేదు. అఫ్గాన్ ద్వారా మనం లబ్ది పొందే అవకాశం దక్కడంతో పాటు, పాక్‌కు చెక్ పెట్టేందుకు మరింత బలం చేకూరిందనే చెప్పాలి.

# నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా..




హైదరాబాద్,(నినాదం): జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఓ రకంగా ప్రత్యామ్నా య రాజకీయ వేదికగా జాగృతిని తీసుకుని వెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. అలాగే ఇది బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా చేస్తున్న దండయాత్రగానే చూడాలి.. ఈ సందర్భంగా బుధవారం యాత్రపై మీడియాతో కవిత మాట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటా మన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా కవిత మీడియా సమావేశంలో చెప్ప కొచ్చారు.

సామాజిక తెలంగాణ కోసం ఏంచేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు.తాము ఉన్నన్నిరోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురు వులన్నారు. పెద్ద ఎద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజలద గ్గరికి వెళ్ళి సమస్యల ంతెలుసుకుంటా మని కవిత అన్నారు.కేసీఆర్ ఫోటోలే కుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. 'నేను నా తొవ్వవెతుక్కుంటున్నా' అని అన్నారు. కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈసందర్భంగా గుర్తు చేశారు.జాగృతి పెట్టినప్పుడు జయ శంకర్ ఫోటో పెట్టామన్నారు.కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మాదారులు వేరే అయి నప్పు డు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయ త్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. జాగృతి మొదటి నుంచి స్వతం త్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరిం చారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకు న్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లాడానని అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. సామాజిక తెలంగాణ సాధిం చుకోలేక పోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నిం చారు. ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని మండిప డ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగంలేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నా యన్నారు. ప్రభు త్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిప క్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిప డ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శిం చారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు. 'పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు. రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ రాజకీయం ఏంటో? పార్టీ పెట్టాలో లేదో ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రజలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. ప్రజలే గురువులు. కాబట్టి ఏం చేయాలో వారినే అడుగుతా. కేసీఆర్‌కు మచ్చ రాకుండా ఉండాలనే ప్రయత్నం చేశాను. కానీ నన్ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దారులు వేసినప్పుడు ధైర్యం ఉండాలి. బనకచర్ల, గోదావరి జలాలు లాంటి అన్ని అంశాలను మాట్లాడుతాం. యూరియా నుండి బస్సుల దాకా అన్ని రంగాల్లో సమస్యలు ఉన్నాయి. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు' అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

**ప్రజల వద్దకే వెళ్లి వారినే అడుగుతా**
**ప్రజల్లో మమేకం కావడం ద్వారా దారివేస్తా**
**జాగృతి జనం బాట చేపట్టిన కవిత పోస్టర్ ఆవిష్కరణలో సంచలన విషయాలు వెల్లడి**

# మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

### డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రానికి ప్రయోజనాలు
### ఉమ్మడి కర్నూలు జిల్లా కూటమి నేతలతో బాబు టెలి కాన్ఫరెన్స్



**అమరావతి,(నినాదం):** ప్రధాని మోడీ ఒకరోజు పర్యటనను విజయవంతం చేయాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుని చ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దామ న్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నా యని తెలిపారు. ఏపీలో గురువారం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం టెలికాన్ఫ రెన్స్ నిర్వహించారు. మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో సీఎం మాట్లాడారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరుతోందని అన్నారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో నిన్న గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నా మని ఇది చారిత్రాత్మక నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు సీఎం. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తుచే శారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందన్నారు. గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధా న పాత్ర పోషించారని తెలిపారు. అధికారం లోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారన్నారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలి యన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని.. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని సీఎం పేర్కొన్నారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని వ్యాఖ్యలు చేశారు. పాలనా పరంగా అనేక తప్పులు చేశారని... వాటిని సరి చేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గొనే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజ యవంతం చేద్దామని పిలుపునిస్తున్నట్లు తెలిపా రు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుం బానికి రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని.. సీమ జిల్లాలు ఉద్యానవన పంటలకు కేంద్రంగా మారాయన్నారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతోందని అన్నారు ముఖ్యమంత్రి. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని ప్రకటించారు. తిరుపతి, శ్రీశైలం, గండి కోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా అంతా పనిచేయాలని సూచించారు. రేపు కూడా ప్రధాని రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. కర్నూలులో జీఎస్టీపై ప్రధాని సభకు సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. గ్రామ స్థాయి నుంచి మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రధాని మోదీ రాకతో శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్దశ రాబోతోందని చెప్పుకొచ్చారు. తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తామని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇక గూగుల్ సంస్థను ఏపీకి తేవటంలో సీఎం, మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు, నేతలు కొనియాడారు.

## ప్రపంచ ఆహార దినోత్సవం

ప్రపంచంలో అతిభయంకరమైనది,, ప్రమాదకరమైనది ఆకలి, ఆకలి చావులు ఉండొద్దు, ఆకలితో ఎవ్వరూ పస్తులుండొద్దు, ఆకలితో బాధపడే వారికి అవగాహన కలిపించేలా చర్యలను ప్రోత్సహించడం కోసం ఐక్యరాజ్యసమితి ఆహార,వ్యవసాయ సంస్థ 1979లో అక్టోబర్ 16ని ప్రపంచ ఆహార దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచ జనాభా ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉన్నందున, వ్యవసాయ ఉత్పత్తిని స్థిరంగా పెంచడానికి, ఆహా రనష్టాలు వ్యర్థాలను తగ్గించే విధంగా నిర్ణయాలు తీసుకుంటూ ఆకలి ,పోషకాహార లోపంతో బాధపడుతున్న వారందరికీ పోషకమైన ఆహారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసికోవడానికి కృషి చేయడానికి ప్రయత్నం చేస్తుంటాయి. ప్రతి ఏటా ఒక నిర్దిష్టమైన నినాదంతో ప్రణాళికలను సిద్ధం చేస్తూ ప్రజలలో అవగాహనా కలిపిస్తుంటారు. అందులో భాగంగా ఈ 2025వ సంవత్సరంకు గాను మెరుగైన ఆహారం మరియు మెరుగైన భవిష్యత్తు కోసం చేతులు కలిపి అనే నినాదంతో కోనసాగుతుంది, ఎవ్వరు ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని ప్రణాళికలు సిద్ధం చేసినా ప్రజలలో మార్పు రానంతవరకు నిరుపయోగమే అవుతాయి. ఆహారం విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పద్ధ తులు, భవిష్యత్తులో సంభవించే పరిస్థితులను చిన్నా రులకు విద్యాభ్యాసంలోనే ఒక భాగంగా చేర్చి బోధిస్తే ఆకలి, ఆహారం పట్ల పూర్తి అవగాహనా వస్తుంది. ఆహారం మనిషి మనుగడకు జీవనాడి, అలాంటి ఆహారం పట్ల శ్రద్ధ వహించడం, ఆహారం కోసం నీరును ఆదాచేయడం, ప్రతిఒక్కరు చేయాల్సిన బాధ్యత. సురక్షితమైన, పోషకమైన మరియు సాంస్కృతికంగా తగిన ఆహారాన్ని పొందాలంటే ఖచ్చితమైన ఆహార భద్రత అవసరమనే వాస్తవాన్ని గుర్తెరగాలి. ఆరోగ్య కరమైన ఆహారం, ఆరోగ్యకరమైన జీవనం, ఆరోగ్యకరమైన భవిష్యత్తు, ఆహారాన్ని ఇతరులతో పంచుకోండి, వారి ప్రాణాలను కాపాడండి. ఆహారం పట్ల ఆలోచన, ఆచరణ రేపటి ఆహార భద్రతకు పునాది.



**డాక్టర్. వై. సంజీవ కుమార్,**
**ఫౌండర్, ప్రెసిడెంట్,**
**స్కై ఫౌండేషన్,**
**9393613555,**

# ప్రపంచం సరసన భారత అంతరిక్ష రంగం



భారత అంతరిక్ష రంగం ప్రపంచ అంతరిక్ష రంగంతో పోటీ పడుతూ ఉంది . భారత్లోని ఉపగ్రహాలు 1975 నుండి జూన్ 23 2017 వరకు వివిధ అవసరాల కోసం భారత్ 99 ఉపగ్రహాలను ప్రయోగించింది. తొలినాలలో అమెరికా రష్యా యూరోపియన్ దేశాల అంతరిక్ష కేంద్రాలపై ఆధారపడిన ప్రస్తుతం సాధ్యమైనంతలో స్వదేశీయంగా తయారు చేసుకొని ప్రయోగిస్తున్నారు. భారత అంతరిక్ష కార్యక్రమాలకు ఉపగ్రహ ప్రయోగాలకు భారత అంతరిక్ష కేంద్రం ప్రధాన భూమిక పోషిస్తుంది. నేటి వరకు భారతదేశ వివిధ అవసరాల కోసం ప్రయోగించిన ఉపగ్రహాలను భారత భూ పరిశీలన ఉపగ్రహాలు రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాలు భారత సమాచార ఉపగ్రహాలు మార్గ నిర్దేశిక ఉపగ్రహాలు ఉన్నాయి.


1: భూ పరిశీలన ఉపగ్రహాలు భారతదేశంలో రిమోట్ సెన్సింగ్ వ్యవస్థ యొక్క అవసరం దేశాభివృద్ధికి ఎంతగానో అవసరం అని భావించి స్వదేశీయంగానే ఈ వ్యవస్థ అభివృద్ధికి తగిన వ్యవస్థలు నడుంబిగించాయి. వ్యవసాయం నీటి వనరుల యాజమాన్యం అటవీ యాజమాన్యం పర్యావరణ విభాగాలు భూగర్భ శాస్త్రం వాటర్ షెడ్ల నిర్వహణ సముద్రాల్లోని మత్స్య సంపద తీరప్రాంత నిర్వహణ మొదలైన వాటిలో రిమోట్ సెన్సింగ్ వ్యవస్థలోని ఉపగ్రహాల నుంచి అందించబడ్డాయి. 1979బి 1981 లలో ప్రయోగించిన భాస్కరబి1 భాస్కరబి2ఉపగ్రహాల సేవలలో ఇండియన్ రిమోట్ సెన్సింగ్ ఒక విశిష్టమైన సేవలను అందించింది. రిమోట్ సెన్సింగ్ దత్తాంశ సేకరణ సర్వీసులకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడానికి అంతరిక్ష విభాగం ఆధ్వర్యంలో జాతీయ సహజ వనరుల నిర్వహణ సంస్థ నేషనల్ నేషనల్ రిసర్చ్ మేనేజ్మెంట్ సిస్టం ఏర్పాటు చేశారు. హై రిజల్యూషన్ తో పనిచేసే ఉపగ్రహాల నుంచి సేకరించే దత్తాంశం ఆధారంగా పట్టణాభివృద్ధి మౌలిక వస్తువుల కల్పన వంటి భారీ రంగాల్లో అవసరమైన మ్యాపింగ్ ప్రక్రియను నిర్వర్తిస్తూ సరైన నిర్ణయాలను తీసుకునే అవకాశం ఉంటుంది. సుమారు 14 ఉపగ్రహాలను వినియోగించే ఈ వ్యవస్థ నుంచి సేకరించిన దత్తాంశం ప్రపంచంలోనే పలు దేశాలు సైతం దేశాల అభివృద్ధికి వినియోగించుకోవడం గమనార్హం. 1988 నుండి 10 కి వచ్చిన భారత్‌కి రిమోట్ సెన్సింగ్ వ్యవస్థ మార్చి 17, 2013 నాటికి రచితోత్సవాలను కూడా విజయవంతంగా పూర్తి చేసుకుంది.

**రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాల ప్రయోగ చరిత్ర:**
ప్రారంభంలో ప్రయోగించిన రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాలు మొదటి శ్రేణిలోనివి వీటిని వన్ ఏ, వన్ బి, వన్ సి,వన్ డి, అని అంటారు. తర్వాత ప్రయోగించిన ఉపగ్రహాలను వాటి సేవల ఆధారంగా కూడా పిలుస్తారు. ఉదాహరణకు ఓషన్ సార్ట్ మెట్సాట్ మొదలైనవి. భారత అంతరిక్ష కార్యక్రమాల ఆశయాన్ని నెరవేర్చే క్రమంలో ఇస్రోకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ తోడ్పాటును అందిస్తుంది. భూ పరిశీలన కార్యక్రమాల్లో ప్రకృతి విపత్తుల నియంత్రణ పునరావా సహ కార్యక్రమాల్లో ఈ సంస్థ సేవలు మిక్కిలి ఉపయుక్తమైనవి.ఈ క్రమంలోని ఎన్ఆర్ఎస్సీకి బాలానగర్ షాద్నగర్ జీడిమెట్లలో ఏర్పాటైన పలు విభాగాలు క్యాంపస్‌లు తగిన విధంగా సహాయపడుతున్నాయి. షాద్నగర్ లోని ఉపగ్రహాల సమాచారాన్ని సేకరించినందుకు ఎర్త్ స్టేషన్లో నెలకొల్పారు. ఏరియల్ సమాచార సేకరణ సమాచారాన్ని ప్రాసెస్ చేయడం జీడిమెట్లలో ఉన్న ఎన్నారైస్ విధి. ఈ విధంగా సేకరించిన సమాచారాన్ని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ సంస్థలకు అందించేందుకు దేశవ్యాప్తంగా ఐదు ప్రాంతీయ రిమోట్ సెన్సింగ్ కేంద్రాలు ఉన్నాయి. అవి డెహ్రాడూల్ బెంగళూరు నాగపూర్ ఖరగ్పూర్ ఏర్పాటు అయ్యాయి. రిమోట్ సెన్సింగ్ వాతావరణ పరిశీలన ఉపగ్రహాలు అందించే సమాచారాన్ని జాతీయ సహజ వనరుల నిర్వహణ కేంద్రం ఎన్ఎన్ఆర్ఎంఎస్‌కు తన కార్యకలాపాల నిర్వహణలో వినియోగించుకుంటుంది. 2016 నుండి 2015 నాటికి 14 రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాలు తమ సేవలను అందిస్తుండగా ప్రపంచవ్యాప్తంగా లభించే రిమోట్ సెన్సింగ్ సమాచారాన్ని అందుకొచ్చుకోవడానికి అంతర్జాతీయ గ్రౌండ్ స్టేషన్లతో ఆండ్ ట్రిక్స్ కార్పొరేషన్ వాణిజ్య ఒప్పందాన్నీ కూడా కుదుర్చుకుంది.

**ఇండియా ఇతర అంతరిక్ష కార్యక్రమం చంద్రయాన్ బి1.**
**చంద్రయాన్ బి1.:**
భారతదేశపు మొదటి చంద్రయాత్రగా పరిగణించవచ్చు. ఇస్రో చంద్రయాన్ వన్ అక్టోబర్ 1, 2008లో ప్రయోగించగా ఈ కార్యక్రమం ఆగస్టు 2009 వరకు కొనసాగింది. దీనిలో భాగంగా ఒక యూనినార్ ఆర్బిటర్ను ఒక ఇంపాక్టర్ను ప్రయోగించారు. దీని జీవితకాలం రెండు సంవత్సరాలు.

2. నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి పిఎస్ఎల్వీ సి 11 వాహక నాక ద్వారా చంద్రయాన్ వన్ ప్రయోగించారు. 2008 అక్టోబర్ 22న ఈ ప్రయోగం మొదలు కాగా తొలిసారిగా శక్తివంతమైన పిఎస్ఎల్వీ ఎక్సెల్ రకాని వినియోగించారు. పిఎస్ఎల్వీకి ఇది ఉపయుక్తంగా 14వ ప్రయోగం ఈ ప్రయోగం. భారత అంతరిక్ష ప్రయోగంలో మరో భారీ ముందడుగుగా చెప్పుకోవచ్చు. దీని ద్వారా చంద్రుని పరిశోధనలో స్వదేశీ టెక్నాలజీని భారత్ వినియోగించుకుంటుంది. 2008 నవంబర్ 8 ఇది చంద్రుని కక్షలోకి ప్రవేశపెట్టబడింది. చంద్రయాన్ వన్‌లో అమర్చిన మూన్ ఇంపాక్ట్ ప్రోబ్ అనే పేలోడు నవంబర్ 14, 2008న చంద్రుని దక్షిణ ధ్రువం వద్ద దిగింది. దీంతో యూనియన్ అమెరికా జపాన్ తర్వాత చంద్రుని మీద జెండాను ఎగరవేసిన నాలుగో దేశంగా భారత్ గొప్ప కీర్తి పతాకానికి ఎక్కింది. చంద్రుని ఉపరితలంపై ఉన్న మట్టిని పరిశీలించి నీటి జాడను పసిగట్టేందుకు ఈ ప్రోగ్రాం అనే బిలం చంద్రునిపై దిగింది. ఈ ప్రయోగానికి 3.86 బిలియన్ల రూపాయలు ఖర్చు అయ్యింది. ప్రయోగ సమయంలో దీని బరువు 1380 కిలోలు చంద్రుని కక్షలోకి దీని బరువు 675 కిలోలు.

**చంద్రయాన్ బి1 కు వరించిన అవార్డులు:**
2009 సంవత్సరాలను గాను అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రోనాటిక్స్ వారి స్పేస్ అవార్డును గెలుచుకుంది. 2008 సంవత్సరానికి ఇంటర్నేషనల్ ఎక్స్ప్లొరేషన్ వర్కింగ్ గ్రూప్ వారిచే ఇంటర్నేషనల్ కోపరేషన్ అవార్డును అందుకుంది. అమెరికాలోని నేషనల్ స్పేస్ సొసైటీ వారి స్పేస్ పైనియర్ అవార్డును 2009 గాను చంద్రయాన్ వన్ గెలుచుకుంది. చంద్రయాన్ వన్ అందించిన విజయాలు సాధించిన అవార్డుల స్ఫూర్తితో 2016బి 2017 మధ్యలో మంగల్ యాన్ బి2 అంటూ ప్రయోగానికి సిద్ధమైంది. కొన్ని పరికరాలను రష్యా అందించాల్సి ఉండగా ఆలస్యం కావడంతో భారత్ స్వదేశీయంగానే తయారు చేసుకోగలుగుతుంది. అంతరిక్ష రంగానికి మిస్సైల్స్ రంగానికి దేశానికి గొప్ప సేవ చేసిన అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలను రక్షణ నిపుణులను తయారు చేసినప్పుడే మనం అతనికి ఇచ్చే గొప్ప నివాళి.



**పందిరి శ్రీనివాసులు. ఎం ఏ ( జాగ్రఫీ),**
**బీఈడీ, ఎంసీజే ( జర్నలిజం),**
**పిజిడిసిజె (జర్నలిజం), (ఉస్మానియా యూనివర్సిటీ).**

## మిస్టర్ ఆసియా బిరుదు పొందిన
# తొలి తెలుగు వాడు దండమూడి
### దండమూడి రాజగోపాలరావు జయంతి



దండమూడి రాజగోపాలరావు (అక్టోబరు 16, 1916 – ఆగష్టు 6, 1981) భారత దేశ వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారుడు. అసమాన బలశాలి, అసాధారణ శక్తి సంపన్నుడు. వెయిట్ లిఫ్టింగ్‌లో ఆయన 'ఆంధ్రభీమ, ఇండియన్ టార్జాన్', ఇండియన్ హెర్క్యులస్, జాయింట్ ఆఫ్ ఇండియన్ బిరుదులను పొందారు. శరీర సౌష్టవ పోటీలో మిస్టర్ ఆసియా బిరుదును పొందిన తొలి ఆంధ్రుడే కాక తొలి భారతీయుడు. కృష్ణా జిల్లా ఉయ్యూరు సమీపంలోని గండిగుంటలో 1916 అక్టోబర్ 14న రైతు కుటుంబంలో జన్మించిన ఆయన కోడి రామ్మూర్తి నాయుని స్ఫూర్తితో బరువులు ఎత్తడంపై ఆసక్తి కలిగి, పెదపారుపూడి మండలం వానపాములలో వెయిట్‌లిఫ్టింగ్ సాధన ప్రారంభించారు.

1938లో తొలిసారిగా పోటీల్లో పాల్గొని జిల్లా వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ 1940లో మొదటిసారిగా రాష్ట్రస్థాయిలో చాంపియన్‌గా గెలుపొందారు. 1943 లండన్ ఒలింపిక్స్ ఆదిగా ... మూడు పర్యాయాలు దేశం పక్షాన విశ్వ క్రీడలకు ప్రాతినిధ్యం వహించారు. 1945లో జాతీయ స్థాయిలో 320 పౌండ్ల బరువు ఎత్తి విజేతగా నిలిచారు. 1948లో కోల్‌కతా వేదికగా జరిగిన ఆసియా బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొని... 'మిస్టర్ ఆసియా'గా గుర్తింపు పొందిన తొలి భారతీయుడు, అదీ తెలుగు వారు కావడం విశేషం. అలా 1948లో జరిగిన కామన్‌వెల్త్ పోటీల్లో పాల్గొన్న తొలి ఆంధ్రుడుగా నిలిచారు. 1945 నుంచి 1958 వరకు 13 ఏళ్లపాటు జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌గా గెలుపొందుతూ వచ్చారు.

ఆయన 1951లో ఢిల్లీలో జరిగిన ప్రథమ ఆసియా క్రీడోత్సవాలలో వెయిట్ లిఫ్టింగ్ పురుషుల సూపర్ హెవీ వెయిట్ (o105 కేజీలు) వర్గములో కాంస్య పతకాన్ని గెలుచు కున్నారు. రాజగోపాలరావు అనేక రాష్ట్రాలు, దేశాలలో ప్రదర్శనలిచ్చారు. తెలుగు రంగస్థల, సినిమా నటుడుగా 1963లో విడుదలైన నర్తనశాల సినిమాలోనూ, 1965లో విడుదలైన వీరాభిమన్యు సినిమాలోనూ, భీముని పాత్ర సమర్థ వంతంగా పోషించారు.

రాష్ట్ర ఒలింపిక్ సంఘం వ్యవస్థాపకుడిగా, వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్‌కు చాలా ఏళ్లపాటు ఉపాధ్యక్షుడిగా కొనసాగారు. విజయవాడలో సొంతంగా వ్యాయామశాల నెలకొల్పారు. రాష్ట్ర వ్యాప్తంగా జిమ్‌ల ఏర్పాటుకు కృషి చేశారు. విజయవాడ మహాత్మాగాంధీ రోడ్డులో స్థలం విరాళంగా ఇచ్చి... ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కారకులయ్యారు. ఆయన పేరు మీద ఉన్న ఇండోర్ క్రీడా ప్రాంగణానికి "దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం" అని నామకరణం చేశారు. దాన్ని నాట రాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య ప్రారంభించారు. రాజగోపాలరావు 1981, ఆగష్టు 6న మరణించారు.





# అలనాటి గాయనిరావు బాలసరస్వతి దేవి అస్తమయం

### అనేక చిత్రాల్లో పాటలు పాడిన ఘనత ఆమెది

**హైదరాబాద్,(నినాదం):**అలనాటి గాయని రావు బాలసరస్వతి దేవి (97) అనారోగ్యంతో హైదరాబాద్ మణికొండలోని స్వగృహంలో బుధవారం ఉదయం 8 గంటలకు తుదిశ్వాస విడిచారు. 1928 ఆగస్ట్ 29న జన్మించిన రావు బాలసరస్వతి గొంతు ఆకాశవాణి సంగీత కార్యక్రమాలతో తెలుగు వారికి సుపరిచితం. ఆకాశవాణి కార్యక్రమంతో తెలుగు వారికి పరిచయమయ్యారు. 'సతీ అనసూయ' చిత్రంలో తొలి పాటను ఆలపించారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీతో పాటు పలు భాషల్లో 2000కు పైగా పాటలు పాడారు. బాల సరస్వతి అసలు పేరు సరస్వతిదేవి.



చిన్నప్పటి నుంచే పాటలు పాడడంతో అందరూ ఆమెను బాలసరస్వతి అని పిలిచారు. దీంతో ఆమెకు బాలసరస్వతిగా గుర్తింపు వచ్చింది. 'సతీఅనసూయ ధ్రువవిజయం' అనే చిన్నపిల్లలు నటించిన సినిమాలో గంగ పాత్రలో బాల సరస్వతి కనిపించారు. తల్లిదండ్రులకు ఇష్టం లేకపోవడంతో పాటు నటనపై ఆసక్తి లేకపోవడంతో ఆ తర్వాత అవకాశాలు వదులుకున్నారు. సినిమాలలో తొలి నేపథ్య గాయనిగానూ ఆమె ఎంతో పేరు తెచ్చుకున్నారు. 'స్వప్నసుందరి, పిచ్చిపుల్లయ్య, పెళ్ళిసందడి, శాంతి, షావుకారు, దేవదాసు, లైలా మజ్ను, భాగ్యలక్ష్మి, మంచి మనసుకు మంచి రోజులు' తదితర చిత్రాల్లో ఘంటసాల, ఏ.ఎం.రాజా, సౌందర్‌రాజన్, పిఠాపురం నాగేశ్వరరావు, జిక్కి, ఏ.పి. కోమల లాంటి వారితో కలిసి ఆమె పాటలు పాడారు. రావు బాల సరస్వతి అసలు పేరు సరస్వతి. తల్లి తండ్రుల పేర్లు విశాలాక్షి, కావేటి పార్థసారథి. ఆమె తండ్రి గాయకులు, ప్రధానంగా వీణ, సితారు వాయించేవారు. చెన్నై లో కొంత కాలం ఉండి అనంతరం గుంటూరుకి మారారు. ఆలకూరు సుబ్బయ్య వద్ద బాల సరస్వతి 1939లో కర్ణాటక సంగీతం మూడు సంవత్సరాలు అభ్యసించారు. ఆపైన బాల సరస్వతిని ఆమె తండ్రి ముంబై తీసుకెళ్ళి, హిందుస్థానీ సంగీత ప్రముఖులైన ఖేల్కర్, సినీ సంగీత దర్శకులు వసంత్ దేశాయ్ వద్ద అభ్యాసం చేయించారు. అలానే మద్రాసులో పిచ్చుమణి అయ్యర్ దగ్గర ఆమె వీణ నేర్చుకున్నారు. సి. పుల్లయ్య దర్శకత్వం వహించిన 'సతీ అనసూయ'లో రావు బాలసరస్వతి గంగ వేషం వేశారు. ఆ యూనిట్ లో ఆమె చిన్నపిల్ల. దానికి ఆకుల నరసింహారావు సంగీత దర్శకులు. చిన్నప్పుడు పాటలు పాడటానికి వెళ్ళినప్పుడు ఆమెను బేబీ సరస్వతి అని పిలిచేవారు. ఆ తర్వాత బాల సరస్వతి అనడం మొదలు పెట్టారు. అదే చివరకు ఆమె పేరు అయిపోయింది. బాల సరస్వతి సుమారు 12 సినిమాలలో బాల నటిగా కనిపించారు. 1943లో ప్లే బ్యాక్ కొత్తగా వచ్చింది. దానికి ముందు ఎవరి పాటలు వారే పాడుకునే వారు. ఆ సమయంలో భాగ్యలక్ష్మి సినిమాకు మొట్టమొదటగా ప్లే బ్యాక్ పాడారు బాల సరస్వతి. పెద్దాయక ఆమె తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషా చిత్రాలలో పాటలు పాడారు. ముఖ్యంగా శ్రీశ్రీ, ఆరుద్ర, కొసరాజు, కృష్ణశాస్త్రి రాసిన పాటలను ఆమె ఎక్కువగా పాడారు. కోలంక జమీందారీకి చెందిన రాజారావు ప్రద్యుమ్న కృష్ణ మహీపతి సూర్యారావు ఆమెను 1944లో వివాహమాడారు. జమీందారీ కట్టుబాట్ల వల్ల, నటిగా సినిమాల్లో పాల్గొనడం తగ్గించారు. రాను రాను సినీ నేపథ్య గాయనిగా ఎన్నో అవకాశాలు వచ్చినా వదులుకోవాల్సి వచ్చింది. అయితే ఆమె ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో ఎన్నో లలిత గీతాలు ఆలపించారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ మొదలైన దక్షిణ భారత భాషల్లో సైతం ఎన్నో పాటలు పాడారు. 1974లో విజయనిర్మల దర్శకత్వం వహించిన 'సంఘం చెక్కిన శిల్పాలు' చిత్రంలో ఆమె పాట పాడారు. అదే సమయంలో సి. నారాయణరెడ్డి రాసిన మీరా భజన్స్ నూ గానం చేశారు. అష్టపదులు, తరంగాలు, జావళీలు, తెలుగు మీరా భజనలు, లలిత గీతాలను సాలూరి హనుమంతరావు, సాలూరి రాజేశ్వర రావు, రమేష్ నాయుడు, బాలాంత్రపు రజనీకాంత రావు, పెండ్యాల నాగేశ్వర రావు మొదలైన ప్రముఖ సంగీత కర్తల నిర్దేశకత్వరలో ఆమె పాడగా, ఆకాశవాణిలో అవి ప్రసారమయ్యాయి. సాలూరి రాజేశ్వరరావు తో పాడిన ప్రైవేటు గీతాల ఆల్బమ్స్ బాగా ప్రాచుర్యం పొందాయి. రావు బాలసరస్వతికి ఎన్నో ప్రతిష్ఠాత్మక అవార్డులు వచ్చాయి. రామినేని ఫౌండేషన్, అజో విభో కందాళం ఫౌండేషన్, పాలగుమ్మి విశ్వనాథం స్మారక పురస్కారం ఇలా అనేక అవార్డులు లభించాయి.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి జానపద కళారూపాల పాత్ర

# ఎంతో కీలకం

**హెచ్‌సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు**

**జానపద కళారూపాలు, జాతి కళాతృష్ణకు, సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం**

**హెచ్‌సియు తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ పి. విజయ్ కుమార్**







**హైదరాబాద్, (నినాదం):**జానపద కళారూపాలను సమకాలీన అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటే, వాటి ప్రభావం ఎంత కీలకమో తెలియాలంటే, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ఆ కళలు చూపిన ప్రభావం ప్రత్యక్షంగా కనిపిస్తుందని హెచ్‌సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. బాబు జగ్జీవన్ రామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) నారాయణగూడ, హైదరాబాద్, తెలుగు విభాగం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు సిపి బ్రౌన్ అకాడమీ సంయుక్త నిర్వహణలో బుధవారం నాడు (15 అక్టోబర్ 2025) "తెలంగాణ జానపద కళల పునరజ్జీవనం- సమాలోచనం " పేరుతో ఒకరోజు అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ప్రారంభోత్సవ సమావేశంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు సినిమాలు సీరియల్స్‌లలో చైతన్యవంతమైన రచయితలు, కళాకారులు ఉన్నప్పుడు, తెలంగాణ కళారూపాలను కూడా సందర్భోచితంగా చిత్రిస్తున్నా రని పేర్కొన్నారు. మరొక ఆత్మీయ అతిథి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ పి. విజయ్ కుమార్ మాట్లాడుతూ జానపద కళారూపాలు, జాతి కళాతృష్ణకు, సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనాలని, ఇవి మరుగున పడిపోవడం అంటే మన సాంస్కృతిక మూలాలు, చారిత్రిక వికాసం కనుమరుగవటమే అని ప్రస్తావించారు. కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ మడుగు విజయ్ కుమార్ అధ్యక్షత వహిస్తూ విద్యార్థులకు జానపద కళారూపాలు, కళాకారులను పరిచయం చేసే దృష్టితో సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. ప్రారంభ సమావేశంలో, ప్రముఖ జానపద సాహితీవేత్త ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి కీలకోపన్యాసంలో ఆదిమ సమాజం నుంచి ఆధునిక సమాజం వరకు జానపద కళల అభివృద్ధిని వివరించారు. ఆధునిక కాలంలో ఆదరణలేక ఈ కళలు అంతరిస్తున్నాయన్నారు. ఆ కళల పునర్జీవనానికి ఈ సదస్సు కొత్త ఆలోచనలను కలిగిస్తుందని ఆశాభావాని వ్యక్తం చేశారు. ద్రావిడ విశ్వవిద్యాలయం పూర్వ పీఠాధిపతి ఆచార్య పులికొండ సుబ్బాచారి మాట్లాడుతూ జానపద కళారూపాలు సజీవంగా ఉండాలంటే వాటిని కళాకారులను పోషించేవారు ఉండాలని చెప్పారు. కాళోజీ పురస్కార గ్రహీత, ప్రజా వాగ్గేయ కారుడు జయరాజు, ప్రకాశిక త్రైమాసిక పత్రిక ప్రధాన సంపాద కులు ఆచార్య కొవ్వలి గోపాలకృష్ణ జానపద కళారూపాలు అరవైకి పైగా ఉన్నా, కొన్ని కళారూపాలు మాత్రమే మనుగడలో కనిపిస్తున్నాయనీ, అన్నీ కళారూపాలకు ప్రభుత్వ ప్రభుత్వం ఇతర సంస్థల ప్రోత్సాహం అవసరమని ఆయన చెప్పారు. కళాశాల విద్య సంయుక్త సంచాలకులు, ఆచార్య పి బాల భాస్కర్ మాట్లాడుతూ కళ కళారూపాలను కాపాడుకోవాల్సిన బాధ్యతను తెలిపే ఇలాంటి సదస్సులను నిర్వహించవల సిన అవసరం ఉందని దాని ద్వారా మన సంస్కృతిని కాపాడుకోవచ్చునని అన్నారు. అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ ఆచార్య రాజేంద్రప్రసాద్, ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు, ఆచార్య సాగి కమలాకర శర్మ, జర్మనీ నుండి డాక్టర్ తొట్టెంపూడి శ్రీ గణేష్, జడ్చర్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సుకన్య, సదస్సు సమన్వయకర్త, తెలుగు శాఖ అధ్యక్షులు,డా. రాపోలు శ్రీనివాస్, సదస్సు ఉపసంచాలకులు, డాక్టర్ ఎన్ దీపిక, సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.వి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. తర్వాత జరిగిన వివిధ సమావేశాలలో ఉభయ రాష్ట్రాల్లోని ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకులు, అధిక సంఖ్యలో పాల్గొని పత్ర సమర్పణలు చేశారు.

# ఆయారే తీజ్...

- గిరిజన సంస్కృతికి ప్రతీక
- లంబాడీ తండాల్లో తీజ్ సందడి
- బతుకమ్మ తరహాలోనే పండుగ
- ఆటపాటల్లో యువతులు
- తండాల్లో తీజ్ ఉత్సవాలు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** 'కన్నాయిలోలరా నాయక్ బాపు హుస్సురా.. బేటికి తీజ్ బొరాయేరో.. బేటికి అస్సయిస్స లీదిరో నాయక్ బాపు హుస్సురా..' అంటూ మొదటి పాటతో మొదలయ్యే తీజ్ పండుగ తొమ్మిది రోజుల పాటు కన్నుల పండువగా సాగుతుంది. మంగళవారం నాడు ప్రారంభమయ్యే ఉత్సవాలతో లంబాడీ తండాలు సందడిగా మారుతాయి. గిరిజన సంస్కృతికి ప్రతీకగా జరుపుకునే ఈ వేడుకలు లంబాడి యువతుల ఆట పాటలతో హోరెత్తుతాయి. లంబాడీలు ఈ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఉత్సవాల్లో ఆడపిల్లలే ప్రధాన పాత్రధారులుగా ఉంటారు. ఆడపిల్లలు మంచి వరుడితో పెండ్లి జరగాలనీ, వానలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలనీ, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలనీ కోరుకుంటూ తొమ్మిది రోజులపాటు ఉత్సాహంగా పండుగ చేసుకుంటారు.

**తెలంగాణలో బతుకమ్మ తరహాలోనే..!**

తెలంగాణలో బతుకమ్మ పండుగ తరహాలోనే తీజ్ సంబురాలు తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. వెదురు బుట్టల్లో గోధుమ నారు పెంచి, తొమ్మిది రోజులపాటు పెండ్లి కాని ఆడపిల్లలు ఉపవాసం ఉండి, ఒక్కపూట ఆకు కూర(భాజ్జి)తో జొన్నరొట్టె, చప్పిడి ఆహారం తీసుకుని భక్తిశ్రద్ధలతో యువతులు తీజ్ ఆడుతారు.

**ఇది నేపథ్యం..!**

పూర్వం మహారాష్ట్రలోని పోరియాగఢ్ ప్రాంతంలో దండీమేరమా( దేవత) ఉండేదనీ, ఆ ప్రాంతంలో పశువులు కాసే సేవాభాయా ( దేవుడు) రూపం చూసి దండీమేరమా ఆకర్షితురాలై తన ప్రేమను తెలిపేందుకు గోదుమ మొలకలతో కూడిన తీజ్ పోసి జెండా కట్టీ, ఆడపిల్లలతో కలిసి తన ఇష్టాన్ని వ్యక్తం చేసినా అంగీకరించక తన పని తాను చేసుకుని పోయేవాడనీ, ఇలా ఇద్దరు పవిత్రంగా ఉండడం వల్లే తమ ఆరాధ్య దేవుళ్ళు అయ్యారనీ లంబాడీ గిరిజన పెద్దలు చెబుతున్నా రు. దండిమే రామా, సేవాభాయా తమ ఇలవేల్పుగా చేసుకుని పూజలు చేస్తున్నారు. ఇలా ప్రేమను పొందేందుకు దండీమేరమా చేసినట్లుగానే గిరిజన ఆడపిల్లలు తీజ్ పండుగ నిర్వహిస్తున్నారు. గుణవంతుడు, రూప వంతుడు భర్తగా రావాలని కోరుతూ సంబురాలు చేసుకుంటున్నారు.



**తీజ్ ఇలా మొదలు..!**

వర్షాకాలం ప్రారంభంలో ఆషాఢ మాసంలో కొన్ని ప్రాంతాల వారు, దసరా, దీపావళి మధ్యకాలంలో మరికొన్ని ప్రాంతాల తండాలు (సీత్లా భవానీ) దాటుడు పండుగ అనంతరం పండుగ జరుపుకుంటారు. పెళ్లికాని యువతులు తండాలోని నాయక్ (తండా పెద్ద) ఇంటికి పాటలు పాడుతూ వెళతారు. 'కన్నాయిలోలరా నాయక్ బాపు హుస్సురా.. బేటికి తీజ్ బొరాయేరో.. బేటికి అస్సయిస్స లీదిరో నాయక్ బాపు హుస్సురా..' మా తండా నాయకుడు మంచివాడు.. ఆడపిల్లలను దీవిస్తాడు.. మా పుణ్యాలు తీసుకుంటాడు.. అనే పాట పాడుతూ నాయక్ ఇంటికి చేరుకుంటారు. నాయక్ వారి కోరిక మన్నించి తీజ్ మొదలుపెట్టాలని ఆజ్ఞాపిస్తాడు. ఇలా మొదలైన తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు ఉత్సాహంగా సాగుతాయి.

**తొమ్మిది రోజులు సంబురాలు..!**

మంగళవారం నుంచి మొదలయ్యే తీజ్ వేడుకలు గురువారం వరకు కొనసాగుతాయి. ప్రతి తండాలో వారి వీలును బట్టి వారాలు కలిసే విధంగా తీజ్ ఉత్సవాలను ప్రారంభిస్తారు. తొలి రోజు సాయంత్రం తండాలోని పెళ్లి కాని ఆడపిల్లలు గోధుమలను సేకరించి తండా నాయకుడి ఇంటి వద్ద గోధుమలను నానబెడుతారు. మరుసటి రోజు వెదురు బుట్టలను తయారు చేసుకుని ఒకతాటిపై వరుస క్రమంలో వెదురు బుట్టలను కట్టి అందులో నానబెట్టిన గోదుమాలను చల్లుతారు. తర్వాత చెరువు నుంచి బిందెలతో నీళ్ళు తెచ్చి పోస్తారు. ఇక్కన్నుంచి తొమ్మిది రోజుల పాటు వాటిని ఎంతో పవిత్రంగా కాపాడుతారు. రోజుకు మూడు సార్లు స్నానం చేసి ఉపవాసం ఉండి నీళ్లు తెచ్చి పోస్తూ పెంచుతారు. ఏడో రోజుఆడపిల్లలు శనిగలు నానబెట్టి సమీపంలోని రేగు చెట్లకు కాసిన పండ్లకు కుచ్చేందుకు వెళ్లుతారు. ఈ క్రమంలో ఆడపిల్లలను వరుసైన యువకులు వారి వెంట వెళ్లి శనిగెలను రేగుపండ్లకు గుచ్చకుండా అంతరాయం కలిగిస్తారు. వారు కొంత సేపు సరదాగా ఆడుతారు. ఎనిమిదో రోజు ఆడపిల్లలు చెరువు నుంచి ఎర్రమట్టి తీసుకువచ్చి మట్టితో మనిషి ప్రతి రూపాలు( దండీ మేరామా, సేవాభాయా ప్రతి రూపాలు) తయారుచేస్తారు. వాటిని గణ్గోర్గా పిలుస్తారు. సంప్రదాయ దుస్తులు వేసి అందంగా ముస్తాబు చేస్తారు. ఆట పాటలతో నృత్యాలు చేస్తూ గడుపుతారు. తొమ్మిదో రోజున బతుకమ్మ తరహాలో డప్పు చప్పుళ్ల మధ్య సమీప చెరువులో నిమజ్జనం చేస్తారు.

**తండాల్లో తీజ్ సందడి..!**

జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని తదితర లంబాడీ తండాల్లో దసరా, దీపావళి మధ్య కాలంలో తీజ్ ఉత్సవాలు జరుగుతాయి. అయితే కొన్ని ప్రాంతాల్లోని తండాల్లో ఆషాఢ మాసంలో ఉత్సవాలు జరుపుకుంటారు. కానీ జిల్లాలో మాత్రం దసరా, దీపావళి మధ్య కాలంలో ఎందుకు జరుపుకుంటారంటే చదువుకునే ఆడపిల్లలు అందరూ పండుగ సెలవుల్లో ఇంటికి వస్తారని ఈ సెలవు దినాల్లో తీజ్ ఉత్సవాలు జరుపుకుంటారు.



# మార్కెట్

## ఎల్ఐసీ నుంచి 2 కొత్త స్కీమ్స్

### ఈ పాలసీ మహిళలకు మాత్రమే!




ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రెండు కొత్త పాలసీలను లాంచ్ చేసింది. జన సురక్ష (ప్లాన్ 880), బీమా లక్ష్మి (ప్లాన్ 881) పేరుతో రెండు ప్లాన్లను తీసుకొచ్చింది. అక్టోబర్ 15 నుంచి ఈ రెండు పాలసీలు కొనుగోలుకు అందుబాటులో ఉంటాయి. తక్కువ ఆదాయం ఉన్న వారి కోసం 'జన సురక్ష'ను తీసుకురాగా.. 'బీమా లక్ష్మి' కేవలం మహిళల కోసం ఉద్దేశించినది.

**జన సురక్ష...** అందరికీ బీమా కల్పించాలన్న ఉద్దేశంతో తక్కువ ధరలో జన సురక్ష ప్లాన్‌ను ఎల్ఐసీ తీసుకొచ్చింది. ఇది నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీమ్. అంటే ఇది మార్కెట్‌కు అనుసంధానమై ఉండదు. బోనస్ చెల్లింపులూ ఉండవు. తక్కువ ప్రీమియం చెల్లింపులు ఉండడం ఈ స్కీమ్ ప్రత్యేకత. 18-55 ఏళ్ల వయసున్నవారు ఎవరైనా ఈ ప్లాన్ ఎంచుకోవచ్చు. 12-20 ఏళ్లు పాలసీ కాలవ్యవధి ఉంటుంది. కనీస బీమా హామీ మొత్తం రూ.లక్ష కాగా.. గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు ఎంచుకోవచ్చు. పాలసీ వ్యవధిని 12-20 ఏళ్ల మధ్య ఎంచుకోవచ్చు. ఎంచుకున్న పాలసీ వ్యవధిని బట్టి ఐదేళ్లు తక్కువగా ప్రీమియం చెల్లింపు ఉంటుంది. అంటే 12 ఏళ్లు ఎంచుకుంటే 7 ఏళ్ల పాటు ప్రీమియం చెల్లించాలన్నమాట. వార్షిక ప్రీమియంపై 4 శాతం చొప్పున గ్యారంటీడ్ అడిషన్స్ చెల్లిస్తారు. మెచ్యూరిటీ సమయంలో హామీ మొత్తంతో పాటుం గ్యారెంటీడ్ అడిషన్‌ను చెల్లిస్తారు. పాలసీ కాలవ్యవధిలో పాలసీదారుడికి ఏదైనా జరిగినా హామీ మొత్తాన్ని చెల్లిస్తారు. నెలకోసారి, త్రైమాసికానికి, ఆరు నెలలు, ఏడాది.. మీ వీలును బట్టి ప్రీమియం చెల్లింపు వ్యవధిని ఎంచుకోవచ్చు. ఈ పాలసీపై రుణ సదుపాయం కూడా ఉంది. రైడర్ల కూడా ఎంపిక చేసుకోవచ్చు. బీమా లక్ష్మి మహిళలకు బీమా సదుపాయం కల్పించాలన్న ముఖ్య ఉద్దేశంతో తీసుకొచ్చిన పాలసీ ఇది. ఇందులో బీమాం పొదుపు కలగలిపి ఉంటుంది. ఇది కూడా నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్ స్కీమ్. అంటే మార్కెట్ ఒడుదొడుకులతో సంబంధం లేదు. పైగా బోనస్ చెల్లింపులు ఉండవు. ఇందులో మూడు రకాల ఆప్షన్‌లు ఉంటాయి. మీరు ఎంచుకున్న ఆప్షన్ బట్టి హామీ మొత్తాన్ని విడతల వారీగా పొందొచ్చు.

# 'పేరు' తెచ్చిన పొరబాటు



పేరులో ఏముంది..? అనుకోవడానికి లేదు. ఈ విషయం ఎల్‌జీ సంస్థలో షేర్లు కొన్న ఇన్వెస్టర్లకు బాగా తెలిసొచ్చింది. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ స్టాక్ మార్కెట్‌లో బంపర్ లిస్టింగ్ అయిందిగా.. ఇప్పుడేంటి సమస్య అనిపిస్తుందా..? ఇక్కడే 'పేరు'తో చిక్కొచ్చింది. ఆ పొరబాటు విలువ అక్షరాలా రూ.4,372 కోట్లు దక్షిణ కొరియాకు చెందిన ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జీ అనుబంధ సంస్థ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ మంగళవారం స్టాక్‌మార్కెట్‌లో అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. ఐపీఓలో భాగంగా నిర్ణయించిన ఇష్యూ ధరకంటే.. 50 శాతం ప్రీమియంతో దలాల్ స్ట్రీట్‌లో లిస్ట్ అయింది. రూ.15 వేల కోట్లను సమీకరించే లక్ష్యంతో గతవారం ఎల్‌జీ ఈ ఐపీఓ ను తీసుకువచ్చింది. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని త్వరపడిన పలువురు పెట్టుబడిదారులు షేర్లను కొనుగోలు చేశారు. ఇక్కడే వారు 'ఎల్‌జీ' పేరు విషయంలో గందరగోళానికి గురయ్యారు. దీంతో పొరబాటుగా తమిళనాడులోని కోయంబత్తూర్‌కు చెందిన ఎల్‌జీ బాలకృష్ణన్ అండ్ బ్రోస్ కంపెనీ షేర్లు భారీగా కొన్నారు. ఆ ఫలితంగా ఆ కంపెనీ షేరు విలువ ఒక్కరోజే 15 శాతం పెరిగింది. ఒక దశలో అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. మార్కెట్ గణాంకాల ప్రకారం.. ఎల్‌జీ బాలక్రిష్ణన్సంస్థలో మదుపర్లు పెట్టిన పెట్టుబడుల విలువ రూ.4,327 కోట్లు. సోమవారం 1,390 వద్ద ముగిసిన షేరు ధర.. నిన్న రూ.1600కు పెరిగి, 52 వారాల గరిష్ఠానికి చేరింది. కోయంబత్తూర్ కేంద్రంగా 1937లో ప్రారంభమైన ఈ సంస్థ.. ఆటోమోటివ్ చైన్స్, స్ప్రాకెట్లు తయారు చేస్తోంది. ఆటో కాంపోనెంట్ సెక్టార్‌లో ఇది పేరున్న కంపెనీనే అయినప్పటికీ.. ఈ స్థాయిలో షేర్ హోల్డర్ల సంఖ్య పెరగడం గతంలో ఎన్నడూ లేదు. రోజుకు సగటున 31,400 షేర్ హోల్డర్ల సంఖ్య ఉండగా.. మంగళవారం ఆ సంఖ్య 6.84 లక్షలకు చేరింది. ఇన్వెస్టర్ల తొందరపాటే ఈ కొనుగోళ్ల జోరుకు కారణమని మార్కెట్ విశ్లేషకులు వెల్లడించారు. ఇక వారు తమ తప్పును గుర్తించి సొమ్మును వెనక్కి తీసుకోవడంతో నేడు షేరు ధర రూ.1,362 వద్ద ముగిసింది. గతంలోనూ ఇలా పేరుతో గందరగోళానికి గురైన సందర్భం ఒకటి చోటుచేసుకుంది. టాటా మోటర్స్ షేర్లకు బదులుగా టాటా మోటార్స్ డీవీఆర్ స్టాక్స్‌ను కొనుగోలు చేశారు. దాంతో అవి భారీగా పెరిగాయి.

## వరుస నష్టాలకు బ్రేక్

### లాభాల్లో ముగిసిన స్టాక్‌మార్కెట్



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ మన సూచీలు రాణించాయి. వరుసగా రెండురోజుల పాటు స్టాక్ మార్కెట్ నష్టాలను చవిచూడడంతో మదుపర్లు కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు చేపట్టారు. సెన్సెక్స్ 590 పాయింట్లకు పైగా పెరగ్గా.. నిఫ్టీ 170 పాయింట్ల మేర పెరిగింది. ఉదయం 320 పాయింట్ల లాభంతో 82,350 వద్ద ప్రారంభమైన సూచీలు రోజంతా లాభాల్లోనే కొనసాగాయి. చివరకు ఇంట్రాడేలో 575.45 పాయింట్ల లాభంతో 82,605.43 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 178 పాయింట్లు పెరిగి 25,323.55 వద్ద ఉంది. రూపాయి మారకం విలువ డాలరుతో పోలిస్తే 88.10కి చేరింది. నిఫ్టీ సూచీలో బజాజ్ ఫైనాన్స్, నెస్లే, బజాజ్ ఫైనాన్స్ సర్వీసెస్, ఏషియన్ పెయింట్స్, ట్రెంట్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఆటో, టాటా మోటర్స్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి.

## కనీస పెన్షన్ ప్రస్తావన లేకపోవడంపై ఈపీఎఫ్ పింఛనుదారుల అసంతృప్తి

ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ తాజాగా జరిపిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీ సమావేశంపై పెన్షన్‌దారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చందాదారుల ప్రధాన డిమాండ్లను మరోసారి పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈపీఎస్-95 పథకానికి చెందిన వేలమంది పెన్షన్‌దారులు ఎప్పటినుంచో కనీస పెన్షన్ మొత్తాన్ని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. నెలకు కనీస పెన్షన్‌గా రూ.7,500 చెల్లించాలన్నది వారి డిమాండ్. ఇటీవల జరిగిన సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీస్ సమావేశంలో ఈ అంశం చర్చకు వస్తుందని అంతా భావించారు. కానీ, దీనిపై ఎలాంటి నిర్ణయమూ వెలువడకపోవడంపై అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. అయితే, సీబీటీలో ఈ అంశం చర్చించకపోయినప్పటికీ.. ఈ అంశం కేబినెట్ పరిశీలనలో ఉందని కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవియా తెలపడం ఊరట కల్పించే అంశం. సీబీటీ అజెండాలో ఈ అంశం లేకపోయినప్పటికీ.. కార్మిక సంఘాల నేతలు ఈ అంశం లేవనెత్తడంతో ఆయన ఈవిధంగా స్పందించారు. కేబినెట్ దీనిపై నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జరిగిన సీబీటీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఎఫ్ పాక్షిక విత్‌డ్రాకు సంబంధించిన 13 సంక్లిష్టమైన నిబంధనలను సీబీటీ ఒకే నిబంధనగా క్రమబద్ధీకరించింది. ఇకపై చందాదా రులు తమ పీఎఫ్‌లోని ఉద్యోగి, యజమాని వాటా సహా పీఎఫ్ నిధిలో అర్హమైన బ్యాలెన్స్‌లో 100 శాతం వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు.

## దీపావళికి బీఎస్ఎన్ఎల్ బంపరాఫర్ ఒక్క రూపాయికే రీచార్జ్ ప్లాన్!




దీపావళి పండుగకు ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ బంపరాఫర్ ప్రకటించింది. రూ.1కే కొత్త ప్లాన్‌ను తీసుకొచ్చింది. దీపావళి బొనాంజా పేరుతో దీన్ని లాంచ్ చేసింది. దీపావళి సందర్భంగా తీసుకొచ్చిన ఈ ప్లాన్‌తో కేవలం ఒక్క రూపాయికే అపరిమిత సేవలను పొందవచ్చు. ఈ ప్లాన్‌లో భాగంగా కస్టమర్లకు అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు రోజుకు 2జీబీ డేటాను బీఎస్ఎన్ఎల్ అందిస్తుంది. అలాగే రోజుకు 100 మెసేజ్‌లను పంపించుకోవచ్చు. అయితే ఈ ఆఫర్ కొత్త వినియోగదారులకు మాత్రమే అని బీఎస్ఎన్ఎల్ తెలిపింది. సిమ్ కూడా ఉచితంగా అందిస్తుంది. ఆసక్తి గల వినియోగదారులు ఈ ఆఫర్ కోసం సమీప బీఎస్ఎన్ఎల్ సర్వీస్ సెంటర్ లేదా రిటైలర్‌ను సందర్శించాలని సూచించింది. అలాగే ఈ ఆఫర్ అక్టోబర్ 15వ తేదీ నుంచి నవంబర్ 15వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపింది.

## అమెజాన్‌లో మరోసారి లేఆఫ్స్

### హెచ్‌ఆర్ విభాగంపై ప్రభావం..!

టెక్ ప్రపంచంలో ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కృత్రిమ మేధ (ఏఐ) రాక, ఆర్థిక మందగమనం, వ్యయ నియంత్రణ చర్యల పేరిట టెక్ దిగ్గజాలు మెటా, ఫేస్‌బు క్, అమెజాన్, గూగుల్ సహా పలు కంపెనీలు లేఆఫ్స్‌కు తెగబడుతున్నాయి. ఆయా సంస్థలు గత ఐదేళ్లలో వేల సంఖ్యలో ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించాయి. ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజా న్ మరోసారి పెద్ద ఎత్తున ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధ మైంది. తాజారౌండ్‌లో తన హ్యూమన్ రిసోర్సెస్ విభాగంలో 15% వరకు ఉద్యోగుల్ని ఇంటికి పంపించేందుకు రెడీ అయ్యిం ది. హెచ్‌ఆర్ విభాగంతోపాటూ ఇతర విభాగాలపై కూడా లేఆఫ్స్ ప్రభావం పడనున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. కాగా, అమెజాన్ సీఈఓగా ఆండీ జస్సీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కంపెనీ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా వరుసగా ఉద్యోగుల తొలగింపు లను ప్రకటిస్తూనే ఉంది. సంస్థ వ్యయ తగ్గింపు చర్యల్లో భాగంగా 2022లో ఏకంగా 27,000 మంది ఉద్యోగులను తొలగించింది.



## బొల్లారంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

**దైవచింతన అలవర్చుకోవాలని ఎమ్మెల్సీ డా.చిన్న మైల్ అంజిరెడ్డి పిలుపు**



**జిన్నారం (నినాదం):** బొల్లారం, అక్టోబర్ 15:-బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ మందిర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ డా.చిన్న మైల్ అంజిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ "ప్రతి ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలి. అహింస, శాంతి, మానవత్వంతో మెలగడం ప్రతి మనిషి ధర్మం" అన్నారు. సేవాభావనతో సమాజానికి తోడ్పడాలని ప్రజలను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షురాలు గోదావరి, ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం రెండు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ట్రస్ట్ సభ్యుడు కొత్వాల్ కృష్ణ రెడ్డి, పలువురు పండితులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

## పేకాటరాయళ్ల అరెస్ట్



**అల్వాల్, అక్టోబర్ 15 (నినాదం):** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంచశీల కాలనీలోని ఇంట్లో ఎస్ఓటి పోలీస్‌లు దాడి నిర్వహించారు. ఇంట్లో పేకాట ఆడుతున్న 7 మంది ని అదుపులోకి తీసుకుని అల్వాల్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు. వారి వద్ద నుండి 2.3 లక్షలు స్వాధీనం. నిందితులు సంగారెడ్డి గాజుల రామారం బౌరంపేట కు చెందినవారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**మందముల పరమేశ్వర్ రెడ్డి**



**నాచారం, అక్టోబర్ 15 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ కి సంబంధించిన ఎండి.మిస్బా అనారోగ్య సమస్యతో బసవతారకం ఆసుపత్రిలో చికిత్స చేపించాలని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కు తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ఓసి ద్వారా గతంలో 500000/-(ఐదు లక్షలు)రూపాయలు మరియు 300000/- (మూడు లక్షలు)రూపాయలు మంజూరు చేయించి ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, పిఎస్ఎన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

**పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు**



**అల్వాల్, అక్టోబర్15 (నినాదం):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని అల్వాల్. మచ్చ బొల్లారం. వెంకటాపురం డివిజన్ లో అక్రమ నిర్మాణాలు జోరుగా చేపడుతున్న అల్వాల్ పట్టణ ప్రణాళిక విభాగం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని మచ బొల్లారం డివిజన్ లో అక్రమ కట్టడాలు జోరుగా సాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోక పోవడంతో జిహెచ్ఎంసి కి భారీగా ఆదాయానికి గండిపడుతుంది. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ ఐస్ ఫ్యాక్టరీ రోడ్ ఇసుక బట్టీల దగ్గర కమర్షియల్ షాపులతోపాటు పెంట్ హౌస్ నిర్మాణం ను అక్రమంగా నిర్మాణం చేపడుతున్నాడు. స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సదరు అధికారులు అక్రమ నిర్మాణాల దారులతో కుమ్మక్కై పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అల్వాల్ డివిజన్ లో శ్రీ బేకరీ ఎదురుగా కమర్షియల్ తోపాటు పెంట్ హౌస్ నిర్మాణము చేపడుతున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధే లక్ష్యం

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ సారెగూడెంలో 17 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన "కమ్యూనిటీ హాల్" ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా సమీప కాలనీల వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, నాయకులు బాల్ రాజ్, శ్రీశైలం, వీరస్వామి, శ్రీను, నాగార్జున, మల్లేష్, దర్శన్, సత్యనారి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# జీవో 9ని అమలు చేయాలి

**బీసీ హక్కుల సాధన సమితి**




**రంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 15 (నినాదం) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 9ను అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆ సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య ఆధ్వర్యంలో శంషాబాద్ పట్టణ కేంద్రం లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అందరు కలిసి 62 శాతం ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 42 శాతానికి స్థానిక ఎన్నికలలో అభ్యర్థులు ఖరారు చేసిన తర్వాత బీసీల కడుపు కొట్టేలా అగ్రకులాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. వాటిని తిప్పి కొట్టడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 18న పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం రాస్తారోక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బీసీలకు రావాల్సిన వాటాను సాధించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి, బుద్దుల జంగయ్య . రైతు సంఘం రాష్ట్ర నాయకులు ప్రభు లింగం, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, ఎం ఏ రియాజ్, నీలమ్మ, సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి, జిల్లా సమితి సభ్యులు ఆనంద్ గౌడ్, రమావత్ సక్రు నాయక్, కమలమ్మ, యాదమ్మ, మంజుల, చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి, గండిపేట్ మండల కార్యదర్శి మల్లేష్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి సురేష్, శంకర్ పల్లి మండల కార్యదర్శి సుధీర్, బిఓసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు. డి జంగయ్య, కే రాములు, బీ చంద్రయ్య, ఆనంద్, టి.శంకరయ్య, నరేందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ విజన్ సర్వేలో పాల్గొనాలి

**కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



**రంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 15 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజులలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 అంశాలతో డాక్యుమెంటును రూపొందిస్తున్నదని, ఈ సర్వేలో ఉద్యోగులందరు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐలు పెద్దఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వే లో రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ ఈ నెల 14వ తేదీ మంగళవారం సర్క్యులర్ జారీ చేసిందన్నారు. ఈనెల 25 వ తేదీ వరకు జరిగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడం తోపాటు ఈ సర్వే లింక్ ను, క్యుఆర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు.

## మాగంటి సునీతా గోపీనాథ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15 (నినాదం):** బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీస్సులతో బుధవారం నామినేషన్ దాఖలు చేయడానికి నగరంలోని తెలంగాణ భవన్ నుంచి బయల్దేరిన బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ కు బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేశారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ భవాని నగర్ వికాస్ గ్రామర్ హై స్కూల్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై ఉచిత వైద్య శిబిరమును ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేష్, పాండు, నరసింహ రావు, వికాస్, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అది పార్కు స్థలం కాదు.. దశాబ్దాల సొంత ఆస్తి





**కొందరు వ్యక్తులు తప్పుడు దుష్ప్రచారం**

**వారిపై చట్టపరమైన చర్యలకు వెళతాం**

**హెచ్చరించిన స్థల యజమాని చింతల పరశురామ్ యాదవ్**

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,అక్టోబర్15,(నినాదం):** కాప్రా సర్కిల్ నాచారం 106,107 సర్వే నెంబర్ అన్నపూర్ణ కాలనీ లో 720 గజాల స్థల వివాదంగా మారింది. ఇది కాలనీకి సంబంధించి పార్కు స్థలం అని కొందరు స్థానిక నాయకుల ఆరోపణలు ఉండగా.. కాదు అది దశాబ్దాల నుండి డాక్యుమెంట్ తో ఉన్న తమ సొంత ప్లాట్ అంటూ స్థలం యజమాని పత్రాలు చూపుతున్నారు. దీనిపై బుధ వారం అన్న పూర్ణ కాలనీలో స్థల యజమాని చింతల పరశురామ్ యాదవ్ తనకు ఉన్న హక్కుల పత్రాలను మీడియా కు చూపిస్తూ వివరించారు. జీహెచ్ఎంసీ నుండి అపార్ట్ మెంట్ అనుమతులు పొంది నిర్మాణం చేపట్టామని కొందరు గిట్టని వ్యక్తులు వివాదాలు సృష్టిస్తు తమను బ్లాక్ మేల్ చేస్తున్నారని చెప్పారు. పెద్ద మొత్తం లో డబ్బులు కావాలని అడుగుతున్నట్టు వివాదాలు సృష్టిస్తున్న వారిపై సందర్భంగా వారు ఆరోపణలు చేశారు. చట్టపరమైన చర్యలకు పోతామని హెచ్చరించారు. వారు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి.. నాచారం వెస్లీ స్కూల్ వద్ద నున్న సర్వే నే. 106 107 లో ఉన్న 720 గజాల స్థలం గతంలో తన తండ్రి అయినా ముత్యాలు యాదవ్ వద్ద నుండే పొంది ఉన్నామని, అన్నపూర్ణ కాలనీ లేఔట్ చేసినప్పుడు పార్క్ లు కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించడం జరిగిందని, ప్రస్తుత నిర్మాణ స్థలం తన స్వంత ప్లాట్ అని భూ యజమాని పరశురామ్ యాదవ్ ఆధారాలతో సహా సమావేశంలో వెల్లడించారు. గతం లో ఉన్న లేఔట్ లో నూ తమదే అని చూపిస్తుందని, కొంతమంది కక్షపూరితంగా దురుద్దేశంతో కల్పిత పత్రాలతో అధికారులను పాత్రికేయులను తప్పుదారి పట్టిస్తూ, మానసికంగా వేధిస్తున్నారని ఆయన తెలిపారు. కొంతమంది స్థానిక నాయకులు కుట్రపూరితంగా డబ్బుకు ఆశపడి మున్సిపల్ అధికారులకు తప్పుడు పత్రాలతో స్థానికంగా అలజడి సృష్టిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# స్వదేశీ భావన ప్రతి వ్యక్తిలో నిర్మాణం చేయాలి



**వికారాబాద్, అక్టోబర్ 15(నినాదం):** స్వదేశీ జాగరణ మంచ్ అఖిల భారతీయ సహ సంఘటన మంత్రి వికారాబాద్ జిల్లా స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో స్థానిక బసంత్ ఫంక్షన్ హాల్ ఆవరణలో బుధవారం స్వదేశీ జాగరణ మహోత్సవం ఘనంగా జరిగింది. వికారాబాద్ పట్టణానికి చెందిన డిగ్రీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ అధికారి సతీష్ కుమార్, డాక్టర్ సత్తు లింగ మూర్తి క్షేత్ర సంయోజకులు మాట్లాడుతూ దేశంలో స్వదేశీ జాగరణ ఉద్యమం ప్రతి వ్యక్తి కి చేరే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. విదేశీ వస్తువుల బహిష్కరణ స్వదేశీ వస్తువుల వినియోగంతో దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని అన్నారు. యువతీ యువకులు టెక్నాలజీ ఆధారంగా అనేక ఉద్యోగాలను సృష్టించి పది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రపంచంలో అగ్రరాజ్యాలుగా విర్రవీ గు తున్న చైనా ,అమెరికా లాంటి దేశాలకు దీటుగా మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు స్వదేశీ ఉద్యమమే తరుణోపాయమని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి స్వదేశీ వస్తువులను వాడడం వల్ల విదేశీ కంపెనీలు తట్టా బుట్టా సర్దుకుని పారిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన శ్రీమతి జనాభాయ్, డాక్టర్ నరేందర్ రెడ్డి ,రావులపల్లి శేఖర్ రెడ్డి, జి మహేశ్వర్ , డి సుధాకర్ రెడ్డి తో పాటు స్వదేశీ జాగరణ మంచు ప్రాంత కన్వీనర్ ఈశ్వర్, వీభాగ్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ మహేందర్ రెడ్డి, మహిళా కన్వీనర్ సుజాత, జిల్లా కో కన్వీనర్ శివశంకర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానంద రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, జనహృదయ నేత శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ అని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ లోని మార్థండనగర్ లో మాజీ కార్పొరేటర్ రవీందర్ ముదిరాజ్, శ్రీనివాస్ చౌదరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ ను కట్ చేసి, గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పారిశుధ్య కార్మిక మహిళలకు చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజలకు సేవలు చేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టూరిస్ట్ పోలీసులకు దిశానిర్దేశం

**పర్యాటకుల భద్రతే లక్ష్యం**

**ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఐపీఎస్**



**వికారాబాద్: అక్టోబర్ 15(నినాదం):** జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్,జిల్లా అటవీ అధికారి జ్ఞానేశ్వర్ తో కలిసి ఇటీవల ప్రత్యేక శిక్షణ పొందిన 10 మంది టూరిస్ట్ పోలీస్ అధికారులతో సమావేశాన్ని బుధవారం జిల్లా కేంద్రం నిర్వహించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ ఎన్ ఐ హెచ్ ఎం లో శిక్షణ పొందిన అధికారులకు దశా దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడం, పర్యాటకుల భద్రతను ప్రాధాన్యంగా తీసుకోవడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం తొలిసారిగా ఈ టూరిస్ట్ పోలీస్ వ్యవస్థను ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రముఖ పర్యాటక కేంద్రాలైన శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం, అనంతగిరి అటవీ ప్రాంతం, కోట్పల్లి రిజర్వాయర్ వంటి ప్రదేశాల్లో టూరిస్ట్ పోలీసులు విధులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పర్యాటకులకు ఏ లాంటి ఇబ్బందులు లేకుండా వారి యాత్ర సురక్షితంగా, సుఖప్రదంగా ఉండేలా టూరిస్ట్ పోలీసులు నిరంతరం మార్గదర్శకత్వం వహించాలి. అవసరమైన సహాయం తక్షణమే అందించాలి" అన్నారు. అధికారులు శిక్షణలో నేర్చుకున్న కమ్యూనికేషన్ నైపుణ్యాలు, విపత్తుల నిర్వహణ, నిఘా వ్యవస్థ పర్యవేక్షణ, ప్రథమ చికిత్స వంటి అంశాలను విధుల్లో సమర్థంగా వినియోగించాలని సూచించారు స్పష్టం చేశారు. పర్యాటక ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచి, శాంతిభద్రతలను కాపాడాలన్నారు. స్థానిక అటవీ, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కృషి చేయాలి" అని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ వో జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎల్ నగర్లో వృధా అవుతున్న నీరు






**పట్టించుకోని అధికారులు**

**అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ఆగ్రహం**

**కీసర, అక్టోబర్ 15, (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపల్ ఆర్ ఎల్ నగర్ బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రధాన రోడ్డుపై గత కొన్ని నెలల నుండి మంచినీరు రోడ్డుపై పారుతూ వృధా అవుతున్న పట్టించుకున్న దాకలే లేకుండా పోయింది. స్థానిక కాలనీవాసుల వివరాలు ప్రకారం ఆర్ఎన్ నగర్ ప్రధాన రహదారి పక్కనే ప్రభుత్వ నీరు సంబంధించి చాంబర్ గుండా గత కొన్ని నెలల నుండి నీరు రోడ్డుపై నుండి పారుతూ వృధా అవుతుండడంతో రోడ్డు గుండా ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. అదె రహదారి గుండా స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు ఎల్లప్పుడూ తిరుగుతున్న ఆ వృధా అవుతున్న నీరు కంటికి కనిపించట్లేదా అంటూ ప్రశ్నిస్తున్నారు. అలాగే దాని పక్కనే ఉన్న టిఫిన్ సెంటర్ వారు కూడా పట్టించుకోవడంలేదని, వారు వృధా అయిన నీరు తమ వ్యాపార నిమిత్తం ప్రయోజనాలకు వాడుకోవడం వల్ల వారు తమకు సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు దీనిపై తక్షణమే చర్యలు తీసుకొని వృధా అవుతున్న నీటి ఛాంబర్ను మరమ్మత్తు చేపించి, వృధా అవుతున్న నీరును అరికట్టాలని కోరుచున్నారు.

**ద్విచక్ర వాహన దారుడి ప్రాణాలు కాపాడిన**

## ట్రాఫిక్ మార్షల్ శివకుమార్ యాదవ్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15 (నినాదం)** బాలనగర్ నుండి మెదక్ వైపు ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు. సూరారం సిగ్నల్ వద్ద ట్రాఫిక్ కదులుతుండగా బాలనగర్ నుంచి మెదక్ వెళ్తున్న బస్ కింద ద్విచక్ర వాహనదారుడు అదుపుతప్పి పడిపోయాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మార్షల్ కట్టెబోయిన శివకుమార్ వెంటనే స్పందించి సెకండ్ సమయంలో ద్విచక్ర వాహనదారుడి ప్రాణాలు కాపాడినాడు. ఈ విజువల్స్ చూసిన పలువురు వాహనదారులు ప్రాణాలు కాపాడిన శివకుమార్ ను అభినందించారు.

# ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

**ప్రణాళికాబద్ధంగా వరి కోతలు జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి**

**ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**




**కరీంనగర్, అక్టోబర్ 15(నినాదం):** స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రమూ చేయని విధంగా రికార్డు స్థాయిలో వానాకాలం పంట కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి , అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,, స్వతంత్ర భారత దేశ చరిత్రలో అత్యధికంగా వరి పంట సాగు విస్తీర్ణం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. అత్యధికంగా వానాకాలం పంట కొనుగోలు తెలంగాణ రాష్ట్రం చేయబోతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ధాన్యం రవాణా కాంట్రాక్ట్ ఖరారు చేసే ముందు సరిపడ వాహనాల సరఫరా చేసేందుకు అర్హత ఉందో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని మంత్రి సూచించారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేరకు శిక్షణ అందించాలని అన్నారు..మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు బాగా జరుగుతుందని ప్రభుత్వానికి మంచి పేరు ఉందని, గత రెండు సంవత్సరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్ మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోలు చేసేందుకు కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను వరి కోతల కంటే ముందుగానే ప్రారంభించాలని అన్నారు. దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లాల్లో గన్ని బ్యాగుల, ధాన్యం రవాణా ఏర్పాట్లు, ధాన్యం సెంటర్ లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రమ పద్ధతిలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# రైతులు పాడి పరిశ్రమపై దృష్టి సారించాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, అక్టోబర్ 15(నినాదం):** రైతులు పాడి పరిశ్రమపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ఎం. హరితతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ మాట్లాడుతూ పాడి పశువుల పెంపకం ద్వారా రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సబ్సిడీ పై 200 యూనిట్ల గేదెలను రైతులకు ఇటీవల పంపిణీ చేశామని గుర్తు చేశారు. పశు సంపదను కాపాడితే రైతుకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న రైతులకు పశువులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మల్కపేట రిజర్వాయర్ పనులు పూర్తి చేసి, కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాలకు సాగు నీరు అందించి పంటలను కాపాడమని గుర్తు చేశారు. ఈ ఏడాది రిజర్వాయర్ లో రెండు టీఎంసీల నీటిని నిలువ ఉంచామని, వచ్చే ఏడాది మూడు టీఎంసీల నీటిని నిలువ పెట్టనున్నామని పేర్కొన్నారు. కాలువలు పూర్తి చేసి కోనరావుపేట మండలంలోని దాదాపు 10 గ్రామాలకు సాగునీటిని అందించామని గుర్తు చేశారు. మల్కపేట కు రూ. 12 కోట్ల బిల్లులు చెల్లించామని తెలిపారు రుద్రంగి కలికోట సూరమ్మ చెరువుకు రూ. 75 కోట్లు మంజూరు చేయగా, పనులు వేగంగా ముందుకు వెళ్తున్నాయని విప్ వెల్లడించారు. నాగారానికి రోడ్డు వేయించామని, పల్లిమక్తలో రూ. 1 కోటి 50 లక్షలతో రోడ్డు వేయనున్నట్లు తెలిపారు. కలెక్టర్ హరిత మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని పేర్కొన్నారు. పశువుల పెంపకందారులు తమ గ్రామాల్లో పశువైద్యాధికారులు నిర్వహించే శిబిరాలకు జీవాలను తీసుకెళ్లి టీకాలు వేయించాలని సూచించారు. పశువులు ఉండే పరిసరాలు నిత్యం శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని దీంతో అవి ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన ఉండాలి

**గుండెపోటు సమయంలో గోల్డెన్ సెకండ్లు వృథా చేయొద్దు: కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, అక్టోబర్ 15(నినాదం):** గుండెపోటు సమయంలో అవలంబించవలసిన సిపిఆర్ కార్డియో పల్మనరీ రెసిసికేషన్ పద్ధతిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈనెల 13 నుండి 17 వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ నిర్వహిస్తున్నారు. బుధవారం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుండెపోటు సంభవించిన సమయంలో మొదటి కొన్ని గోల్డెన్ సెకండ్లు వృధా చేయొద్దని అన్నారు. ఈ సమయంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాన్ని రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుందని, అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సిపిఆర్ పై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తికి సరైన పద్ధతిలో సిపిఆర్ విధానం తెలియాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి వైద్యులు డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల అడిషనల్ డీఎంఈ తక్యుద్దీన్ ఖాన్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవో నవీన, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.







## గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్, అక్టోబర్ 15(నినాదం):** విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడం ద్వారా వారికి ఉజ్జ్వల భవిష్యత్తు ఉంటుందని వివిధ రంగాలలో ఘనవిజయాలు సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి బుధవారం రోజున హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అత్యుత్తమ ఉపాధ్యాయుని అవార్డు స్వీకరించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో 1991 నుండి విద్యార్థులకు విద్యాసంస్థల ఏర్పాటు ద్వారా అత్యుత్తమ విద్యను అందించడమే కాకుండా వారిని ఉత్తమ స్థానాలలో స్థిరపడేదందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు అన్ని రంగాలలో నిపుణులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీ పరీక్షలలో విజేతలుగా నిలుపుతున్నామని వారు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో చాలా ప్రశంసనీయమైన, విశిష్టమైన సేవలను అందిస్తున్నందుకు, ప్రపంచ ప్రమాణాలు పాటిస్తూ, విద్యానందిస్తున్నందుకు, సాంకేతిక పరిజ్ఞానాన్ని చక్కగా వినియోగించడంలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు ప్రధానంగా అత్యుత్తమ అధ్యాపకులచే విద్యార్థులకు నాణ్యతమైన శిక్షణ ఇప్పిస్తూ ఘనవిజయమైన వైపు పయనించే విధంగా చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అత్యుత్తమ ఉపాధ్యాయుని అవార్డు స్వీకరించడం చాలా గర్వించదగ్గ విషయమని తెలిపారు. అవార్డు అబ్దుల్ కలాం కి అంకితమిస్తున్నానని, విద్యా సంస్థల అభివృద్ధికై అహర్నిశలు చేయూతనిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. వారం రోజుల వ్యవధిలో మరో ప్రతిష్టాత్మక అవార్డు రావడం పట్ల ఉమ్మడి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అభినందనలు వెలువడుతున్నాయని చెప్పారు. ఈ అవార్డు బాధ్యత పెంచినదని చెప్పారు. నరేందర్ రెడ్డి కృషికి మరో అవార్డు రావడం చాలా గొప్ప విషయమని తెలిపారు. ప్రతిష్టాత్మక అవార్డు పట్ల రాజకీయ ప్రముఖులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల యజమాన్యాలు, విద్యార్థి సంఘాలు, సాంస్కృతిక సంఘాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ రానున్న రోజుల్లో మరిన్ని చారిత్రాత్మక అవార్డులను గెలుచుకొని తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి గొప్ప దీక్సూచిగా ఉండాలని ఆకాంక్షించారు.



## సింగపూర్ కిట్స్‌లో ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్ శిక్షణ

**జమ్మికుంట, అక్టోబర్ 15 (నినాదం):** కిట్స్ సింగపూర్‌లో గత మూడు రోజులుగా ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన డిజిటల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల సమాజంపై పడుతున్న ప్రతికూల ప్రభావాల పై అవగాహన కల్పించడానికి ఉపాధ్యాయులు స్వయంగా ముందడుగు వేసి, ఈ మూడు రోజుల శిక్షణలో ప్లాస్టిక్ కప్పులు, ప్లేట్ల కు బదులుగా స్టీల్ గ్లాస్, స్టీల్ ప్లేట్ తీసుకుని టీ త్రాగడం, భోజనం చేయడం ద్వారా ఆదర్శం చూపించారు. ఈ కార్యక్రమాన్ని ప్రేరేపించి, ఉపాధ్యాయులను ప్రోత్సహించిన కుమ్మరి కుంట సుధాకర్, స్కూల్ అసిస్టెంట్, జడ్.పి.హెచ్.ఎస్ దుద్దెనపల్లి మార్గదర్శకత్వంలో ఉపాధ్యాయులు పర్యావరణ హిత దృక్పథాన్ని ఆచరణలో చూపుతూ ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణానికి తమ వంతు పాత్ర పోషించారు. "పిల్లలకి పాఠశాలల్లో పర్యావరణంపై అవగాహన కల్పించాలంటే, ముందుగా మనమే అలవాట్లలో మార్పు తీసుకురావాలి" అని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ గా మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్, తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలంపెల్లి ఆదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ అధ్యక్షుడికి ఆత్మీయ సన్మానం





**మాచనపల్లి ముద్దుబిడ్డను సన్మానించిన గ్రామస్తులు..**

**జమ్మికుంట, అక్టోబర్ 15 (నినాదం):** హుజురాబాద్ జమ్మికుంట బ్రాంచ్ ఐఎంఏ అధ్యక్షుడిగా ఎన్నికైన జమ్మికుంట పట్టణంలోని సురక్ష ఆసుపత్రి డాక్టర్ కనవేన తిరుపతిని మండలంలోని మాచనపల్లి గ్రామస్తులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, మాచనపల్లి గ్రామానికి చెందిన కనవేన సమ్మయ్య కొమరమ్మ దంపతుల కుమారుడు తిరుపతి చిన్నతనంలోనే తండ్రి చనిపోయినప్పటికీ వారి మాతృమూర్తి కష్టపడి ఆయనను డాక్టర్ చదివించాలని తెలిపారు. కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి డాక్టర్ గా స్థిరపడ్డారని తెలిపారు. తను డాక్టర్ గా స్థిరపడినప్పటికీ కన్నతల్లి లాంటి ఊరును ఏనాడు మర్చిపోలేదని గ్రామంలో ఏ అభివృద్ధి పని జరిగినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అందరికీ ఆత్మీయుడుగా ఉన్నారని తెలిపారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేదలకు వైద్యంతో పాటు మందులను కూడా అందించడం ఆయనకు అలవాటని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామస్తులను వరసలతో పలకరిస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ తిరుపతికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్ జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ను బుధవారం జమ్మికుంటలో గ్రామస్తులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# డిసిసి అధ్యక్షుడిగా అవకాశం కల్పించండి

**33 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తున్నాను...**

**ఏఐసీసీ అబ్జర్వర్‌ను కలిసిన గూడెపు సారంగపాణి**



**జమ్మికుంట, అక్టోబర్ 15 (నినాదం):** కాంగ్రెస్ పార్టీలో 33 సంవత్సరాలుగా పార్టీ సంక్షేమం కోసం పనిచేస్తున్నానని తనకు డిసిసి అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని ఏఐసీసీ అబ్జర్వర్ను కలిసి వినతి పత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి. బుధవారం కరీంనగర్ డిసిసి భవన్ లో ఏఐసిసి అబ్జర్వర్ ను కలిసిన గూడపు సారంగపాణి మాట్లాడుతూ, తనకు ఊహ తెలిసినప్పటినుండి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నానని కాంగ్రెస్ జెండాను గుండెల పై పెట్టుకొని ప్రతీ కార్యక్రమంలో పాల్గొన్నానని పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా అధిష్టానం ఆదేశాలను పాటిస్తూ స్థానికంగా పార్టీని బలోపేతం చేయడంలో ముందు వరుసలో ఉన్నానని అలాంటి నాకు డిసిసి అధ్యక్షుడి పదవిని ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. పార్టీని నమ్ముకుని పనిచేసిన వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని ఆ నమ్మకంతోనే ఏఐసిసి ఇన్చార్జిని కలవడం జరిగిందని సారంగపాణి తెలిపారు. ఇప్పటివరకు నాకు అన్ని విధాలుగా సహకరించిన హుజురాబాద్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు విద్యార్థి సంఘాల నాయకులకు యువజన సంఘం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అబ్జర్వర్సు కు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా నియామకం చేయాలని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి స్థానిక సంస్థల ఎలక్షన్ లో గెలుపు దిశగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీలో హుజురాబాద్ కమలాపూర్ నియోజకవర్గ పరిధిలో ఎన్ఎస్ఈ విద్యార్థి ప్రెసిడెంట్ గా మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా 23 సంవత్సరాలు పని చేశానని నా రాజకీయం కాంగ్రెస్ పార్టీ 33 సంవత్సరాల లో వేలాది ప్రోగ్రామ్స్ నిర్వహించానని నా పూర్తి జీవితం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసినాను కావున దయచేసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీపడుతున్న నాకు యావత్ జిల్లా మరియు హుజురాబాద్ జమ్మికుంట నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు, విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు ఆశీర్వాదం ఆశీర్వాదం ఇవ్వాలని కోరుతున్నాను మీ మీ సోదరుడు గూడెపు సారంగపాణి జమ్మికుంట

# కళాశాల మైదానంలో అథ్లెటిక్స్ స్టేడియంకు అంగీకరించం

**కబ్జాకు గురైన కళాశాల మైదానాన్ని రికవరీ చేయండి...**

**అఖిలపక్ష విద్యార్థి సంఘ నాయకుల ( జేఏసీ)**




**జమ్మికుంట, అక్టోబర్ 15 (నినాదం):** జమ్మికుంట పట్టణంలో గల ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అథ్లెటిక్స్ మినీ స్టేడియం నిర్మించాలని బుధవారం కలెక్టర్ ఆదేశాలు కళాశాల ప్రిన్సిపల్ కు పంపడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వెంటనే కళాశాలకు వెళ్లి కళాశాల ప్రిన్సిపాల్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది తదనంతరం మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం ఏదైతే ఉందో 20 ఎకరాలకు గాను ఈరోజు అది కాస్త 8 ఎకరాలకు రావడం జరిగింది దానిపైన పలుమార్లు జమ్మికుంటలో గాని కరీంనగర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకునే వారే లేరని ప ఈ అథ్లెటిక్స్ మినీ స్టేడియం వస్తే కనుక కళాశాలకు రోజు వాకింగ్ కానీ పరిసర ప్రాంతంలో పిల్లలు గానీ ఆడుకోవడానికి వచ్చే వారి స్వేచ్ఛకు భంగం కల్పించినట్లు అవుతుందని విద్యార్థి జేఏసీ నాయకులు ప్రిన్సిపాల్ కు తెలిపారు. కావున ఏదైనా అభివృద్ధి చేయాలనుకుంటే కళాశాలకు సంబంధించి అభివృద్ధి చేసిన దానికి మేము అంగీకరిస్తాము అలాగే ఈ యొక్క అథ్లెటిక్స్ మినీ స్టేడియాన్ని నిర్మించాలనుకుంటే ముందుగా కబ్జాకు గురైనటువంటి ఇళ్లను కూల్చేసి కళాశాల స్థలాన్ని కళాశాలకు అప్పజెప్పిన తరువాత ఈ స్టేడియం గురించి చర్చిద్దాం అని అన్నారు . ఈ కార్యక్రమంలో గట్టు సాయిరాం, అమ్మ వెంకటేష్ యాదవ్, ఎండి సజ్జద్, మాదారం రత్నాకర్, సుధీర్, రాజేష్, విష్ణు, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు



## దశాబ్దకాల కళ నెరవేరిన వేళ


**అనంతపల్లికి బస్సు సౌకర్యం**

**వేములవాడ, అక్టోబర్ 15(నినాదం):** గత 12 ఏళ్లుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడ్డ గ్రామస్తులు ఎట్టకేలకు తమ గ్రామానికి బస్సు రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి గత 12 సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక గ్రామస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేములవాడ కు వెళ్ళాలంటే 3 కిలోమీటర్ల మేర కాలినడకన వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. గత పది రోజుల క్రితం గ్రామానికి చెందిన పలువురు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి తక్షణమే గ్రామానికి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం రోజున బస్సు గ్రామానికి వచ్చింది. తమ ఊరికి బస్సు రావడాన్ని గమనించిన గ్రామ మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ బస్సుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, ఆర్టీసీ పీఆర్వో శ్రీనివాస్, పాక్స్ మాజీ వైస్ చైర్మన్ చింతపంటి రామస్వామి, మహిళలు పాల్గొన్నారు.


## ఈనెల 31న సీజ్ చేసిన ఇసుక వేలంపాట

**ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొనవచ్చు..**

**తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి**



**జమ్మికుంట, అక్టోబర్ 15 (నినాదం):** హుజురాబాద్ మొదటి అదనపు మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఈ నెల 31న జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో సీజ్ చేసిన ఇసుకను వేలం పాట నిర్వహించడం జరుగుతుందని జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, 60 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకతో పాటు రెండు టిప్పర్ ల ఇసుక అలాగే ఒక మినీ టిప్పర్ ఇసుక ను వేలంపాట వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 60 ట్రిప్పుల ఇసుకకు గాను 60 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని అలాగే రెండు టిప్పర్ల ఇసుకకు 5000 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఒక మినీ టిప్పర్ ఇసుకకు కూడా 5000 రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని సూచించారు. ఈనెల 31వ తేదీ ఉదయం 11 గంటలకు జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో వేలంపాట నిర్వహించబడుతుందని ధరావత్ చెల్లించిన వారే వేలంపాటలో పాల్గొనడానికి అర్హులని తహసిల్దార్ తెలిపారు. వేలంపాటలో ఇసుకను దక్కించుకున్న వారు వెంటనే మిగతా డబ్బులు చెల్లించాలని అలాగే వేలం పాటలో పాల్గొన్న వారికి వారు చెల్లించిన డిపాజిట్ డబ్బులు తిరిగి వెంటనే ఇవ్వబడతాయని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి కలవారు ఈ వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.



## కమలాపూర్‌లో బీజేపీ నాయకులపై పోలీస్‌లకు పిర్యాదు

**జమ్మికుంట, అక్టోబర్ 15 (నినాదం):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపి నాయకులపై బిఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ లో మంగళవారం పిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కౌశిక్ రెడ్డిపై అవాకులు, చెవాకులు పేలితే సహించేది లేదన్నారు. ప్రజల్లో ఎమ్మెల్యేకు ఉన్న ఆదరణ చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. మరో మారు తమ నాయకుడిపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నవీన్ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మణ్ రావు ,సీనియర్ నాయకులు పింగిలి ప్రదీప్ రెడ్డి. పుల్ల శ్రీను కృష్ణ ప్రసాద్ ఉన్నారు

# రెవెన్యూకు జీపీఓకు కళ్లలాంటి వారే : కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రెవెన్యూ శాఖకు జి.పి.ఓ లు కళ్ళు లాంటి వారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నూతనంగా నియమితులైన జి.పి.ఓ లకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విధుల పట్ల జి.పి.ఓ లకు ఆయన మార్గదర్శక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ విధులు అత్యంత కీలకమని, చాలా బాధ్యతా యుతమైన జి.పి.ఓ లు గ్రామాల్లో ప్రభుత్వానికి కళ్లు, చెవులు లాంటి వారని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండటం వారి ప్రధాన బాధ్యతని తెలిపారు. భూముల సమస్యలు, రైతుల



ఇబ్బందులు, ప్రజల అభ్యర్థనలను మొదటగా గుర్తించేది జి.పి.ఓ లేనని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టంను ప్రవేశపెట్టిందని, ప్రతి జి.పి.ఓ ఈ చట్టంపై పూర్తి అవగాహనతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 54 వేల దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిశీలనలో జి.పి.ఓ లు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మన కర్తవ్యమని గుర్తుంచుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జి.పి.ఓ లు తమ పనిని సేవా దృక్పథంతో, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వర్తిస్తే, భూ భారతి కార్యక్రమం విజయవంతమవుతుందని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాసులు, జిపివోలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో మహాదేవపూర్ విద్యార్థి



**మహాదేవపూర్ అక్టోబర్ 15, (నినాదం):** ఇటీవల జరిగిన అండర్ 17వాలీబాల్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటిల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థి జిడి కైలాష్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్. వ్యాయమ ఉపాధ్యా యులు సిరంగి రమేష్ తెలిపారు. ఈ నెల 16నుండి 18 వరకు సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు పట్టణంలోని మైత్రి స్టేడియం లో నిర్వహించే టోర్నమెంట్ లో కైలాష్ పాల్గొంటాడని వారు తెలిపారు. అండర్ 17వాలీబాల్ రాష్ట్ర స్థాయిపోటీలకు ఎంపికైన కైలాష్ ను ఉపాధ్యాయులు రాజిరెడ్డి, దేవేందర్ రెడ్డి, లచ్చన్న, అనిల్, సమ్మయ్య, అనిత, షాజహాసన్, కవిత, కిరణ్ కుమార్, కోటేశ్వర్లు,, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు అభినందించారు.

## కాళేశ్వరం ఆలయ హుండీ లెక్కింపు



**మహాదేవపూర్ అక్టోబర్ 15.(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్ర మైన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయ హుండీ ఆదాయం బుధవారం లెక్కించారు. నాలుగు నెలల 12 రోజులకు స్వామి వారి హుండీ ఆదాయం 31 లక్షల 64 వేల ఎనిమిది వందల యాభై నాలుగు రూపాయలు సమకూరినట్లు దేవస్థానం ఈవో మహేష్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ ఇన్స్పెక్టర్ నందనం కవిత. యూనియన్ బ్యాంక్ సిబ్బంది దేవస్థాన సిబ్బంది. కరీంనగర్ శ్రీవల్లి సేవ ట్రస్ట్ సభ్యులు.నరసింహ సేవాసమితి సభ్యులు హైదరాబాద్, తదితరులు పాల్గొన్నారు.

# పశు సంపదతో రైతులకు ఎంతో మేలు



### ఎమ్మెల్యే బత్తుల, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ అక్టోబర్ 16( నినాదం):** పశు సంపద పెరిగితే తులకు ఎంతో ఉపయోగకరంగా ఉండటం కాదు తోపాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం యాద్గార్పల్లి పశు వైద్యశాలలో జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ గాలికుంటు వ్యాధి నివారణ టీకా ల కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూరైతులను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశు సంపద ను కాపాడుకోవాలని కోరారు. వ్యవసాయం లో పశు సంపద వలన తయారయ్యే సేంద్రీయ ఎరువుల వాడకం పెంచుకొని రసాయన ఎరువులను తగ్గించాలని కోరారు. తద్వా రా బలమైన ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయగలమని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్. ఆర్. రమేష్ ప, పశు వైద్య అధికారులు డాక్టర్లు జె వెంకటరెడ్డి, ఎం శంకరావు సిహెచ్ జ్ఞానేశ్వర్ ప్రసాద్, దుర్గా రమాదేవి, ఎం సందీప్, నాగేందర్ ఉపేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లు శ్అప్పనబోయిన వెంక టయ్య, తలకొప్పుల సైదులు మాజీ సర్పంచ్ లింగయ్య, జిట్టబోయిన వెంకన్న, నాగిరెడ్డి, వెంకట రెడ్డిపారా సిబ్బంది చిరంజీవి, జానీ పాషా, కృష్ణ ,శ్రీకాంత్,నాగేందర్,నాగరాజు,రమ్య సిబ్బంది నారాయణ,శ్యాం సింగ్, నర్సయ్య, వాల్యలు గోపాల మిత్రలు వెంకట్ రెడ్డి, ప్రభాకర్, సందీప్, విజయ్, శ్రీను పంచాయతీ సెక్రటరీ శ్రీ విజయ్ గార్లు పాల్గొన్నారు.

# నిమ్మగూడెం-సింగంపల్లి రోడ్డుకు మోక్షం ఎప్పుడో

### బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణచందర్

**మహాముత్తారం, అక్టోబర్ 15(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నిమ్మగూడెం నుండి సింగంపల్లి వరకు నూతన రోడ్డు నిర్మాణం ఎప్పుడు చేస్తారని బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ ప్రశ్నించారు. బుధవారం నిమ్మగూడెం సింగంపల్లి మధ్యలో ధ్వంసమైన రోడ్డుతో పాటు సింగంపల్లి బ్రిడ్జిని వారు సందర్శించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్ గురించి బీజేపీ నాయకులు ఎన్ని ధర్నాలు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వంలో రోడ్డు నిర్మాణానికి నిధులు వచ్చినా అటవి అధికారుల నుండి క్లియరెన్స్ రాక ఆగిపోయిందని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తుందని ప్రజలు నమ్మితే ఇప్పటివరకు ఎలాంటి మార్పు కనిపించడం లేదన్నారు. రోడ్డు సరిగా లేక మండలం నుండి నేరుగా ఆర్టీసీ బస్సులు, అత్యవసర అంబులెన్సు సింగపల్లి, యత్నరం గ్రామాలకు రాకపోకలు జరుగకపోవడం దురదృష్టం అన్నారు. గత ప్రభుత్వం సింగంపల్లి బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన పూర్తిగా నిర్మాణం చేయకపోవడం గత పాలకుల నిర్లక్ష్యం అయితే ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచిన ఈ సమస్య ఇలాగే ఉండటం ఈ ప్రభుత్వం చేతకాని తనం అన్నారు. మహాముత్తారం మండల అభివృద్ధిలో గత, ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి కృషి లేదనటానికి ఇదే నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శులు డా. రఫీ, జాడి రమేష్ ఉపాధ్యక్షులు అంజి బాబు, లింగమల్ల సదువులి రావు, నాయకులు బొచ్చు రమేష్, నితిన్, లక్ష్మణ్, రాజు, అరుణ్, శ్రీను గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పశు సంపదపై దృష్టి సారిస్తే అధిక లాభాలు

### మార్కెట్ వైస్ చైర్మన్ హరిబాబు

**వరంగల్ అక్టోబర్ 14 (నినాదం) :** పాడి రైతులు పశు సంపదపై దృష్టి సారిస్తే ఆర్థికాభివృద్ధి సాధించవచ్చునని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శాఖమూరి హరిబాబు అన్నారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో బాగంగా వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలోని పశువైద్యశాలలో వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ శ్రీలక్ష్మి అద్వర్యంలో వరంగల్ డివిహెచ్ఓ డాక్టర్ ఎం. బాలకృష్ణ గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించగా , నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు గాలికుంటు నివారణ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా హరిబాబు మాట్లాడుతూ పశు సంపద అనేది ఎంతో విలువతో కూడుకున్నదని అన్నారు. గతంలో పశుసంపద పశువులు, గొర్రెలు, మేకలు, ఆవులను ఒక ఆస్తిగా చెప్పుకునే వాళ్లని ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడం బాధాకరం అన్నారు. పాడి రైతులు పశు సంపదపై దృష్టి సారించి ఆర్థికాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పాడి రైతులు పశువుల వ్యాధుల పట్ల అవగాహన లేకపోవడం వల్ల పాల ఉత్పత్తి తగ్గిపోవడం, అకాల మరణాలు సంభవించడంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. అలాంటి నష్టాలు జరగకుండా పాడి రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటు



వ్యాధి నిరోధక టీకాలను పశువులకు ఇప్పించి పశు సంపాదన కాపాడుకోవాలని సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కల్పిస్తున్న అవకాశాలను పాడి రైతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశుసంవర్ధక శాఖ ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరిన్ని చేపట్టి పాడి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నర్సంపేట ఏడీ డాక్టర్ బీఎన్ రెడ్డి మాట్లాడుతూ పాడి పశువుల వ్యాధులు వాటి నివారణ మరియు పశుగ్రాసాలు, ప్రాముఖ్యత వివిధ రకాల పశుగ్రాసాల గురించి రైతులకు వివరించారు. వరంగల్ డి వి హెచ్ ఓ డాక్టర్ ఎం. బాలకృష్ణ మాట్లాడుతూ సీజన్ వైజ్ గా వచ్చే దొబ్బవాపు, జబ్బ వాపు గాలికుంటు వ్యాధుల గురించి వివరించారు. వ్యాధులు సోకకుండా ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలు , వాడవలసిన టీకాల గురించి వివరించారు. ఖానాపురం మండల డాక్టర్ ఎస్ . శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో పశు వైద్య , పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం ఈనెల 15వ తేదీ నుండి నవంబర్ 14వ తేదీ వరకు నిరంతరాయంగా అన్ని గ్రామాలు పూర్తయ్యే వరకు కొనసాగుతుందన్నారు. ఖానాపురం మండలంలోని పశు సంపద వివరాలు, పశువులకు వచ్చే వ్యాధులు ,నివారణపై వైద్య సిబ్బంది అందించే సేవల గురించి వివరించారు. సుమారుగా 62 వరకు ఆవుజాతి పశువులకు 136 గేద జాతి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందని, 40 వరకు లేగలకు దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాంజీపేట డాక్టర్ ఆర్ . వింధ్య , పశు వైద్య సిబ్బంది, గోపాల మిత్రులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

### పది మంది అరెస్ట్..రూ.50వేల నగదు స్వాధీనం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచర్ల అటవీ ప్రాంతంలో రహస్యంగా జరుగుతున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడి చేశారు. ఈ దాడిలో 10 మందిని అరెస్ట్ చేసి, రూ. 50,500 నగదు, 10 మొబైల్ ఫోన్లు, 52 ప్లేయింగ్ కార్డులు, ఒక ద్విచక్ర వాహనం, ఒక షిఫ్ట్ డిజైర్ కారు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ బృందంతో కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడిచర్ల అటవీ ప్రాంతంలో పేకాట స్థావరంపై దాడి చేశారు. నమ్మదగిన సమాచారం ఆధారంగా జరిగిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ. 50,500 నగదు, 10 మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, ఒక షిఫ్ట్ డిజైర్ కారు, 52 ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకున్నాట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతింటున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో చెడు మార్గాలను ఎంచుకోవడం ఆందోళనకరమన్నారు. ప్రజలు ఇలాంటి సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలని ఆయన కోరారు.

# రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా రైతులకు ఎంతో మేలు

### సహకార శాఖ జాయింట్ రిజిస్ట్రార్ పరిమళ దేవి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 15(నినాదం) :** రైతు ఉత్పత్తి దారుల సంఘాల ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని సహకార శాఖ జాయింట్ రిజిస్ట్రర్, ఎఫ్ పి ఓ ఉమ్మడి జిల్లా నోడల్ అధికారి పరిమళ దేవి అన్నారు. బుధవారం భూత్పూర్ మండలంలోని శేరుపల్లి (హెచ్) గ్రామంలో వనపర్తి జిల్లాలోని వనపర్తి, గోపాల్ పేట, కొప్పునూర్, పానగల్, కొత్తకోట, ఆత్మకూరు ప్రాథమిక సహకార సంఘాలు రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఎంపిక చేయడం జరిగిందని ఆమె చెప్పారు. ఎంపికైన రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు సమావేశం నిర్వహించి సీఈఓ లకు, రైతులకు, ఆయా సంఘాల డైరెక్టర్లకు, సింగిల్ విండో సిబ్బంది కి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారుల సంఘాల ద్వారా రైతులు కల్తీ విత్తనాలను కాకుండా నాణ్యమైనటువంటి విత్తనాలను వెయ్యడం ద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చని అన్నారు. వాణిజ్య పంటలకు జూన్ నుండి ఆగస్టు నెల వరకు అనుకూలంగా ఉంటుందన్నారు. వ్యవసాయ, హార్టికల్చర్ శాఖల ద్వారా రైతులకు సబ్సిడీ పైన వ్యవసాయానికి ఉపయోగపడే యంత్రాలను రైతులకు అందిస్తుందన్నారు. ఎఫ్ పి వో రైతులకు ఉచితంగా నారు అందించడం జరుగుతుందన్నారు. ఎఫ్ పి వో సంఘాలలో చైర్మన్లు, డైరెక్టర్లు, ఎలాంటి ఆదాయం లేకుండా రైతులకు ఉచిత సలహాలు,



సూచనలను ఇవ్వడంతో కీలకంగా వ్యవహరిస్తారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ మహబూబ్ ఆలీ, బిక్య నాయక్, విక్రమ్ సాయి, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజు నాయక్, సీఈవోలు రామ్మోహన్, భాస్కర్ గౌడ్, గోపాల్, నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి సన్నిధిలో 9వ రోజు అన్నదానం

### అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకారం అందించాలి

### హరిహర పుత్ర అయ్యప్ప దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు

**కోదాడ, అక్టోబర్ 15(నినాదం):** తెలంగాణ శబరిమల పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో తొమ్మిదవ రోజు బుధవారం సుమారుగా 550 మంది అయ్యప్ప మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ దాతలుగా హైదరాబాద్ వాస్తవ్యులు కొండవీటి సుబ్బారావు లలిత దంపతులు వ్యవహరించారు. గింజుపల్లి సురేష్ గురుస్వామి చేతుల మీదగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్



చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి, పందిరి వీరయ్య, కొండపల్లి కిషన్ రావు, గాదం లింగయ్య, పి నరసింహారావు, ఐ. వెంకటేశ్వర్లు, కక్కిరేణి రామారావు ,కక్కిరేణి ప్రభాకర్, అల్లబోయిన కోటయ్య, గాదం శీను, దార్ల శ్రీను ,రామకృష్ణ తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## దశదిన కర్మకు.. మాజీ మంత్రి, కుమార్తె హాజరు



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 15 (నినాదం) :** వనపర్తి పట్టణం లోని 15 వ వార్డుకు చెందిన బిఆర్ ఎస్ మహిళా నాయకురాలు శ్వేత అత్తమ్మ వార్ల చంద్రకళ దశదిన కర్మలో బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కుమార్తె సింగిరెడ్డి ప్రత్యూష రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్ బండారు కృష్ణ, అబ్దుల్ రహీం, శివ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు.

**హైదరాబాదులో మాజీమంత్రి సంతాపం**



హైదరాబాదులోని జేఎన్టీయూలో నివాసం ఉండే వంగల నర సింహా రెడ్డి తండ్రి వంగల శశిరెడ్డి దశ దిన కర్మ కార్యక్రమం లో మా జీ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం, సానుభూతిని వ్యక్తం చేశారు


## మర్రిగూడ ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

### టీడీపీ మండల అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్



**మునుగోడు అక్టోబర్ 15 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి రెడ్డి సామాజిక వర్గానికి కొమ్ముకాస్తున్నాడని, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దోమల వెంకన్న యాదవ్ విమర్శించారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, మండల పరిధిలోని భీమనపల్లి గ్రామంలో శాంతియుతంగా దుర్గామాత శోభాయాత్ర నిర్వహిస్తున్న యువకుల పై అన్యాయంగా అక్రమ కేసు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. ప్రజలకు శాంతి భద్రతలను కాపాడంలో విఫలమైన ఎస్సై కృష్ణారెడ్డి పై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, తెలంగాణ డిజిపిని కలసి ఎస్ఐ తీరుపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షులు గొల్లపూడి చిన్న, మండల నాయకులు దేవరకొండ సత్తయ్య, కాసర్ల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గుణగంటి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి నివారణకు చర్యలు



**చింతపల్లి, అక్టోబర్ 15(నినాదం) :** మండలంలోని అన్ని గ్రామాల్లో పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణకు చర్యలు చేపట్టినట్లు పశువైద్యాధికారి భాను కిరణ్ తెలిపారు. మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో గాలికుంటు నివారణ కోసం బుధవారం పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలి కుంటు నివారణ టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని తెలిపారు.పాడి రైతులు తమ పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశు గణ సహాయకుడు కే. రాహుల్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కలాం సేవలు చిరస్మరణీయం



**కోదాడ, అక్టోబర్ 15(నినాదం):** భారత దేశ మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త డాక్టర్ ఏ పీ జే అబ్దుల్ కలాం జయంతినీ బుధవారం కోదాడ పట్టణంలోనీ ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం చిత్ర పటానికి కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలలో దేశాభివృద్ధి కోసం విశేష కృషి చేసిన మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం అని అన్నారు. కలాం ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ కరస్పాండెంట్ వేణుగోపాల్ రావు, అకడమిక్ అడ్వైజర్ మైసం రామయ్య. వైస్ ప్రిన్సిపాల్ జీ వీ, పలువురు లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల కార్మికులు లేకుండా చూడాలి

### జిల్లా వెల్ఫేర్ అధికారి సుధారాణి




**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్15 (నినాదం) :** జిల్లాలో బాల కార్మికులు లేకుండా, పిల్లలపై వేధింపులు జరగకుండా చూడాలని జిల్లా వెల్ఫేర్ అధికారి సుధారాణి కోరారు. బుధవారం వనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఐసిపిఎస్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు ఇంటి పనులు, వ్యవసాయ పనులు, ఎలాంటి పనులకు వెళ్లకుండా చూడాలని కోరారు. బాల్య వివాహాల వల్ల పిల్లలను పనిలోకి పంపడం వల్ల ఎదురయ్యే అనర్థాలను తల్లిదండ్రులకు, యజమానులకు అర్థమయ్యే రీతిలో చెప్పి వారిలో మార్పు తీసుకురావాలని కోరారు. బడిలో పిల్లలను ఉపాధ్యాయులు కొట్టడం, తిట్టడం లాంటివి చేయకుండా చూడాలని, బాలల బృందం గుర్తించిన సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలను వెతకాలని సూచించారు. బాలల హక్కులకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, మండలాన్ని బాలల స్నేహపూర్వక మండలంగా మార్చేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం బాల్యవివాహాల వ్యతిరేక పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రాంబాబు, వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, ఆర్ఐ మధుసూదన్, ఎంపీడీవో, ఐసిపిఎస్ వనపర్తి సూపర్వైజర్ జ్యోతి, స్టాఫ్ యాదమ్మ, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ ఎడ్విన్ థామస్, స్టాఫ్ లక్ష్మీ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రారంభించాలి**

**ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష**




**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్15(నినాదం) :** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటలలో మద్దతు ధరకు కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డి. వేణు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ఓపెన్ చేయాలని, ఒకేసారి ధాన్యం భారీగా రాకుండా క్రమ పద్ధతిలో వచ్చేలా చూడాలని అన్నారు. మన కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేసి 24 గంటల లోగా రైస్ మిల్లులకు తరలించి ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి వేగవంతంగా జరిగేలా పటిష్ట వ్యవస్థను పౌరసరఫరాల సంస్థ సిద్ధం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరత రాకుండా చూడాలని అన్నారు. ప్రతి మండలంలో హార్వెస్టర్లతో వ్యవసాయ విస్తరణ అధికారులు సమావేశం నిర్వహించి వరి కోతల సమయంలో పాటించాల్సిన నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. నవంబర్ చివరి వరకు పెద్దపల్లి జిల్లాలో 2 లక్షల పైగా మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేలా కార్యాచరణ ఉండాలని అన్నారు.నవంబర్ నెలలో ప్రతిరోజు మన పెద్దపల్లి జిల్లాలో 10 నుంచి 12 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలు కురిసే సమయంలో టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్సులను తనిఖీ చేసిన కోఆర్డినేటర్ కుమారస్వామి






**గోదావరిఖని, అక్టోబర్15 (నినాదం) :** పెద్దపెల్లి జిల్లా 108 ఆఫీసులో 108,102 అంబులెన్స్ పెద్దపెల్లి జిల్లా కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగం గా మెడికల్ ఎక్విప్మెంట్ కు సంబంధించిన పరికరాలను, పనితీరులను పని చేసే విధాన మును అడిగి తెలుసుకున్నారు. స్టెతస్కోప్ ,బి.పి ఆపరేటర్.పల్స్ఆక్షి మీటర్, మల్టీ ఛానల్ మానిటర్ ,ఆక్సిజన్ వర్కింగ్ కండిషను అడిగి తెలుసుకోవడం జరిగింది.అత్యవసర సమయంలో కాల్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించాలని అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. 102 వాహ నంలో తరలించే పేషంట్లను తరలించేటప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తగు సూచనలు చేశారు. అందు బాటులో ఉంటూ అందరికి సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ కుమారస్వామి, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ దాసారపు సంపత్, పైలెట్ కారంగుల సంపత్ కుమార్ 102 కెప్టెన్ అనిల్, రమేషు ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ చింతపండు రవికుమార్‌కు సన్మానం



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 15 ( నినాదం) :** ఇటీవల పదోన్నతి మీద నిర్మల్ జనరల్ ఆసుపత్రికి ఆర్ఎంఓ గా వచ్చిన సందర్భంగా డాక్టర్ చింతపండు రవికుమార్ ను బుధవారం జిల్లా ఫిజీషియన్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దామెర రాములు, జిల్లా ఫిజీషియన్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ముఖేష్, కార్యదర్శి డాక్టర్ రవికుమార్, కోశాధికారి డాక్టర్ రనీత్ కుమార్ లు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 15.(నినాదం) :** భైంసా మండలం చుచుంద్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. శాస్త్రవేత్తగా,రాష్ట్రపతిగా ఎనలేని సేవలందించిన అబ్దుల్ కలాం జీవితం ఎంతో మందికి ఆదర్శమని,ఎన్నో రకాల క్షిపణులు రూపొందించి శాస్త్ర సాంకేతిక రంగాన్నిబలోపేతం చేశాడని ప్రధానోపాధ్యాయులు పి. సురేష్ అన్నారు. ఇందులో ఉపాధ్యాయులు పండరి, జి.రాజేశ్వర్,విద్యార్థులు పాల్గొన్నారు.

## కేపీఎల్ పోస్టర్ల ఆవిష్కరణ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 15(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలకేంద్రంలోని మినీస్టేడియంలో కేపీఎల్ (కౌటాల ప్రీమియర్ లీగ్) సీజన్-2 క్రికెట్ పోటీల పోస్టర్లను బుధవారం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ పోటీలు జనవరి 3 నుంచి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. క్రీడాకారులు, ఫ్రాంచైజీ రిజిస్ట్రేషన్ ఈ నెల 15 నుంచి స్వీకరించబడతాయని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు రూ.300లు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఫ్రాంఛైజీలు రూ.35వేలు చెల్లించి జట్టు పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దబ్బా గోపాల్, శంకర్, దిలిప్, తిరుపతి, వెంకటేష్, సాయికృష్ణ, శ్రీకాంత్, నాగేష్, అలీం, చంటి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సెంటర్లకు కొత్త భవనాల కోసం కృషి

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు 2 జతల డ్రెస్ కోడ్ పంపిణీ**



**సుల్తానాబాద్, అక్టోబర్ 15(నినాదం) :** ప్రతి గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్లకు ఒకే మాడల్ లో కొత్త భవనాలను నిర్మించాలనిముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శి వపల్లి గ్రామం లోని తన నివాసంలో పెద్దపల్లి ని యోజకవర్గంలోని 305 అంగన్వాడి సెంటర్లకు సంబంధించి టీచర్లకు, ఆయాలకు కొత్తగా డ్రెస్ కోడ్ రెండు జతల వస్త్రాలను బుధవారం ఎమ్మెల్యే పం పిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చా లా గ్రామాల్లో అంగన్వాడి భవనాల సమస్యలు ఉ న్నాయని చెప్పారు. సెంటర్లలో పిల్లలకు టీచర్లు, ఆయాలు అందిస్తున్న సేవలు అభినందనీయమ న్నారు. ఇంట్లో తల్లితో సమానంగా వీరు పిల్లల ప ట్ల అంకిత భావంతో సేవలు అందిస్తున్నారని చె ప్పారు. పిల్లలకు ఒకవైపు నర్సరీ విద్యను అంది స్తూనే మరోవైపు మంచి పోషకాలతో ఉన్న పదా ర్థాలను ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుం దని చెప్పారు. గర్భిణీలకు, బాలింతలకు రెండు ఏళ్లుగా ప్రభుత్వం నాణ్యమైన పౌష్టికాహారం అం దిస్తున్నట్టు చెప్పారు. పౌష్టికాహార లోపం ఉన్న పి ల్లలను సైతం 'బాలామృతం' అందిస్తూ ప్రత్యేక చ ర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఆ న్లైన్లో వివరాలను నమోదు చేస్తూ పూర్తి పారదర్శ కంగా అంగన్వాడి సేవలను ప్రభుత్వం అందిస్తోం దని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్త డ్రెస్ కోడ్ వస్త్రాలను అందించడం జరుగుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిడిపిఓ, పా ల్గొన్నారు.

# ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం



**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

**మంచినీటి సరఫరాను పరిశీలించిన కమిషనర్**



**సుల్తానాబాద్, అక్టోబర్ 15(నినాదం):** ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడమే ల క్ష్యమని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ స్పష్టం చేశారు. బుధవారం సుల్తానాబాద్ మున్సి పల్ కేంద్రంలో ఇంటింటా నల్లాల ద్వారా సరఫరా అవుతున్న మంచినీటిని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇంటిం టా నల్లాల ద్వారా 45 నిమిషాలు మంచినీరు అందించడం జరుగు తుం దని ఆయన అన్నారు. వాటర్ ట్యాంకులను బావిని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ స్వచ్ఛమైన తాగునీరు ను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నామని బ్లీచింగ్ పౌ డర్ కల్పిన నీరును సరఫరా చేపడుతున్నామని తెలిపారు. మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఏవైనా ఎదుర్కొంటే సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. కమిషనర్ వెంట వాటర్ సప్లై సిబ్బంది పాక మహేష్ తదితరులు పాల్గొ న్నారు.

# ధర్మారం అయ్యప్ప ఆలయంలో గోపూజ



**ధర్మారం అక్టోబర్ 15 (నినాదం) :** మండల కేంద్రంలో ఉన్న హరి హర అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతి బుధ వారం జరిగే గోపూజను ఈరోజు కూడా అయ్యప్ప ఆలయంలో ఆలయ వ్యవస్థాపకులు తాటిపల్లి ఈశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని 33 కోట్ల దేవతలు గోమాతలో ఉంటారని నమ్మకంతో గోపూజకు హాజరై వారి,వారి మొక్కులను సాంప్రదాయ బద్ధంగా చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ అర్చకులు బివి నరసింహారావు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు భక్తులు వారి వారి సాంప్రదాయపదంగా గోమాతకు అయ్యప్ప స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిరంజీవి జైన రాజమౌళి, మదన్ మోహన్ యాదవ్, సుధాకర్ రెడ్డి దంపతులు, కొలిపాక మణికంఠ, మెడ వేణి శ్రీనివాస్, వంశీ, తదితర భక్తులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య బాణసంచా దుకాణాల ఏర్పాట్లు చేస్తే చర్యలు తీసుకోవాలి

**ప్రజలకు దూరంగా బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేయాలి**

**డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్**



**మంథని టౌన్ అక్టోబర్ 15 (నినాదం):** మంథని పట్టణంలోని జనవాసాల మధ్య దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా దుకాణాల ఏర్పాటుకు సిద్ధమవుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొరెంకల సురేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.దీపావళి దగ్గర పడుతున్న నేపథ్యంలో పట్టణ కేంద్రంలో జనావాసాల మధ్య ప్రజలు నివసించే ఇండ్లకు దగ్గరలోనే బాణసంచా టపాకాయల దుకాణాల ఏర్పాటుకు వ్యాపారస్తులు పట్టణంలోని చైతన్యపురి కాలనీ ముక్తి ఆశ్రమం ముందర స్థలం చదును చేసినప్పటికిని పట్టణవాసుల నుండితీవ్ర అభ్యంతరాలు వస్తున్నట్టు ఆయన తెలిపారు. దూర ప్రదేశాల నుండి అనుమతి లేకుండా టపాకాయలు తీసుకొని వచ్చి పాతబడిన టపాకాయలను నూతనంగా ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాల్లో అమ్మడానికి ప్రయత్నాలుజరుగుతున్నాయని ఆయన తెలి పారు. బాణసంచా దుకాణ దారులు కొనుగోలు దారులను ఆకర్షించడానికి లక్కీ డ్రాలు సైతం సిద్ధం చేస్తున్నారని లక్కీ డ్రాల తో కొనుగోలు దారులను దీపావళి పేరుతో దుకాణాల ఏర్పాటు చేసి భారీ దోపిడి చేయడానికి అవకాశం ఉందని అన్నారు. ఖాళీ స్థలంలో దుకాణాల ఏర్పాటుకు అనుమతులు ఇస్తున్నప్పటికిని ఆ ఖాళీ స్థలం జనావాసాల మధ్యలోనే ఉండడం వలన ప్రమా దాలు జరిగే అవకాశం లేకపోలేదు అని తెలిపారు. ఖాళీ స్థలం అయినప్పటికీని దుకాణాల చుట్టూ జనావాసాలు ఉన్నందున ఇక్కడ బాణసంచా విక్రయాలకు అనుమతులు ఇవ్వద్దని పలువు రు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారని ఆయన తెలిపారు.జనావాసాల మధ్యలో బాణసంచా దుకా ణాలను ఏర్పాటు చేసే క్రమంలో సరైన ఫైర్ సేఫ్టీ లేకపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకా శాలు ఉన్నాయని పండగ పూట ప్రజలకు ఏదైనా ప్రమాదం జరిగితే దుకాణాలను నిర్వహించే యజమానులే బాధ్యత వహించాలని దీపావళి టపాకాయల దుకాణాల అనుమతులు ఇతర ఏర్పాట్ల పైన సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని బాణాసంచా దుకాణాలను మంథని పట్టణ కేంద్రానికి దూరంగా జనవాసాలు లేని చోట ఏర్పాటు చేసేలాగా చర్యలు తీసుకోవా లని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ ) జిల్లా అధ్యక్షులు సురేష్ డిమాండ్ చేశారు.

# కబడ్డీ పోటీల్లో ప్రతిభను చాటిన ఐపీఎస్ విద్యార్థి

**అభినందించిన ఐపీఎస్ అధి నేతలు కృష్ణప్రియ సంజీవ్ కుమార్**

**రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక**




**సుల్తానాబాద్,అక్టోబర్ 15 (నినాదం) :** రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి ప్రతిభను చాటాడని ఐపిఎస్ అధినేతలు తెలిపా రు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో మంగ ళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల మైదానంలో జరిగిన కరీంనగర్ ఉ మ్మడి జిల్లా స్థాయి 14 సంవత్సరాల బాలుర కబ డ్డీ పోటీలలో సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి ఎం అఖిల్ కుమార్ 16 నుండి 18 తేదీలలో సంగారెడ్డి జిల్లా లో జరగబోయే రాష్ట్ర స్థాయి ఎంపిక పట్ల ఐపిఎస్ అధినేతలు మాటేటి కృష్ణప్రియ సంజీవ్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు. పాఠశాల వ్యాయామ ఉపా ధ్యాయులు సత్యం, శివ, సతీష్ ,మమత పాల్గొన్నారు.

# మహిళా కార్మికుల వేతన ఒప్పందం అమలు చేయాలి

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**



**సుల్తానాబాద్, అక్టోబర్ 15(నినాదం):** రైస్ మిల్లు మహిళా కార్మికుల వేతన ఒప్పందం అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవేల్లి ముత్యం రావు రైస్ మిల్లర్లను డిమాండ్ చేశారు.బుధవారంసుల్తానాబాద్ మండల కేంద్రం లో రైస్ మిల్లు మహిళా కార్మికుల సమావేశం ని ర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ము త్యం రావు మాట్లాడుతూ, రైస్ మిల్లులలో పనిచే స్తున్న మహిళా కార్మికుల వేతన ఒప్పందం 2025 సెప్టెంబర్ తో ముగిసిందని అన్నారు. కాలపరిమి తి ముగిసినందున మహిళా కార్మికులకు పెరిగిన నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని వేతనాలు పెంచడానికి వెంటనే యూని యన్ నాయకత్వంతో చర్చించాలని రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ కు విజ్ఞప్తి చేశారు, రైస్ మి ల్లులో పనిచేస్తున్న మహిళా కార్మికులు బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద వారిని వీరి యొ క్క న్యాయమైన సమస్యల పరిష్కారానికి వేతన ఒప్పందానికి యజమానులు వెంటనే ముందుకు రావాలని లేకుంటే కార్మికులందరికీ సమీకరించి ఆందోళన బాట పట్టవలసివస్తుందని తెలియజే శారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, మహిళా కా ర్మికుల యూనియన్ అధ్యక్షురాలు గున్నాల అన్న పూర్ణ, ప్రధాన కార్యదర్శి సలోని,రమ,శోభ తో పా టు మహిళా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గాయత్రీలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**గాయత్రీ లో ఘనంగా అంబిషన్ డే వేడుకలు**







**పెద్దపల్లి ప్రతినిధి,15(నినాదం) :** డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని స్థానిక గాయత్రి విద్యానికేతన్ లో బుధవారం అంబిషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గాయత్రి విద్యా నికేతన్ పాఠశాలలో భారత దేశ గర్వకారణమైన శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విద్యార్థుల కోసం అంబిషన్ డే పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలాం ఎప్పుడూ చెప్పినట్లు.. కలలు కనండి%"%వాటిని సాధించేందుకు ఆచరణలో కృషి చేయండి అనే సందేశం పిల్లల జీవితాల్లో నిలిచేలా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కలలు ఏమిటి, తాము ఎలా ఎదగాలనుకుంటున్నారు, ఆ లక్ష్యాలను సాధించడానికి ప్రస్తుతం ఏ విధంగా శ్రమిస్తున్నారు అనే విషయాలను తమ మాటల్లో నమ్మకంతో వ్యక్తపరచి అందరినీ ప్రేరేపించారు.ఈ కార్యక్రమంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు సుమారు 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మన మాజీ రాష్ట్రపతి అయిన అబ్దుల్ కలాం సేవలను కొనియాడారు.వారు మన దేశ రక్షణ వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని, మన దేశం సాంకేతికంగా స్వతహాగా ఎదిగేటట్టుగా కూడా ఎన్నో గణనీయమైన మార్పులు చేపట్టారని, ఈరోజు ప్రపంచంలోనే మన దేశం గర్వించదగ్గ స్థానంలో నిలబడేందుకు అబ్దుల్ కలాం కృషి ఎంతో ఉందని కొనియాడారు.కరస్పాండెంట్ రజని, అబ్దుల్ కలాం జీవితాన్ని మనం ఆదర్శంగా తీసుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలని చిన్నప్పటినుండే పిల్లల్లో వారి యొక్క ధ్యేయం పట్ల మనం ఒక ఆలోచన చిగురింపజేసి అది సాధించేందుకు వారు కృషి చేసే విధంగా మన తోడ్పాటున అందించాలని,అబ్దుల్ కలాం జీవితాన్ని ఆశయంగా తీసుకోవాలన్నారు.ఎదగాలనే సంకల్పం మనసులో ఉంటే ఎటువంటి పరిస్థితుల్లోనైనా మనం మన ఆశయాన్ని సాధించగలమని విద్యార్థుల నుద్దేశించి సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లలు డాక్టర్, లాయర్,ఇంజనీర్,న్యాయాధికారి, రైతు ,శాస్త్రవేత్త,పోలీస్ అధికారి మరియు ఆర్మీ అధికారిగా పిల్లలు వారి యొక్క ఆశయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్కపాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**అదనపు కలెక్టర్ డీ.వేణు**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష**



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్15(నినాదం) :** జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యల పై ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బనావత్ వనజ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, హాస్టల్స్ ,ప్రభుత్వ, ప్రైవేట్ లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని, విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో ఎక్కడ డ్రగ్స్, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నిర్మూలనకు టీకాల గోడప్రతుల ఆవిష్కరణ



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 15 (నినాదం) :** నిర్మల్ జిల్లాలో పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత టీకాల కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవా రం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 15వ తేదీ నుండి నెల రోజులపాటు జిల్లాలోని అన్ని మండలాల్లో గాలికుంటు వ్యాధి నిర్మూలన టీకాల కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. పశువులకు ఉచితంగా టీకాలు వేసి వ్యాధి వ్యాప్తిని అరికట్టడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక పశువైద్య బృందాలు ఏర్పాటుచేసి ఇంటింటికీ తిరిగి పశువులకు టీకాలు అందించాలని, కార్యక్రమం ఎక్కడా లోటుపాట్లకు తావు లేకుండా సమన్వయంతో అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులు, పశువుల యజమానులు ఈ కార్యక్రమానికి చురుకుగా సహకరించాలని, టీకాలు వేయించుకోవడంలో నిర్లక్ష్యం వహించరాదని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి రాజేశ్వర్, సహాయ పశువైద్యాధికారి బాలిక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకుడు... పొనగంటి

**రాజకీయాల్లో ఎదురులేని 40 ఏళ్ల ప్రస్థానం**

**పదవుల కంటే ప్రజా సేవే మల్లయ్య నైజం**

**నేడు పొనగంటి మల్లయ్య పుట్టినరోజు**



**జమ్మికుంట, అక్టోబర్ 15 (నినాదం):** ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ నిస్వార్థమైన మనసుతో సేవలు అందించడంతోపాటు వారికి వచ్చే సమస్యలను తన సమస్యలుగా భావించి ఎప్పటికప్పుడు సహాయ సహకారాలు అందించే గొప్ప మానవతావాది, కార్యదీక్షపరుడు, ప్రజల పాలిట నిస్వార్థ సేవకుడు పొనగంటి మల్లయ్య. గురువారం ఆయన పుట్టినరోజు సందర్భంగా నినాదం అందిస్తున్న ప్రత్యేక కథనం. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన పొనగంటి మల్లయ్య ఊహ తెలిసినప్పటినుండి తన గ్రామంలోని ప్రజలతో పాటు ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్త అందించే మంచి మనసున్న వ్యక్తి. సుదీర్ఘ రాజకీయ అనుభవం, ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ అంచలంచలుగా రాజకీయ రాజనీతజ్ఞుడిగా అభివృద్ధి చెందుతూ 40 సంవత్సరాల పాటు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తూ రాష్ట్రస్థాయి నాయకులతో గుర్తింపు పొందుతూ తన పనితీరు పట్ల శభాష్ అనిపించుకునేలా పనిచేస్తున్నారు.

**ముద్దసాని ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీలోకి..**

దివంగత మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి ప్రియ శిష్యుడుగా పేరు పొంది అంచలంచలుగా ఆయన అండదండలతో బలమైన టిడిపి నాయకుడిగా అనేకమైన సేవలు అందించిన ప్రజా సేవకుడు పొనగంటి మల్లయ్య. తన రాజకీయ ప్రస్థానం 1995 నుండి 2001 వరకు జమ్మికుంట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా సేవలు అందించడంతో పాటు ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు చేపట్టి ప్రజల ఆధార అభిమానాలు పొందాడు. తాను సర్పంచ్ గా ఉన్న సమయంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు రోడ్డుపై తిరుగుతున్న సమయంలో తన గ్రామపంచాయతీలో ఉపాధి కల్పించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ముద్దసాని దామోదర్ రెడ్డి ప్రియ శిష్యుడుగా పనిచేశారు పొన్నగంటి మల్లయ్య.





**స్వరాష్ట్ర సాధన కోసం టిఆర్ఎస్ లోకి..**

రాజకీయ పరిస్థితుల వల్ల 2009లో తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరి స్థానిక నాయకుడు ఈటల రాజేందర్ కు చేదోడు వాదోడుగా ఉంటూ తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన పోరాట యోధుడు. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కేసీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక నాయకులతో కలిసి ఆచరణలను అమలు చేస్తూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహానేత పొనగంటి మల్లయ్య. నాయకుల అండదండలతో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉత్తర తెలంగాణలోనే రెండవ అతిపెద్ద మార్కెట్ గా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సేవలు అందించి రైతుల పక్షపాతిగా పేరు పొందారు. అర్తి వ్యాపారం చేస్తూ ఎంతో మంది రైతులకు ఆపద సమయంలో అండగా ఉంటూ వారికి చేయూతన అందించారు. తదుపరి అనేకమైన పదవులను అలంకరించుతూ పదవుల కంటే ప్రజాసేవే ముఖ్యమని భావించిన మల్లయ్య నైజము తెలిసిన కార్మిక సంఘాల నాయకులు, లారీ డ్రైవర్ అసోసియేషన్ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు తో పాటు పలు సంఘాలకు సంబంధించిన కార్మికులందరూ కలిసి పొనగంటి మల్లయ్యను గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకొని ఆయనకు పట్టం కట్టారు. ప్రతి సమస్యలో విశేషమైన సమయస్ఫూర్తిని ప్రదర్శిస్తూ కార్మిక కర్షక వర్గాలకు తాను అండగా ఉంటానంటూ మొక్కవోని ధైర్యంతో ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. రాజకీయ పరిణామాలు మారడంతో టిఆర్ఎస్ పార్టీలో పని చేసిన క్రియాశీలక సభ్యుడుగా ఉన్న పొన్నగంటి మల్లయ్య కాంగ్రెస్ పార్టీలో చేరి తన అనుభవంతో ముందుకు సాగుతున్నారు. రాజకీయ ప్రస్థానమే కాకుండా కాపు సంఘం నాయకునిగా సైతం గుర్తింపు పొందుతూ మున్నూరు కాపు సంఘాన్ని రాష్ట్రస్థాయిలో బలోపేతం చేసే వ్యక్తిగా ముందు వరుసలో ఉన్నారు. రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పదవిని పొన్నగంటి మల్లయ్య కు అప్పగించారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు సంఘం నాయకుల ఐక్యతను చాటుతూ ఎక్కడ సమావేశాలు సభలు జరిగిన అక్కడికి వెళ్లి కాపు సంఘం బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ బలమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. రాజకీయాలతో పాటు కుల సంఘం నాయకుడిగా కూడా గుర్తింపు పొందుతూ ప్రజల ఆధార అభిమానాలు సంపాదించుకుంటూ ప్రజల మనసులో కొలువు తీరారు పొనగంటి మల్లయ్య.

**పదవులు కాదు ప్రజా సేవే నాకు ముఖ్యం... మల్లయ్య**

పదవుల కోసం ఏ రోజు కూడా తాపత్రయ పడలేదని ఆ భగవంతుడి దయవల్ల ఆర్థికంగా స్థిరపడినప్పటికీ ప్రజా సేవ చేయాలని సంకల్పంతో రాజకీయాల్లో ఉన్నానని భవిష్యత్తులో కూడా ప్రజా సేవ చేస్తానని ప్రజల ఆధార అభిమానాలతో వారి మధ్య ఉంటూ వారికి సేవ చేయడమే నా లక్ష్యం అని మల్లయ్య తెలిపారు.

VISHWA VISHWANI
INSTITUTIONS - HYDERABAD

**Campus:** Boston House, Thumkunta, Shameerpet Road, Hakimpet (Via), Hyderabad - 500078.

Approved by AICTE & Affiliated to Osmania University

**ADMISSION NOTIFICATION FOR SPOT & CATEGORY (B) 2024-25**

| ICET Code | Course | Spot | Category B 30% |
|---|---|---|---|
| VVIS | MBA | 15 | 36 |
| VVSB | MBA | 19 | 54 |
| VVIS | IMBA (BBA+MBA) | 84 | 36 |
| VVSB | IMBA (BBA+MBA) | 84 | 36 |

The Admissions will be made as per TGCHE Guidelines. Please contact the college on **October 16th, 2025** between **10:00 AM to 4:00 PM** for applications

VVIS - Vishwa Vishwani Institute of Systems & Mangement
VVSB - Vishwa Vishwani School of Business - Hyderabad

Call: 9849 464 333 | 9849 247 333 | 868 6666 363

# పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 15 (నినాదం)** రాబోయే పదో తరగతి బోర్డు పరీక్షల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు వంద శాతం పాస్ అయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజనవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశమై పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులను, అటెండెన్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు మంచి మార్కులు సాధించడం కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన గణిత పాఠ్యంశాల పుస్తకాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణితంలో వెనకబడిన విద్యార్థులు మేరుగయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటుగా ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. వారం వారం నిర్వహించే పరీక్షల్లో విద్యార్థుల మెరుగుదల కనిపించాలని, బోధన ఇంకా మెరుగ్గా చేయాలని ఆదేశించారు.పదో తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థులు డ్రాప్ ఔట్స్ లేకుండా చూడాలని ఆదేశించారు.

**ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థులకు అభినందన**

జిల్లా కేంద్రంలోని హరిజన వాడకు చెందిన పలువురు ఉన్నత స్థాయికి చేరిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. గ్రూప్ 1 పరీక్షలో డిఎస్పీ గా ఎంపికైన గోర్ల సుమశ్రీ, ఎం బీ బీ ఎస్ లో సీట్ సాధించిన ఎం.దివ్య, నీట్ లో ఉత్తమ ర్యాంక్ సాధించిన జీ.ఉదీప్ లను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఉన్నంతంగా ఎదిగిన వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శికరాలను అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు బాగా చదవాలని సూచించారు. గతేడాది ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు వంద శాతం పాస్ అయ్యారని, అదేవిధంగా ఈ సారి కూడా మంచి ఫలితాలు ఉండాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను పాఠశాల తరపున శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ అబ్దుల్ ఘని, గంధం నాగరాజు, ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# భక్తులకు ఎల్ఈడీ స్క్రీన్‌పై రాజన్న దర్శనం

**దేవాదాయశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీతో ప్రభుత్వ విప్ సమీక్ష**



**వేములవాడ, అక్టోబర్ 15(నినాదం) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తులు రాజన్నను దర్శించుకునేందుకు వీలుగా ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆలయ గెస్ట్ హౌస్ లో దేవాదాయశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, జిల్లా కలెక్టర్ ఏ.హరిత, ఎస్పీ మహేష్ బి.గీతేలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయంలో స్వామి వారికి ఏకాంత సేవల్లో భక్తుల గోత్రనామాలు చదివి పూజలు చేస్తారని, భక్తులు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా భీమేశ్వరాలయంలో ఆర్జిత సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ నెల 19న శృంగేరి పీఠాధిపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఈవో రమాదేవి, ఆర్డీవో రాధాబాయి, అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, పట్టణ సిఐ వీర ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.



## శివలో చైను లాగే సీన్ అద్భుతం

కొన్ని సినిమాలు మన మనసుల్లో చెరగని ముద్ర వేస్తాయి. రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'శివ' అలాంటి సినిమానే అని ప్రముఖ ఫిల్మ్ మేకర్ అశుతోష్ గోవారికర్ అన్నారు. ముఖ్యంగా సినిమా ప్రారంభ సన్నివేశాలు, హీరో నాగార్జున నటన, సైకిల్ చైన్ లాగే సీన్‌లు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. నవంబర్ 14న 'శివ' రీరిలీజ్ కానున్న సందర్భంగా సినిమాపై అశుతోష్ గోవారికర్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఇందులో నాగార్జున నటన అదుర్స్.

N NADAM CINEMA

## శర్వానంద్‌తో శ్రీను వైట్ల తదుపరి మూవీ





శ్రీను వైట్ల ఒకప్పుడు తెలుగులో క్రేజీయెస్ట్ డైరెక్టర్. యువ కథానాయకులతోనే కాదు స్టార్ హీరోలతోనూ సినిమాలు చేసి తన సత్తాను చాటుకున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహించిన కొన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ సక్సెస్ ను అందుకున్నాయి. అయితే... 2011లో వచ్చిన 'దూకుడు' తర్వాత మళ్ళీ శ్రీను వైట్ల ఆ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయారు. అంతేకాదు... 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంథోని' సినిమా తర్వాత ఆయన ఏకంగా ఐదేళ్ళు దర్శకత్వానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇక గత యేడాది 'విశ్వం' సినిమాతో మళ్ళీ లైమ్ లైట్ లోకి వచ్చిన శ్రీను వైట్ల... ఆ తర్వాత ఎట్టకేలకు ఓ ప్రాజెక్ట్ ను సెట్ చేయగలిగాడు. 'ఢీ' సినిమా తర్వాత దానికి సీక్వెల్ గా మంచు విష్ణుతోనే శ్రీను వైట్ల సినిమా చేస్తాడనే ప్రకటన వచ్చింది. కానీ అది పట్టాలెక్కలేదు. ఈ లోగా గోపీచంద్ హీరోగా 'విశ్వం' సినిమాను శ్రీను వైట్ల తెరకెక్కించాడు. ఇది థియేటర్లలో పెద్దంత ఆడకపోయినా... ఓటీటీలో బాగానే వీక్షకులను మెప్పించింది. అప్పటి నుండి మరో సినిమాను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడు. ఆ మధ్య నితిన్ హీరోగా శ్రీను వైట్ల ఓ సినిమా చేయబోతున్నాడనే ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు శర్వానంద్ తో శ్రీను వైట్ల ప్రాజెక్ట్ లాక్ అయ్యిందని తెలుస్తోంది. 'విశ్వం'కు రచన చేసిన నందు ఈ సినిమాకూ వర్క్ చేస్తున్నాడని అంటున్నారు. శ్రీను వైట్ల చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఈ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. దాంతో మిగిలిన నటీనటులు, టెక్నీషియన్స్ ను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అతి త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తుందని, వచ్చే యేడాది ప్రారంభంలో ఇది సెట్స్ పైకి వెళుతుందని అంటున్నారు. మరి శర్వా – శ్రీను వైట్ల తొలి కాంబినేషన్‌లో రాబోతున్న ఈ సినిమాతో మరోసారి వీరిద్దరూ సక్సెస్ ట్రాక్ ఎక్కుతారేమో చూడాలి.



## సాయిదుర్గా తేజ్.. సంబరాల ఏటిగట్టు

**బర్త్‌డే విషెస్‌గా ఫస్ట్ గ్లింప్స్ విడుదల**

సాయిదుర్గా తేజ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న చిత్రం ఎస్.వై.జి (సంబరాల ఏటిగట్టు). ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. రోహిత్.కె.పి దర్శకత్వం వహిస్తున్నారు. సాయి దుర్గాతేజ్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'అసుర సంధ్యవేళ మొదలైంది.. రాక్షసుల ఆగమనం..' అంటూ సాయి దుర్గాతేజ్ పవర్‌ఫుల్ డైలాగుతో ఆకట్టుకున్నారు. 'విరూపాక్ష' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత టాలీవుడ్ హీరో సాయిదుర్గతేజ్ శక్తిమంతమైన పాత్రలో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. ఈ సినిమాకు రోహిత్ కె.పి దర్శకత్వం వహిస్తుండగా.. ప్రైమ్ షో ఎంటర్‌టైన‌మెంట్ బ్యానర్‌పై కె.నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.సాయి ధరమ్ పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి అతడికి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. ఫస్ట్ గ్లింప్స్‌ను వదిలారు. సాయి తేజ్ ఇందులో బాలీ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. 125కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఐశ్వర్యలక్ష్మీ కథానాయికగా నటిస్తుండగా. జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# టీవీ షోలో పెళ్లి... అవికాపై విమర్శలు

**ఇవి వస్తాయని ముందే తెలుసన్న నటి**

చిన్నారి పెళ్లికూతురుగా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ ఇటీవలే తన ప్రియుడు మిళింద్ చద్వానీని పెళ్లాడిన విషయం తెలిసిందే. అయితే, ఆమె ఓ టీవీ రియాలిటీ షోలో పెళ్లి చేసుకోవడంతో పలు విమర్శలు ఎదురయ్యాయి. ఆమె వెడ్డింగ్ లుక్‌పై కూడా నెట్టింట ట్రోల్స్ వచ్చాయి. తాజాగా దీనిపై ఈ జంట ఘాటుగా స్పందించింది. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనేది తనకు చిన్నప్పటి కోరిక అని అవికా అన్నారు. తన నిర్ణయం సరైనదేనని చెప్పారు. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయాన్ని మిళింద్‌కు తెలిపినప్పుడు తను



అంగీకరించాడు. ప్రజలు విమర్శిస్తారని ముందే చెప్పాడు. డబ్బు కోసమే అలా చేస్తున్నామని విమర్శలు వస్తాయని తెలిపాడు. కానీ, నా నిర్ణయంపై మేమిద్దరం సంతోషంగానే ఉన్నాం. మిళింద్ అంగీకరించడమే నాకు ముఖ్యం. ప్రజల గురించి పట్టించుకోను. ఇక నా పెళ్లి తంతు మొత్తం సంప్రదాయంగా జరిగింది. అందుకే కొందరు నా వెడ్డింగ్ లుక్‌పై ట్రోల్స్ చేస్తున్నారు. ఒకవేళ ఈ ట్రోల్స్ నా భర్త లుక్స్‌పై వచ్చిఉంటే నేను బాధపడేదాన్ని.. ఎందుకంటే ఆయన లుక్‌ను నేను డిజైన్ చేశాను. అలా రానందుకు ఆనందంగా ఉందని అవికా అన్నారు.



## మహాభారత్ కర్ణుడు పంకజ్ ధీరజ్ మృతి



ప్రముఖ దర్శక, నిర్మాత బి.ఆర్. చోప్రా తెరకెక్కించిన బుల్లితెర ధారావాహిక 'మహాభారత్'లో కర్ణుడి పాత్రను పోషించిన పంకజ్ ధీర్ (68) కాన్సర్ తో బుధవారం కన్నుమూశారు. భారతీయ టెలివిజన్ రంగంలో పంకజ్ ధీర్ కు మంచి గుర్తింపు ఉంది. 'మహాభారత్' సీరియల్ లో కర్ణుడి పాత్రతో ప్రతి ఒక్కరికీ చేరువైన పంకజ్ 'మహా భారత్' తర్వాత 'చంద్రకాంత, ది గ్రేట్ మరాఠా, యుగ్, బధో బాహు'లో నటించారు. అలానే హిందీ చిత్రాలు 'సడక్, సోల్జర్, బాద్ షా' లో యాక్ట్ చేశారు. నటుడిగానే కాకుండా సినిమా రంగంలో ఎంటర్ పెన్యూర్ గానూ తన సత్తా చాటే ప్రయత్నం చేశారు పంకజ్ ధీర్. 2006లో ముంబైలోని జోగేశ్వరి లో తన సోదరుడు సట్లుజ్ ధీర్ తో కలిసి విశగే స్టూడియోజ్ ను ఏర్పాటు చేశారు. అలానే 2010లో మహాభారత్ లోని తన తోటి నటుడు గుఫీ పెయింటర్ తో కలిసి అభినయ్ యాక్టింగ్ అకాడమిని ప్రారంభించారు. పంకజ్ ధీర్ కుమారుడు నికితిన్ ధీర్ కూడా నటుడే కావడం విశేషం. అతను 'చెన్నయ్ ఎక్స్ ప్రెస్, షేర్షా ' వంటి చిత్రాలలో నటించాడు. టీవీ నటి క్రతికా సెంగర్ ను వివాహం చేసుకున్నాడు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787